ఇదే మన తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైంది
తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైంది

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 249 పేజీలు : 10+4 వెల : 8.00

# ఇదే మన తెలంగాణ



## కలిసి నడుద్దాం

## కలిసి పురోగమిద్దాం

తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో సబ్బండ వర్గాలకూ సముచిత ప్రాధాన్యం. దార్శనిక ముఖ్యమంత్రి **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు** నేతృత్వంలో ఏ ఒక్క వర్గాన్నీ విస్మరించకుండా అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికీ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ. సమానత్వం , సమ్మిళిత తత్వం , ఆత్మగౌరవ జీవనం అనే ప్రాథమిక విలువలే పునాదిగా తెలంగాణ పునర్నిర్మాణం జరుగుతున్నది.

అవకాశాల కోసం ఎదురు చూడకుండా వాటిని సృష్టించుకుని, అవరోధాలను అధిగమిస్తూ, అభివృద్ధి వైపు శరవేగంతో పయనిస్తున్నాం. అందరి శ్రమతో అందరి పురోగతి అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిస్తున్నాం. ప్రజలందరమూ కలిసి మరింత మెరుగైన, సుసంపన్న మైన భవిష్యత్తుకై ముందుకు సాగుతున్నాం.

**తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైంది**
**తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైంది**

జారీ చేసినవారు స్పెషల్ కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

# అన్ని వర్గాలకూ సమాన అవకాశాలతో మారుతున్న తెలంగాణ జీవన చిత్రం



# ఇదే మన తెలంగాణ



## మాతా, శిశు సంక్షేమమే ధ్యేయం

*కేసీఆర్ కిట్ & కేసీఆర్ న్యూట్రిషన్ కిట్*

- రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం కోసం రూపొందించిన పథకాలు
- కేసీఆర్ కిట్ పథకం కింద శిశువుకు అవసరమైన 14 వస్తువులతో పాటు, ఆడబిడ్డ పుడితే రూ. 13 వేలు, మగబిడ్డ పుడితే రూ. 12 వేలు ఆర్థిక సాయం
- గర్భిణుల్లో రక్తహీనత నివారించేందుకు రూపొందించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ద్వారా 6.84 లక్షల మంది గర్భిణులకు లబ్ధి
- కేసీఆర్ కిట్ పథకం ద్వారా 13.91 లక్షల మంది మహిళలకు లబ్ధి



## దళితుల స్వావలంబన, సమగ్రాభివృద్ధి

*దళితబంధు*

- రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిన విప్లవాత్మకమైన పథకం - దళితబంధు
- దళిత కుటుంబాలకు రూ. 10 లక్షల మూలధన సహాయం
- ఎరువులు, మెడికల్, మద్యం షాపుల లైసెన్సులలో దళితులకు 10% కేటాయింపు
- సరైన వ్యాపారాన్ని ఎంచుకోవడంలోనూ, వ్యాపార నిర్వహణలోనూ మార్గదర్శనం



## నిస్సహాయులకు కనీస జీవన భద్రత

*ఆసరా పెన్షన్లు*

- నెలవారీ పెన్షన్లతో పేదలందరికి గౌరవప్రదంగా బ్రతికే అవకాశం
- దివ్యాంగులకు రూ. 4,016 పెన్షన్
- వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులకు రూ. 2,016 పెన్షన్లు
- 43 లక్షల మందికి లబ్ధి చేకూర్చుతున్న ఆసరా పెన్షన్లు



## పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ప్రభుత్వ కానుక

*కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్*


- నిరుపేద కుటుంబాలలోని ఆడబిడ్డల పెండ్లి ఖర్చులకు గాను రూ. 1,00,116 ఆర్థిక సాయం
- నేరుగా పెండ్లి కూతురు తల్లి బ్యాంక్ అకౌంట్లో జమ
- కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల అమలుతో తగ్గిన బాల్య వివాహాలు
- 12.7 లక్షల కుటుంబాలకు లబ్ధి



## వైద్య విద్యలో విప్లవం

*జిల్లాకో మెడికల్ కాలేజీ*

- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల
- రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మెడికల్ కాలేజీలు 26. వచ్చే విద్యా సంవత్సరానికి (2024) మరో 8 కాలేజీల మంజూరు
- 2014 సంవత్సరంతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగిన మెడికల్ సీట్ల సంఖ్య
- ప్రతి సంవత్సరం పదివేల మంది కొత్త డాక్టర్లు
- ప్రతి లక్ష జనాభాకు దేశంలోనే అత్యధికంగా 22 ఎంబీబీఎస్ సీట్లు





## భిన్నత్వంలో ఏకత్వం తెలంగాణ తత్వం

*సమ్మిళిత సంస్కృతి*

- సర్వమతాలకు సముచిత గౌరవం - బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంగా ప్రభుత్వ కానుకలు
- ఆధ్యాత్మిక దివ్య క్షేత్రంగా యాదాద్రి పునర్నిర్మాణం
- రాష్ట్ర అధికారిక పండుగలుగా బోనాలు, సమ్మక్క-సారలమ్మ జాతర
- విశిష్టమైన తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, అభ్యున్నతి ధ్యేయంగా వివిధ కార్యక్రమాలు



## అణగారిన వర్గాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

*టీ ప్రైడ్ (తెలంగాణ స్టేట్ ప్రోగ్రాం ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్స్)*

- షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు, మహిళలు, దివ్యాంగుల నుంచి పారిశ్రామిక వేత్తల ప్రాతినిధ్యాన్ని పెంచడమే లక్ష్యం
- 28,184 SC యాజమాన్య యూనిట్లకు రూ. 1,381.8 కోట్లతో రాయితీలు
- 31,057 ST యాజమాన్య యూనిట్లకు రూ. 1,448.33 కోట్లతో రాయితీలు
- 2,104 దివ్యాంగ యాజమాన్య యూనిట్లకు రూ. 114.64 కోట్లతో రాయితీలు



## నిరుపేదల చెంతకే మెరుగైన వైద్యసేవలు

*కంటి వెలుగు*
*బస్తీ దవాఖానలు మరియు పల్లె దవాఖానాలు*

- 1.5 కోట్ల మంది ప్రజలకు కంటి పరీక్షలు జరిపి 39 లక్షల కళ్లద్దాలు పంపిణీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- అన్ని ప్రాథమిక వైద్య సదుపాయాలతో 500 బస్తీ దవాఖానాలు మరియు 3,206 పల్లె దవాఖానాలు
- ఉచితంగా మందులు, డాక్టర్ కన్సల్టేషన్, 134 రోగనిర్ధారణ పరీక్షలు మరియు టెలిమెడిసిన్ సేవలు



## బడుగు బలహీనర్గాల సొంతింటి కల సాకారం

*డబుల్ బెడ్‌రూం ఇండ్లు*

- నిరుపేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- GHMC పరిధిలో లక్షకు పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం
- పారదర్శకంగా, నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక
- దేశంలోనే అతిపెద్ద మురికివాడల పునరాభివృద్ధి కార్యక్రమాలలో ఒకటి



## సమున్నతంగా గిరిజనుల ఆత్మగౌరవం

*గిరిజన సంక్షేమం*

- దశాబ్దాల సమస్యకు పరిష్కారం కల్పిస్తూ పోడు భూములకు పట్టాలు
- ఎస్టీ రిజర్వేషన్ 10 శాతానికి పెంపు
- హైదరాబాద్ నడి బొడ్డున కుమ్రం భీం, సంత్ సేవాలాల్ భవనాల నిర్మాణం
- చారిత్రాత్మక జోడేఘాట్ గ్రామంలో కుమ్రం భీం మెమోరియల్ మరియు ట్రైబల్ మ్యూజియం
- ఎస్టీలకు కేటాయించిన 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిజన సంక్షేమ భవనాలు మంజూరు

జారీ చేసినవారు : స్పెషల్ కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 249 పేజీలు : 10+4 వెల : 8.00

గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో 5లో
ఎన్నికల హామీలపై ప్రధాని మోడీ సమీక్ష

## ఇజ్రాయెల్-గాజా మధ్య యుద్ధ మేఘాలు



హమాస్ మిలిటెంట్ల రాకెట్ దాడిలో దగ్ధమవుతున్న వాహనాలు

ఇజ్రాయెల్ భూభాగంపైకి దూసుకొస్తున్న రాకెట్లు

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

**సరిహద్దులు ఉద్రిక్తం**
**వేలాది రాకెట్లతో దాడులు జరిపిన హమాస్ మిలిటెంట్లు**
**రెండు డజన్లపైగా ఇజ్రాయెల్ సైనికులు మృతి**
**ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకువచ్చిన మిలిటెంట్లు**
**మిలిటెంట్లను తిప్పికొడతాం: ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు**

**జెరూసలెం, అక్టోబరు 7:** హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడిలో ఇజ్రాయెల్ దద్దరిల్లింది. గాజాలోని ఉగ్రవాదులు సరిహద్దులు దాటుకుని ఇజ్రాయెల్‌లోకి చొరబడి భీకర దాడులకు పాల్పడుతున్నారు. వీరిని ఇజ్రాయెల్ సైన్యం తీవ్రంగా ప్రతిఘటిస్తోంది. తాజా పరిస్థితులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ స్పందిస్తూ.. తమ దేశంలో 'యుద్ధం'లో ఉందని అధికారికంగా వెల్లడించింది. 'శత్రువులపై ఆపరేషన్లు, కాల్పులు కాదు, మేం యుద్ధం చేస్తున్నాం. ఇజ్రాయెల్ పౌరులను లక్ష్యంగా చేసుకుని శనివారం ఉదయం హమాస్ క్రూరమైన మెరుపు దాడికి దిగింది. ఉగ్రవాదులు ≫7

# మళ్లీ ముదిరిన మండుటెండలు
## వెనక్కి మళ్లిన రుతుపవనాలు



**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో 10 రోజుల పాటు మండు టెండలే కాస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఇదే సమయంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం మొదలైంది. దీంతో మళ్లీ తుపాన్లు వస్తేనే తప్ప వాతావరణం చల్లబడే సూచలను కనిపించడం లేదని శనివారం వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ కారణాలతో కొన్ని రోజుల పాటు ఎండ వేడి తీవ్రంగా ఉంటుందని ప్రజలకు అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో శనివారం గరిష్ట ఉష్ణోగ్రత 33.9 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత 20.5 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ఉపరితల గాలులు ఉత్తర దిశ నుండి వీచే వీలుందని తెలియచేసింది. రాష్ట్రంలో ఇటీవల గత కొద్ది రోజుల పాటు కుండపోత వర్షాలు కురవగా, ఇప్పుడు ఎండలు దంచికొడు తున్నాయి. ఉదయం నుంచే ఎండ మొదలవుతుండటంతో వాతావరణం క్రమేపీ వేడెక్కుతోంది. రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ఎండ వేడి పెరగడంతో ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దీనికి తోడు వడగాలులు వీస్తుండటంతో అవస్థలు పడుతున్నారు.

రాష్ట్రంలో మరో 10 రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. కాగా రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో నమొదైన ఉష్ణోగ్రతల వివరాలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో గరిష్టంగా 33.8 డిగ్రీలు, కనిష్టంగా 21.7 డిగ్రీలు, భద్రాచలంలో 34.6 నుండి 25.5 డిగ్రీలు, హాకీంపేట్‌లో 31.5 డిగ్రీల నుండి 19.7 డిగ్రీలు, దుండిగల్‌లో 32.5 డిగ్రీల నుండి 20.8 డిగ్రీలు, హన్మకొండలో 32.5 డిగ్రీల నుండి 21.5 డిగ్రీలు, ఖమ్మంలో 35.6 డిగ్రీల నుండి 23.2 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 31 డిగ్రీల నుండి 22.6 డిగ్రీలు, మెక్‌లో 32.7 డిగ్రీల నుండి 18.8 డిగ్రీలు, నల్లగొండలో 34 డిగ్రీల నుండి 24.2 డిగ్రీలు, నిజామాబాద్‌లో 34.3 డిడ్రీల నుండి 22.3 డిగ్రీలు, ≫7

# భారీ వరాలతో మేనిఫెస్టో!

## అస్త్ర, శస్త్రాలతో సిద్ధమవుతున్న సిఎం కెసిఆర్
## 16న వరంగల్ సభ తర్వాత విస్తృత ప్రచారం
## ఎమ్మెల్యేలకు హైదరాబాద్‌లో ఏంపని?
## అభ్యర్థుల గ్రౌండ్‌వర్క్‌పై సిఎం ఆరా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 7:** బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. తన మదిలోని ఆలోచనలకు పదును పెట్టి అస్త్ర, శస్త్రాలను సిద్ధం చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం వైరల్ ఫీవర్‌తో బాధపడిన ఆయన... ప్రగతి భవన్‌లోనే విశ్రాంతి తీసుకుంటూ మేనిఫెస్టోపై మేధోమదనం నిర్వహిస్తున్నారు. ఒంట్లో నీరసంఉన్నప్పటికీ తన షెడ్యూల్ ప్రకారం ముందుగా ఎంచుకున్న అన్ని కార్యక్రమాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రచిస్తున్నారు. కెసిఆర్ మౌనంగా ఉన్నారంటే... దాని వెనక ఏదో ఒక వ్యూహం దాగి ఉంటుందని బిఆర్‌ఎస్ శ్రేణులు భావిస్తున్నారు. ఈసారి ఎన్నికల ముందూ అదే విధానాన్ని అనుసరించనున్నారు. అధికారం తనదేనని ఒక వైపు కాంగ్రెస్... మరోవైపు బిజెపి ఉవ్విళ్లూరుతున్న నేపథ్యంలో తానంటే ఏమిటో చూపించేందుకు ఎన్నికల ప్రణాళికపై మరింత లోతుగా కసరత్తు చేస్తున్నారు. ఊహించని వరాలతో సిఎం కెసిఆర్ త్వరలోనే ప్రజలముందుకు రానున్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 16న వరంగల్‌లో 'సింహగర్జన' సభ వేదికగా మేనిఫెస్టోను ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సభ నిర్వహణ తేదీలో ఎలాంటి మార్పు లేదని ఒకవైపు బిఆర్‌ఎస్ వర్గాలు చెబుతుండగా, మరోవైపు ప్రభుత్వ వర్గాలు కూడా స్పష్టం చేస్తున్నాయి. ఆతర్వాత రాష్ట్రమంతా ఒకసారి సుడిగాలి పర్యటనలకు బిఆర్‌ఎస్ అధినేత,సిఎం కెసిఆర్ సిద్ధమవుతున్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో భారీ బహిరంగ సభలకు ప్రణాళిక రచిస్తున్నారు. అప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో అధికారిక కార్యక్రమాలన్నింటినీ తక్షణమే పూర్తి చేసే విధంగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. మేనిఫెస్టో ప్రకటించిన నాటి నుంచి అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సిఎం కెసిఆర్ సిద్ధమవుతున్నారు. వరంగల్ జిల్లా నుంచి బిఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతిన పూననున్నారు. అనంతరం అనేక బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రచార షెడ్యూల్‌ను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, వరంగల్ సభలో ప్రకటించే బిఆర్‌ఎస్ మేనిఫెస్టో అద్భుతంగా,అన్ని వర్గాల ప్రజలను పూర్తి స్థాయిలో సంతృప్తి పరిచే విధంగా పలు కీలకమైన హామీలను గుప్పించబోతున్నట్లుగా పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రధానంగా పలు కొత్త సంక్షేమ పథకాలతో పాటు, కొనసాగుతున్న పథకాలకు నిర్దేశిత ఆర్థిక సహాయాన్ని పెంచనున్నట్లు తెలుస్తోంది. మేనిఫెస్టో ప్రకటన బిఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు బాగా ఉపకరిస్తోందని పార్టీ వర్గాలు ధీమాతో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ ఓటర్లను ఏ విధంగా ఆకట్టుకునేందుకు ఎలాంటి వరాలను కురిపించబోతున్నారన అంశంపై ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడోసారి కూడా అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని ఆయన గట్టిపట్టుదలతోఉన్నారు. ఆదిశగా శరవేగంగా పార్టీని పరుగులు తీయిస్తున్నారు. ఇందులో భాగంగానే ≫7

# తృణధాన్యాల పిండిపై జిఎస్‌టి 5%కి తగ్గింపు

## కౌన్సిల్ 52వ సమావేశంలో నిర్ణయం
### మొలాసిస్‌పైకూడా పన్ను 18 నుంచి 5 శాతానికి తగ్గింపు
### వాటర్ సర్వీసు, పబ్లిక్ హెల్త్ సర్వీసులపై పన్ను మినహాయింపు



**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షతన శనివారం జరిగిన జిఎస్టీ 52వ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. తృణధాన్యాల పిండిపై జిఎస్టీ 18 నుంచి అయిదు శాతానికి తగ్గించింది. ప్రీప్యాకేజ్డ్, లేబుల్డ్ మిల్లెట్స్ పిండిపై అయిదు శాతం జిఎస్టీ వర్తిస్తుంది. విడిగా విక్రయించే మిల్లెట్స్ పిండిపై జీఎస్టీ పూర్తిగా మినహాయించారు. పౌష్టికాహార విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో ఆరోగ్య స్పృహ గల వినియోగదారుల్లో మిల్లెట్స్ పిండికి పాపులారిటీ పెరుగుతున్నది. పౌష్టికాహార వస్తువులు ప్రజలకు తేలిగ్గా అందుబాటులోకి తెచ్చేందుకు మిల్లెట్స్ పిండిపై జీఎస్టీ రేటు ≫7

# 23, 24న దసరా సెలవులు
## తేదీలు మార్చిన సర్కార్
### ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవును మార్చుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో దసరా సెలవును అక్టోబర్ 24(మంగళవారం)గా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇపుడు దసరా సెలవును అక్టోబర్ 24 కాకుండా అక్టోబర్ 23(సోమవారం) గా ప్రకటిస్తూ రాష్ట్రసర్కార్ నిర్ణయం తీసు ≫7

# బాణాసంచా కేంద్రంలో పేలుడు
## 13 మంది మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** కర్ణాటక,తమిళనాడు సరిహద్దుల్లో భారీ పేలుడు ఘటన చోటు చేసుకుంది. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో దాదాపు 13 మందికి పైగా మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. వివరాల ప్రకారం... తమిళనాడు, కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన అత్తిపల్లిలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం సాయంత్రం పేలుడు సంభవించింది. ఈప్రమాదంలో అక్కడికక్కడే 13 మంది మృతి చెందారు. మరో 13మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. అయితే ≫7

# బిజెపి డకౌట్ కాంగ్రెస్ రనౌట్ కెసిఆర్ సెంచరీ

## మంచిర్యాల జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
### జాతీయ ముఖచిత్రంతో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకం: మంత్రి హరీష్



**ప్రభాతవార్త, ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ భారత జాతీయ ముఖచిత్రంలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాలతో తెలంగాణ రాష్ట్రం దేశం దృష్టిని ఆకర్షించిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంలో ఎంతో ప్రగతి సాధించడం జరిగిందని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేనితనంతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మవద్దని ఆయన సూచించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదికి పది స్థానాలను సునాయాసంగా గెలుస్తామని, రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందని కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. క్రికెట్‌లో లాగానే బిజెపిడకౌట్, కాంగ్రెస్ రన్అవుట్, కెసిఆర్ మాత్రం సెంచరీ కొడతారని ఆశాభావం వ్యక్తపరిచారు.

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు..**

మంచిర్యాల జిల్లా దొనకొండ ప్రాంతంలో 3 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసి పద్దనపల్లి ఎత్తిపోతల పథకాన్ని మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా 85 కోట్ల రూపాయలతో నిర్మించిన పద్దనపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా 18 గ్రామాలకు సాగునీరు అందుతుందని, తద్వారా సమృద్ధిగా సాగునీరు అందుబాటులో ఉండడంతో రెండు పంటలు పండుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందు తుందని అన్నారు. దొనబండ ప్రాంతంలో విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు 3 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ ≫7

# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై రేపు 'సుప్రీం'లో విచారణ

### అన్ని పత్రాలు సమర్పించాలని ఆదేశించిన ధర్మాసనం



**విజయవాడ, అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ ఈ నెల 9వ తేదిన జరుగుతుంది.స్కిల్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు.ఆయన తనపై సిఐడి అబియోగించిన కేసులపై ఎపి హైకోర్టును ఆశ్రయించగా ఆయన క్వాష్ పిటిషన్ న్యాయస్థానం కొట్టివేసింది.దాంతో ఆయన సుప్రీం కోర్టులో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేసారు.ఈ కేసును సు ప్రీం కోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ బోస్, జస్టిస్ బేలా, ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారిం చింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీశ్ సాల్వే. అభిషేక్ సింఘ్వి, సిద్దార్ధ లూథ్రా వాదనలు వినిపించారు.సీఐడీ తరపున సుప్రీం సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు విన్పించారు.చంద్రబాబుపై రాజకీయ ప్రతీకారం కోసమే సెక్షన్17ఏ తీసుకొచ్చారని.ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా? అనే అంశాన్ని కీలకంగా తీసుకోవాలని బాబు తరపు న్యాయవాది హరీశ్ స్వాలే వాదనలు విన్పించారు. అవినీతి నిరోధక చట్ట సవరణలో ప్రతిపదం సునిశితంగా పరిశీలించి నిర్ధారించారని కోర్టు దృష్టిలో పెట్టారు.సీఐడీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.2018 జులైలో చట్ట సవరణ వచ్చిందని, 2021లో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు.2017లోనే కేసు ములాలు ఉన్నందున 17ఏ వర్తించదన్నారు.కేసు విచారణ ముందే జరిగిందనడానికి ఆధారాలు, పత్రాలు ఏమైనా ఉన్నాయా? అని జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రశ్నించారు.దీనిపై రోహత్గీ స్పందిస్తూ 10శాతం ప్రభుత్వ సంస్థ,90శాతం ప్రైవేటు సంస్థ పేరుతో రూ.100ల కోట్లు దుర్వినియోగం జరిగిందన్నారు.పిటిషనర్ కౌంటర్ కుడా వేయలేదని రోహత్గీ కోర్టుకు తెలిపారు, బెయిల్ కోసం వెళ్ళకుండా చంద్రబాబు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పైనే వాదిస్తునా న్నరని సీఐడీ న్యాయవాది ముకుల్ రోహిత్గీ, అఫిడవిట్ వేసేందుకు సమయం కావాలని కోరారు, దీంతో సుప్రీం కోర్టు ఈ నెల 9కి విచారణ వాయిదా వేస్తూ అన్ని పత్రాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది.ఈ క్రమంలో ఈ కేసు 59వ నంబరుగా లిస్టయి ఉంది.

రూ.60 కోట్ల నిధులతో ఎరుకల సాధికారత పథకం 7లో

# నవదీప్‌కు ఇడి నోటీసులు
## టాలీవుడ్ డ్రగ్స్ కేసు



**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ఇటీవల వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ కేసుకు సంబంధించి తెలుగు నటుడు నవదీప్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) శనివారం నాడు తాఖీదులు జారీ చేసింది. ఈ నెల 10వ తేదీన విచారణకు ఇడి కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నిర్మాతలతో పాటు ముగ్గురు నైజీరియన్లు, మరికొందరు లోకల్ నేరగాళ్లు పట్టుబడడం తెలిసిందే. ఇందులో రాంచంద్ అనే నేరగాడిని విచారించగా అతను నవదీప్ కోసం తాను మాదకద్రవ్యాలు కొన్నానని చెప్పడం విదితమే. దీంతో నార్కోటిక్ విభాగం అధికారులు నవదీప్‌పై కేసు నమోదు చేసి విచారణకు పిలిపించగా అతను మొదట బెట్టుచేసి హైకోర్టుకు వెళ్లి పోలీసులు తనను అరెస్టు చేయకుండా స్టే పొందాడు. అనంతరం విచారణ నుంచి కూడా స్టే కోరగా అందుకు హైకోర్టు నిరాకరించి పోలీసుల విచారణకు సహకరించాలని మొట్టికాయలు వేసింది. దీని ≫7

ఈ నెలాఖరుతో ఖరీఫ్ (వానాకాలం) సీజన్ ముగుస్తోంది. నవంబరు ఒకటో తేదీ నుండి రబీ (యాసంగి) సీజన్ ప్రారంభమై మార్చి లేదా ఏప్రిల్ వరకూ కొనసాగనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశ వ్యాప్తంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో సాగు ప్రధానంగా వర్షాధారంగా పండించే పంటల సాగు ఆలస్యమైంది. కొన్ని చోట్లఅదునులో ఏ పంటలూ విత్తుకోలేకపోయారు. మరోపక్క అప్పుడప్పుడూ కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకుగురై రైతులు నష్టాలపాలయ్యారు. ఈవిధంగా ఖరీఫ్‌లో వర్షాభావం, అప్పుడప్పుడూ కురిసిన భారీవర్షాలతో పంట నష్టాలను చవిచూసిన అన్నదాతలు రబీ సీజన్‌పైనే ఆశలు పెట్టుకున్నారు.ఖరీఫ్‌లో వేసిన పంటలు ప్రస్తుతం చివరి దశకు చేరుకోవడం, అలాగే ఏ పంటా వేయకుండా ఖాళీగా ఉన్న ప్రాంతాలతో పాటు, రబీ సీజనులో నీటి వసతి ఉంటే రబీ పంటలుగా పప్పు దినుసులు, నూనె గింజల పంటలను విత్తుకుంటే మంచిది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అపరాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది.గత కొంత కాలంగా ఆకర్షణీయంగా ఉన్న మార్కెట్‌ధరలు, సంప్రదాయ పంటలకన్నా స్వల్పకాలంలో అందివచ్చే పంటలే మేలని వ్యవసాయ నిపుణులు సైతం సూచిస్తుండటంతో రైతులు రబీలో వీటి సాగుకు మొగ్గు చూపుతున్నారు.రబీ పంటల సాగులో అకాల వర్షాలు రావడం వంటి పరిణామాలు సంభవించి పంటలు దెబ్బతినడం సర్వసాధారణంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో వచ్చేయాసంగి పంటలసాగును ముందుకు జరిపేందుకు కేసీఆర్ సర్కార్ నిర్ణయించింది. తద్వారా అకాల వర్షాల కారణంగా యాసంగి పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులకు మేలుచేకూర్చవచ్చని భావిస్తోంది.మొత్తానికి రబీపంటలకు సరియైన వర్షపాతం,నిరంతరం విద్యుత్ ఉండటం,అకాల వర్షాలు లేకపోతే రైతులకు ఈ సీజన్ మేలు చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# రబీ పైనే అన్నదాతల ఆశలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశవ్యాప్తంగా రబీ సీజను ప్రారంభం కాబోతోంది. దేశ వ్యాప్తంగా నెల కొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు దూరంగా ఉన్న రైతులు ముందస్తు రబీకి సిద్ధమవుతున్నారు. దీంతో రబీసాగు పనులకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు చేతికి వచ్చిన తరువాత రైతులు తమ భూములను దుక్కుకొని రబీ సీజనుకు సిద్ధమవనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం మెట్ట భూముల్లో రైతులు వేరుశనగ, తెల్ల కుసుమ, కంది, మొక్కజొన్న, శనగ తదితర పంటలను సాగు చేస్తున్నారు. వరి పంట చేతికి వచ్చిన తరువాత రబీ పనులు ప్రారంభమవుతాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లలో కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. తెలంగాణలో రానున్న యాసంగి (రబీ) సీజనులో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 75 నుండి 80 లక్షల ఎకరాల వరకూ వివిధ పంటలు సాగవుతాయని అంచనా. గత ఏడాది యాసంగి సీజనులో 74 లక్షల ఎకరాల్లో సాగు కాగా, ఈసారి దీనికి అదనంగా 1 లక్ష నుండి 6 లక్షల ఎకరాల వరకూ సాగు పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీనికి తగినట్లుగా రైతుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచేలా చర్యలు చేపట్టారు. ఎరువుల విషయానికి వస్తే యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి. ఇందులో ప్రధానంగా 9.8లక్షల టన్నుల యూరియా తప్పని సరిగా వినియోగిస్తారని కేంద్రానికి సమర్పించిన నివేదికలో రాష్ట్ర సర్కార్ స్పష్టం చేయడంతో 9.2 లక్షల టన్నులను కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ వచ్చే రబీ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 57.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానంగా 20.5 లక్షల ఎకరాల్లో వరి, 10.92 లక్షల ఎకరాల్లో శనగ, 8.25 లక్షల ఎకరాల్లో మినుము,5.37 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 2.57లక్షల ఎకరాల్లో జొన్నలు సాగవుతాయని లెక్కకట్టింది.ఆ మేరకు విత్తనాల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రబీ సీజనుకు 3.98 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక కింద 80శాతం సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు రబీ కోసం సిద్ధమవుతున్న రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాపై దృష్టిసారించింది. ఇంటిగ్రేటెడ్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్స్ ద్వారా సర్టిఫై చేసిన నాణ్యమైన విత్తనాలను పంపిణీచేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల15వ తేదీ నుండి శనగవిత్తనాలు సరఫరా చేస్తుండగా,ఈనెల నుండి మిగిలిన విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. కాగా అకాల వర్షాలతో భారీ విస్తీర్ణంలో



కలిగిన పంట నష్టంతో తెలంగాణలో యాసంగి సాగు ముందే ప్రారంభించాలన్న చర్చ సాగుతోంది. ప్రతీ ఏటా యాసంగి సీజనులో అకాల వర్షాలు పంటలను దెబ్బతీస్తున్నాయి. ఈ నేపత్యంలో గత యాసంగి సీజనులో మార్చి తదితర నెలలో కురిసిన అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో చేతికి అందివచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇందులో 3 లక్షల ఎకరాల్లో మక్కలు, మామిడి, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లింది. ఈ అకాల వర్షాలకు వరి సాగు చేసిన రైతులే ఎక్కువగా నష్టపోయారు. వడగళ్లతో పొలంలోనే కంకి నుండి ధాన్యం గింజలు రాలిపోవడం, ధాన్యం ఆరబోసిన సమయంలో వర్షాలతో తడవడం, కొట్టుకుపోవడం వల్ల నష్టం సంభవించింది. మొత్తంగా అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి పంట దాదాపు 8,700 కోట్ల రూపాయల వరకూ రైతులు నష్టపోవాల్సి వచ్చింది. మరోపక్క నిజామాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు మినహా తెలంగాణలో వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో కొన్ని జిల్లాల్లో వివిధ కారణాలతో జూన్ రెండో వారం మొదలు సెప్టెంబరు మొదటి వారం వరకూ వరినాట్లు వేస్తున్నారు. నారు,వరి నాట్ల సమయంలో వర్షాలు, సాగు నీరు ఆలస్యం కావడం లేదా ఎక్కువ వర్షాలు కురిసి సాగుకు భూమి సిద్ధం కాకపోవడంతో ఆలస్యంగా వేసిన పంట డిసెంబరు, జనవరి నెలల్లో చేతికి వస్తోంది. ఆ తర్వాత యాసంగి సాగు కోసం ఫిబ్రవరిలో నాట్లు వేస్తుండటంతో పంటకాలం మే, జూన్ వరకూ పోతోంది. ఇది అకాలవర్షాలు, వడగళ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉండే కాలం. దీనికి తగినట్లుగా వానాకాలం పంట చేతికి వచ్చాక భూమి ఆరక ముందే యాసంగి పంటలు వేస్తే దిగుబడి సరిగా వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. గతంలో పంజాబ్ రైతులు ఇలాంటి సమస్యను ఎదుర్కొన్నారు. అందుకే రైతులు కొంత కాలం ఖరీఫ్, రబీ సాగుకు కొంత కాలం భూమికి విరామం ఇస్తుంటారు.అయితే తెలంగాణలో సాగు సమయం మించిపోతుండటంతో వానాకాలం, యాసంగి సాగుకు పెద్దగా విరామం ఇవ్వడంలేదు. దీంతోపాటు, దాదాపు ప్రతీఏటా యాసంగి సీజనులో పడుతున్న అకాల వర్షాలు, వడగళ్ల వానల నుండి పంట రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నడుంకట్టింది.దీనికి తగినట్లుగా యాసంగి బియ్యం సేకరణలో ప్రతీఏటా తెలంగాణ, కేంద్ర ప్రభుత్వానికి మధ్య బాయిల్డ్ రైస్ విషయంలో వివాదాలు తెలెత్తుతున్నాయి. ముడి బియ్యం మాత్రమే కొంటామని కేంద్రం స్పష్టం చేస్తోంది. తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతల సమయంలో ముఖ్యంగా ఏప్రిల్, మే నెలల్లో కోతకు వచ్చే యాసంగి వరి ధాన్యం మిల్లింగ్ చేస్తే నూక శాతం ఎక్కువగా వస్తుంది. భారత ఆహార సంస్థ నిబంధనల మేరకు తక్కువ నూకలు వచ్చేందుకే బాయిల్డ్ రైస్‌గా మారుస్తున్నామన్నది తెలంగాణ వాదన. అయితే మార్చి నెలాఖరురు లోపే యాసంగి ధాన్యం చేతికి వస్తే నూక శాతం సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన.అకాల వర్షాల బారిన పడకుండా మార్చి నెలాఖరు లోపుపంటలు చేతికి వచ్చేలా యాసంగి సీజను ఒక నెల ముందుకు జరుపుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.ఇందుకు అనుగుణంగా తెలంగాణలోని నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, సూర్యాపేట్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో రైతులు దీన్ని అనుసరిస్తున్నారు. అయితే యాసంగి సాగుముందస్తుగా చేపట్టినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి పంటలు చేతికివస్తే కొనుగోళ్ల విషయంలో ఎదురయ్యే సమస్యలను కూడా ముందస్తు ప్రణాళికతో అధిగమించాల్సి ఉంటుంది. పంటకోతకు సరిపడా హార్వెస్టర్లు,గన్నీబ్యాగ్‌లు, ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత, గోదాములను సిద్ధం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ముందు గానే సిద్ధం చేసుకోవాల్సి ఉండటం తప్పనిసరి అవుతుంది. మే చివరి వారంలో వానాకాలం సాగును చేపడితే అక్టోబరు 15వ తేదీ చివరిలోగా పంట చేతికి వస్తుంది. ఆ తర్వాత లభించే గ్యాప్‌తో నవంబరు 15వ తేదీలోగా భూమి సిద్ధం చేసుకుని యాసంగి సాగుకు వెళ్లవచ్చు? ఇలా చేయడం వల్ల అకాల వర్షాల బారి నుండి పంటలను రక్షించుకునే అవకాశం కలుగుతుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని యాసంగి సాగును ముందస్తు దిశలో చర్యలు చేపట్టాలని, రైతులకు అవగాహన కల్పించే పనిలో తెలంగాణ వ్యవసాయ శాఖ యంత్రాంగం ఉంది. ●

# కులాల 'ఎత్తు' గడ!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

కులాల కుమ్ములాటలకు మళ్లీ శ్రీకారం చుడుతున్నారా? లేక నిజంగా ఆయా కులాలవారికి, వర్గాల వారికి మేలు చేసే కార్యక్రమమేనా? బీహార్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కులగణన నివేదిక, దానిపై వివిధ రాజకీయ పార్టీలు స్పందిస్తున్న తీరు చూస్తే ఇదే సందేహం కలుగుతుంది. గతసోమవారం (2, అక్టోబరు) గాంధీ జయంతి రోజున బీహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వం కులగణన నివేదిక విడుదల చేయగానే రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి.మహిళా బిల్లును పార్లమెంటు ఉభయసభల్లోను ఆమోదించడం ద్వారా కేంద్రంలోని బిజెపి తన 'ప్రజాదరణ' శాతాన్ని కొంత మేరకు పెంచుకొన్నదనడంలో సందేహం లేదు. అప్పటినుంచి 'ఇండియా' కూటమి కూడా తమమైలేజీ పెంచుకొనేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఎప్పటి నుంచో మద్దతు ఇస్తున్నప్పటికి, చివరికి ఆ బిల్లు ఆమోదం పొందిన సమయంలో బిజెపి ఎక్కువ మార్కులు సంపాదించింది. అదేస్థాయిలో కనిపించ దానికి ఇండియా కూటమి కులగణనను తీసుకొన్నట్లు కనిపిస్తుంది.విపక్ష కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బీహార్ కీలకమైనది గనుక, అక్కడ ఇప్పటికే కులగణన పూర్తవడంతో నివే దికను వ్యూహాత్మకంగా విడుదల చేసినట్లు అర్థమవు తుంది.గతసంవత్సరం జూన్‌లోనే ఒబిసి కులగణనకు నితీష్‌కుమార్‌ప్రభుత్వం చర్యలు తీసుకొంది. నాలుగు నెలల్రితమే గణన పూర్తయిందికూడా. కానీ, కులగణనపై దేశవ్యాప్తంగా అనుకూల,వ్యతిరేకచర్చలు ముమ్మరంగా జరుగుతుండడంతో నివేదికను బహిర్గతంచేయ కుండా ప్రభుత్వం నిలిపిఉంచింది.కానీ బిజెపిమహిళా రిజర్వేషన్ బిల్లుతో అత్యధిక ప్రయోజనం పొందేసూచనలు కనిపించడంతో జెడియు,ఆర్‌జెడికూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించి ఈ నివేదికను విడుదల చేసినట్లుగా చెబుతున్నారు. నితీష్ ఈ నివేదిక విడుదల చేయగానే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ ఇండియా కూటమి అధికారంలోకివస్తే దేశ వ్యాప్తంగా కులగణన జరిపిస్తామంటూ ప్రకటన చేయడాన్ని బట్టి లోక్‌సభ ఎన్నికలకు వారు దీనినిఎంతగా ఉపయోగించదలిచారో అర్థమవుతుంది.ఎన్నిఅవరోధాలెదురైనా, నితీష్ కుమార్ ప్రభుత్వం ఈ సర్వేను చిత్తశుద్ధితో జరిపించిందనికూడా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ సర్వే వల్ల వెల్లడైన వాస్తవాలు చూస్తే అదిచాలాసాహసోపేతమైన చర్యే అనిపిస్తుంది.దేశంలోని మిగిలిన రాజకీయపార్టీలు కూడా ఇదే ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ గణన ద్వారా వెల్లడైన గణాంకాలను చూస్తే బీహార్‌లో వెనుకబడిన వర్గాల వాస్తవ పరిస్థితి ఏమిటో కూడా అర్థమవుతుంది. నివేదిక ప్రకారం బీహార్‌లోని మొత్తం జనాభాలో63శాతం వరకు ఒబిసి, ఇబిసిలే ఉన్నట్లు తేలింది.దానిలో అత్యంత వెనుకబడిన కులాలు(ఇబి సి) జనాభాలో 36శాతంఉండగా, ఇతర వెనుకబడిన కులాలు (ఒబిసి)27.13 శాతం వరకు ఉన్నట్లు వెల్లడైంది. ఒబిసిగ్రూపులోని యాదవులు రాష్ట్రజనాభాలో 1.86కోట్లమంది అంటే 14.27 శాతం ఉన్నారు.రాష్ట్రడిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్ కులం అదే. ఆ తర్వాత దుషాద్‌లు 5.31 శాతం, చమర్‌కులస్తులు 5.25శాతం, బ్రాహ్మణులు 3.65 శాతం,కుర్మీలు 2.87శాతం ఉన్నారు. జనాభాలో ఎస్‌సిలు 19.65శాతం,ఎస్‌టిలు 1.68శాతంఉన్నారు. 1990 దశకంలో మండల్ ఉద్యమం వరకు రాష్ట్ర రాజకీయాలను శాసించిన 'అన్ రిజర్వ్‌డ్' కేటగిరిగా పిలిచే అగ్రకులాల వారు మొత్తం జనాభాలో 15.52 శాతం మందిఉన్నారు. ఈ సర్వేద్వారా వెల్లడైన మరో విషయం రాష్ట్ర జనాభాలోఅత్యధికంగా హిందువులు 81.99 శాతం ఉండగా, ముస్లింలు 17.70 శాతం, క్రైస్తవులు, సిక్కులు,జైనులు తదితరులు కలిసిమొత్తం జనాభాలో దాదాపు 1శాతం ఉన్నట్లు తేలింది. వివిధ కులాలు వివిధవర్గాల లెక్కలుతేలాయి సరే రిజర్వేషన్లు కూడా వాటికి తగినట్లుగా మార్చుతారా అన్నది మరో సందేహం. రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని సుప్రీంకోర్టు గతంలోనే నిబంధన విధించింది. కానీ కొన్నిరాష్ట్రాలలో ఉల్లంఘనలు కూడా జరుగుతున్నాయి. దానిపై మళ్లీకోర్టులకు వెళ్తున్నారు. ఆ విషయం అటుంచితే తాజా గణాంకాల ప్రకారం ఆయా కులాల శాతాలు పెరిగాయి గనుక రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ కూడా ఎక్కువగానే వినిపిస్తోంది. రాష్ట్రంలో బిసిలవాటా 63శాతంగా తేలడంతో ఆ కేటగిరి కోటాను పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది.అలాగే మరి కొన్నికులాలు కూడా డిమాండ్‌చేస్తాయి.ఆయా కులాలు ఒక్కోరాష్ట్రంలో ఒక్కోరకంగా ఉంటాయి గనుక స్థానిక అవసరాలకు అనుగుణంగా రిజర్వేషన్లను నిర్ణయించవలసి వస్తుంది.అది నిజంగా తేనెపట్టువంటిదే. ఆయన ఏప్రయోజనం కోసం కులగణన జరిపించినా, కోటాల హెచ్చింపు కసరత్తు మాత్రం ఇప్పుడు తలకుమించిన భారంగా కనిపిస్తోంది. 1931లో చివరగా సమగ్ర కులగణన జరిగినట్లు చెబుతున్నారు. స్వాతంత్ర్యానంతరం ఈచర్య చేపట్టడానికి అన్నిపార్టీలు కూడా సంకోచించాయి. రాజకీయ పోరాటాల తర్వాత 2011లో అప్పటి యుపిఎ ప్రభుత్వం సామాజిక ఆర్థికకులగణన (ఎస్ఐసిసి) చేపట్టాలని నిర్ణయించింది.వివిధశాఖలు 2016లో తమ డేటాను ప్రచురించాయి గాని వాటిలో కులాల వారీలెక్కలు లేవు. ఆ తర్వాత ఏవోనివేదికలు వచ్చినా,వాటిలో లోపాలున్నాయంటూ బహిర్గతం చేయలేదు. ఇప్పుడు బీహార్ చొరవ చేసి కులాలవారీ లెక్కలు విడుదల చేయడంతో అన్ని రాష్ట్రాల్లోను ఆ డిమాండ్ ఊపందుకుంటోంది. ప్రస్తుతం ఒడిశాకూడా అదే పనిలోఉంది.అయితే కోటాలో ఎలాంటిమార్పులు చేస్తారు,దానిపైసుప్రీంకోర్టు ఏమంటుదన్నదే కీలకమైన సందేహం.లేక ఈ గణనలు ఎన్నికల ప్రయోజనం కోసమేనా?అన్నది కూడా తేలవలసిఉంది. ఏదిఏమైనా ఎన్నికలు సమీపిస్తున్నవేళ,కులగణన నివేదికను విడుదలచేసి నితీష్ తేనెతుట్టెను కదిలించారనే చెప్పాలి.●



నితీష్‌కుమార్

# జైలు నుంచే 'శాంతి'..

ఇరాన్

**గన్ని మోహన్**

ఇరాన్ పేరు చెప్తే గుర్తొచ్చేవి మరణ శిక్షలు. చమురు నిల్వల కంటె ఆ శిక్షలకే ప్రపంచంలో ఎక్కువ పేరు వచ్చింది. మానవ హక్కులను హరించివేసే అటువంటి కఠిన శిక్షలు ఇరాన్‌లో ఒకటి, రెండుకాదు. అనేకానేకం. మహిళల అణచివేత,మహిళా హక్కుల 'ఊచకోత ఇరాన్‌లో నిత్యం వినిపించే వార్తలు. సామాజిక వైపరీత్యాలకు వ్యతిరేకంగా కత్తిని దూసిన యోధురాలు నర్గిస్ మొహమ్మదీ. మూడు దశాబ్దాలుగా ఆమె జరుపుతున్న హక్కుల పోరాటానికి గుర్తింపుగా, గౌరవంగా నార్వే నోబెల్ కమిటీ గత శుక్రవారం (6, అక్టోబరు) ఆమెకు అత్యున్నత ప్రపంచ పురస్కారమైన 'నోబెల్ శాంతి'ని ప్రకటించడం ప్రపంచంలోని హక్కుల ఉద్యమకారులు, సామాజిక శ్రేయస్సుకోరేవారికి ఎంతైనా సంతోషం కలిగించే అంశమే. ఒక ఆంగ్‌శాన్‌సూకీ, ఒక మాలాలా, ఆ వరుసలో ఇప్పుడు నర్గిస్ మొహమ్మది. నోబెల్ శాంతి పురస్కారం సాధించడమంటే సాధారణ విషయం కాదు. వ్యక్తులనేగాక సంస్థల కృషిని కూడా కమిటీ పరిగణనలోకి తీసుకుంటుంది. ఒక్కొక్కసారి ఇద్దరు, ముగ్గురికి కలిపి ఈ పురస్కారాన్ని అందచేస్తూంటుంది.కానీ ఈసారి ఒక మహిళ పురస్కారాన్ని గెలుచుకోవడం ఒక విశేషమైతే, శాంతిపురస్కార్ విజేతలైన మహిళల్లో నర్గిస్ 19వ వారు కావడం మరో విశేషం. మానవ హక్కుల కార్యకర్త షిరిన్ ఎబాదీ (2003)తర్వాత ఇరాన్ మహిళను శాంతి పురస్కారం వరించడం ఇది రెండోసారి. విద్యార్థి దశ నుంచే మహిళా హక్కులపై గళమెత్తిన నర్గిస్ తన జీవితాన్ని ఆ పోరాటానికే అంకితం చేశారు. వార్తా పత్రికలో మహిళల హక్కులపై తరచుగా రాసిన వ్యాసాలతో పేరుపొందిన నర్గిస్ తరువాత కాలమిస్టుగా కూడా పేరు సాధించారు. ఆసమయంలోనే, షిరిన్ ఎబాదీ స్థాపించిన 'డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్' సంస్థలో చేరి కాలక్రమంలో ఆ సంస్థ ఉపాధ్యక్షురాలి బాధ్యతలు కూడా చేపట్టారు. సరిగ్గా అప్పటి నుంచే ఆమెపై ప్రభుత్వం కన్నుపడింది. తన ప్రసంగాలు, రాతలతో మహిళలను రెచ్చగొడుతున్నదని ఆరోపిస్తూ ప్రభుత్వం ఎన్నోసార్లు ఆమెను అరెస్టు చేయించింది. జైల్లో వేసింది. అయినా పట్టువిడవకుండా ఆమె హక్కుల పోరాటం కొనసాగిస్తూనే ఉంది. గతవారం నోబెల్ శాంతి ప్రకటన వెలువడే సమయానికి ఆమె జైలులోనే ఉన్న విషయం గమనార్హం. గతంలో ఆమె 13సార్లు అరెస్టు కావడంతోపాటు 31 యేళ్ల జైలు శిక్షకు కూడా గురయ్యారు. ఇరాన్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు 1998లో తొలిసారి అరెస్టయిననర్గిస్‌పై జాతి విద్రోహ చర్యల నేరాన్ని మోపారు. దేశంలో రాజకీయ ఖైదీలపై, ప్రత్యేకించి మహిళలపై జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా జైలు నుంచే ఉద్యమాన్ని నడిపిన యోధురాలిగా ఆమెకు పేరు రావడంతో ప్రభుత్వం ఆమెను ఎలాగైనా అదుపు చేయాలని భావించి కఠిన శిక్షలకుకూడా గురి చేసింది. అయితే ప్రతి శిక్ష నుంచి ఆమె మరింత ధైర్యాన్ని తెచ్చుకుంటూ మొక్కవోని దృఢసంకల్పంతో ముందుకుసాగారు. హిజాబ్‌ను ధరించని కారణంగా గత సంవత్సరం పోలీసులు మాసా అమిని అనే యువతిని అరెస్టు చేయడంతో కస్టడీలో తీవ్రంగా గాయపడి మరణించింది. దానిపై ఉవ్వెత్తున ఆందోళనలు చెలరేగాయి. పోలీసులు చేపట్టిన అణచివేత చర్యల్లో 500 మందికి పైగా మరణించడంతోపాటు 22వేల మందికిపైగా అరెస్టయ్యారు. గత సంవత్సరం ఈ ఘటనలు ప్రపంచమంతా సంచలనం సృష్టించాయి. ఆ సమయంలో నర్గిస్ వినిపించిన తిరుగుబాటుగళం మరింత సంచలనం కలిగించింది. ఆమె రచనలను ఇరాన్‌లో నిషేధించడంతో,అనేక ఇతర దేశాలకు రహస్యంగా పంపించి, పలు అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురించడంతో ఆమె పేరు అనేక దేశాల్లో మోగిపోయింది.బిబిసి, న్యూయార్క్ టైమ్స్ ఆమెరచనలను ప్రముఖంగా ప్రచురించడంతో విశేష ప్రాచుర్యంలభించింది. ఆ సమయంలోనే ఇరాన్ జైళ్లలో మహిళలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై 'వైట్ టార్చర్ - ఇన్ సైడ్ఇరాన్ ప్రిజన్స్ ఫర్ ఉమెన్' పేరిట ఆమె ప్రచురించిన పుస్తకం కూడా ఎంతో సంచలనం కలిగించింది. మహిళలకు వ్యక్తిగత స్వేచ్ఛ చాలా అవసరమన్నది ఆమె ప్రధాన నినాదం, విధానం. ప్రభుత్వం నన్ను ఎంత అణచివేయాలని చూస్తే, ఎన్ని శిక్షలు వేయాలని చూస్తే నా పోరాటం అన్ని రెట్లు పెరుగుతుంది.దేశంలోని మహిళలుస్వేచ్ఛావాయువులు పీల్చేదాకా నా పోరాటం ఆగదు, మరణ శిక్షలు రద్దయ్యేదాకా నేను విశ్రమించను' అని పలు ఇంటర్వ్యూల్లో ఆమె స్పష్టంచేశారు.తనకు నోబెల్ పురస్కారం లభించిందని తెలియగానే ఆమె ఎంతో సంతోషంతో 'ఇకవిజయ సమీపంలోనే ఉంది'అంటూ ప్రకటన చేశారు. మహిళల సమస్యలు ఇకనైనా పరిష్కారం కాగలవనే ఆశభావం వ్యక్తంచేశారు. ఇరాన్‌లో మార్పుకోసం పోరాడుతున్నవారిలో మరింత బలం పెరుగుతుందనే ధీమాతో కనిపించారు.మహిళల హక్కులు, స్వేచ్ఛను అణచిపెట్టే చట్టాలను వ్యతిరేకించే క్రమంలో భావస్వేచ్ఛ, వ్యక్తీకరణ హక్కులను సాధించే దిశగా తనపోరాటాన్ని ఆమె విస్తరిం చారని నోబెల్ కమిటీ చేసిన ప్రకటన అక్షరసత్యమని చెప్పవచ్చు. ఇరాన్‌లో అన్ని ఉద్యమాలకు తలమానికం గా నర్గిస్ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి ప్రప్రథమ గుర్తింపు, గౌరవాన్ని ఈ పురస్కారం కల్పిస్తోందని, నార్వేనోబెల్ కమిటీ అధిపతి ఆండర్సన్ పేర్కొనడం కూడా వాస్తవమే. ఇరాన్ 'సుప్రీం లీడర్' అలీఖమేనీకి మాత్రం నోబెల్ నిర్ణయం ఒకచెంపదెబ్బ అనే చెప్పాలి. ఇరాన్ ప్రభుత్వం హర్షించకపోయినా,నర్గిస్ పోరాట పటిమను,అంకుఠిత దీక్షను ప్రపంచమంతా ప్రశంసిస్తోంది.డిసెంబర్‌లో నోబెల్‌కమిటీ ఆమెకు ఈ పురస్కారం ప్రదానంచేస్తుంది. కనీసం అప్పటికైనా ప్రభుత్వం ఆమెను విడుదల చేసి మానవ త్వాన్ని ప్రదర్శిస్తుందని అనుకోవాలి. అలా జరగక పోతే ఇరాన్‌లోని నిరంకుశ ప్రభుత్వం మరో దారుణమైన తప్పు చేసినట్లే. ●



నర్గిస్ మొహమ్మది

# వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేయాలి

**కడారి బలరామ్**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేయుటకు ఉద్యోగులను సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. అందుకు జీవో నం.142 తేదీ 22-8-2023న తీసుకొచ్చింది. దీనికి అనుబంధ పత్రాలను కూడా ఇచ్చింది. ఈ అనుబంధ పత్రాలు అధికారికంగా బయటకు రావడంలేదు. కానీ తెలిసిన సమాచారం మేరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో, జిల్లా వైద్యఆరోగ్య శాఖా కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగులను సమర్థవంతంగా ఉపయోగించుకొనుటకు రేషనలైజేషన్ చేయాలి. హైదరాబాద్ జిల్లాలో నూతనంగా 5 జోన్ల పరిధిలో అదనంగా జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రం మొత్తం 38జిల్లాల్లో వైద్య ఆరోగ్య కార్యాలయాలుండాలి. 636 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒక క్రమపద్ధతిలో లేని వైద్యాధికారులు, సూపర్‌వైజర్‌ల పోస్టులను క్రమపద్ధతిగా పంపిణీ పేరుతో అక్రమ క్రమబద్ధీకరణ చేసి చూపడం జరిగింది. 40 కొత్తగా ఏర్పడిన మండలాలలో 40 పిహెచ్‌సిలను ఏర్పాటు చేసి పోస్టులను పంపిణీ చేయడం జరిగింది. వైద్య విధాన పరిషత్ పరిధిలోనికి పోయిన సిహెచ్‌సిల స్థానంలో నూతనంగా 30 పిహెచ్‌సిలను ఏర్పాటు పోస్టుల పంపిణీ 235, యుపిహెచ్‌సిలలో రెగ్యులర్ పోస్టులను పంపిణీ చేయడం భవిష్యత్తులో పనికి రానివిగా భావించిన 123 సంస్థలలో 2606 ఉద్యోగులను రద్దు చేయుట, 1712 పోస్టులను సూపర్ న్యూమరిగా మార్చడం, మొత్తం 4318 పోస్టులను తగ్గించడం లాంటి ఈ కార్యక్రమాన్ని వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. రేషనలైజేషన్ చేసి ఉద్యోగులను క్రమపద్ధతిలో పంపిణీ చేసి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటకు అందరం స్వాగతించాల్సి ఉన్నది. కానీ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త జిల్లాలను కొత్త జోన్లను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త పోస్టులను శాంక్షన్ చేయకుండానే ఉన్న ఉద్యోగులను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్రం సాధించుకొన్న ఉద్దేశ్యం ఎవరి స్థానిక ప్రాంతంలో వారు ఉండాలి. రాష్ట్రస్థాయి కార్యాలయాలలో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం ఉండాలి. కానీ కొన్ని జోన్లలో పనిచేయు ఉద్యోగులకు ఆ అవకాశమే లేదు. జివో నం.317 పేరుతో ఉద్యోగులను ఇష్టం వచ్చినట్లుగా విభజించి, సెల్‌ఫోన్‌లకు మేసేజ్‌లు పంపి అతి తక్కువ సమయంలో ఉద్యోగులను గందరగోళానికి గురిచేసి సుదూర ప్రాంతాలకు పంపించడం జరిగింది.స్థానికంగా ఉండవలసిన ఉద్యోగులు నాన్ లోకల్ ప్రాంతాలలో పనిచేస్తూ ఇప్పటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే ఈ రంగంలో రేషనలైజేషన్ పేరుతో ఉద్యోగులను విభజించి వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం అయినా కొన్ని మార్పులు చేయాలనుకొన్నప్పుడు అనుభవజ్ఞులైన అధికారులతో, ఈ రంగంలో ఉన్న ఉద్యోగ సంఘాలతో చర్చించి సూచనలను సలహాలను తీసుకొని సంస్కరణలు చేయడం జరిగింది. మంచి ఫలితాలు రావడం జరిగింది. జివో నం.142 ప్రకారం ఉద్యోగులకు ప్రజలను నష్టం కలిగించే కొన్ని ఉదాహరణలు చూద్దాం. తెలంగాణా రాష్ట్రం రాకముందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న మేరకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతలుగా పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి లక్షల సంఖ్యలో కంటి అద్దాలను పంపిణీ చేసి వేల సంఖ్యలో ఆపరేషన్లను చేయించడం జరిగింది. ప్రభుత్వాన్ని అందుకు అభినందించాలి.కానీ ఇది నిరంతరం జరగవలసిన ప్రక్రియ. కాబట్టి అదనంగా ఉద్యోగులను నియమించాలి. వసతులు కల్పించాలి. అందుకు భిన్నంగా 145 పారా మెడికల్ ఆప్తాల్మిక్ అధికారులను, 15 స్పెషలిస్ట్ ఆప్తాల్మిక్ డాక్టర్ల పోస్టులను సూపర్ న్యూమరీగా మార్చడం జరిగింది. అంటువ్యాధులైనటువంటి టి.బి.లెప్రసీ కేసులు రోజురోజుకిపెరుగుచుతున్నాయి. సిబ్బందిని పెంచాల్సింది పోయి, టి.బి, లెప్రసీ, ఎపిడెమిక్ సెల్‌లలో ఉన్నటువంటి అధికారులను తగ్గించడం జరిగింది. కరోనా లాంటి మహమ్మారి వచ్చినప్పుడు ఈ రంగంలో ఉన్నటువంటి మహిళా ఉద్యోగులు రాత్రి,పగలు డ్యూటీలు చేసి నరక యాతన పడినటువంటి పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు ఈ జివో ప్రకారం కొత్తగా పురుష ఆరోగ్య కార్యకర్తలు శాంక్షన్ చేయకపోగా



ఉన్నటువంటి 447 పోస్టులను రద్దు చేయడం చాలా దురదృష్టకరం. ఈ రకంగా 123సంస్థలలో అధికారుల నుంచి మొదలు కొన్ని అటెండర్ పోస్టులవరకు 2606 పోస్టులను రద్దుచేయడం, 1712 పోస్టులను భవిష్యత్తులో ఉపయోగపడినవిగా గుర్తించడం చాలా దారుణం. ఒక క్రమపద్ధతిలో ఉద్యోగులను అన్ని జిల్లాలకు, ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేయాలి అని జివోలో పొందుపర్చి అనుబంధ పత్రాలలో మాత్రం 636 పిహెచ్‌సిలలో ఉద్యోగులను పంపిణీ చేసిన విధానం కొన్ని జిల్లాలకు కొన్ని క్యాడర్ ఉద్యోగులను ఎక్కువగా కేటాయించడం, కొన్ని జిల్లాల్లో చాలా తక్కువగా కేటాయించడం జరిగింది.ఉదాహరణ సిహెచ్‌ఒ,హెచ్‌ఇ, పిహెచ్‌ఎన్, సీనియర్ ఉద్యోగులు, రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్న ఉద్యోగులను మాత్రం సుదూర ప్రాంతాలకు పంపిణీ చేయడం, అశాస్త్రీయంగా విభజించడం జరిగింది. అసలు కొన్ని క్యాడర్ ఉద్యోగులను రాష్ట్రపతి ఉత్తర్వులకు వ్యతిరేకంగా జోన్ల పరిధి దాటి పంపిణీచేసినట్లుగా కూడా ఉద్యోగులు ఆందోళనపడుతున్నారు. ఇది చాలా దారుణమైన రేషనలైజేషన్ అని ఉద్యోగులు భావిస్తున్నారు. ప్రభుత్వం నిజంగా రేషనలైజేషన్ అని ఉద్యోగులు భావిస్తున్నారు. ప్రభుత్వం నిజంగా రేషనలైజేషన్ చేయాలనుకుంటే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనుకుంటే ఉద్యోగులు రేషనలైజేషన్‌కు ఎప్పుడూ ప్రభుత్వానికి సహకరిస్తారు. అందుకుగాను కొన్ని దశాబ్దాల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆరోగ్య ఉపకేంద్రాలను, కమ్యూనిటి హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు మొదలుకొని రాష్ట్రస్థాయి ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగింది. 5వేల జనాభాకు ఒక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ 5వేలు కాస్తా 10వేల నుంచి అర్బన్ ఏరియాలో లక్ష జనాభాకుపైగా కొన్ని ఉపకేంద్రాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో 3 వేల జనాభాకు ఒక ఉపకేంద్రం ఉండాలి. అర్బన్ ఏరియాలో 10 వేల జనాభాకు ఒక ఆరోగ్య ఉపకేంద్రం ఉండాలి. సరాసరిన 5 వేల జనాభాకు ఒక ఉపకేంద్రం ఉండాలన్నా తెలంగాణా 4 కోట్ల జనాభాకు 8వేల ఉపకేంద్రాలు ఉండాలి. కానీ ప్రస్తుతం 4246 మాత్రమే ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూరల్ ఏరియాలో 30వలే జనాభా, అర్బన్ ఏరియాలో 50వేల జనాభాకు ఒకటి చొప్పున ఉండాలి. సరాసరిన 40వేల జనాభాకు ఒకటి చొప్పున 4 కోట్ల జనాభాకు 1000 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండాలి. కానీ ప్రస్తుతం కొత్త వాటితో కలిపి 706 మాత్రమే ఉన్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మన రాష్ట్రంలో ఇంకా 3754 ఆరోగ్య ఉప కేంద్రాలు, 294 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం కాంట్రాక్టు మహిళా ఆరోగ్య కార్యకర్తల సమ్మె సందర్భంగా దాదాపుగా 2వేల ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పడం జరిగింది. మొత్తంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందడానికి ప్రస్తుతం గత 15 నుంచి 20సంవత్సరాలు పైబడి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఎఎన్ఎంలను అందరినీ ఉన్నఫలంగా యధావిధిగా రెగ్యులర్ చేయాలి. వైద్య ఆరోగ్య రంగం మౌలిక సేవా రంగం ఈ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అందరినీ రెగ్యులర్ చేయాలి.తప్పనిసరి నియమించుకున్నప్పటికీ, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా సమాన పనికి సమాన వేతనంఇవ్వాలి. ముఖ్యంగా ఆన్‌లైన్ విధానం వచ్చాక క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా ఆరోగ్య కార్యకర్తలపైనే పనిభారం అధికంగా ఉంటుంది. కావున ప్రతి ఉపకేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలి. ఇప్పటికి చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సపోర్టింగ్ స్టాఫ్‌ను నియమించలేదు. కరోనా సమయంలో ప్రస్తుతం ఉన్న ఉద్యోగులే ఊడ్చుకొని పరిశుభ్రం చేసుకొని పని చేయవలసిన పరిస్థితి ఉన్నది. రద్దు కాబోతున్న 2606 పోస్టులలో 1685 పోస్టులు కిందిస్థాయి పోస్టులు ఉన్నాయి. అవసరం లేనివిగా గుర్తించిన వాటిలో1778 కింది స్థాయి పోస్టులున్నాయి. ఈ పోస్టులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నియమించాలి. ఇలాంటి క్షేత్రస్థాయి సమస్యలు చాలా ఉన్నాయి. కావున ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా జివో 142ని వెంటనే రద్దు చేయాలి. వైద్య ఆరోగ్య రంగంలో ఉన్నటువంటి కాంట్రాక్టు సిబ్బందిని యధావిధిగా రెగ్యులర్ చేయాలి. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. కొత్తగా ఏర్పడిన జిల్లా కార్యాలయాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు క్యాడర్‌స్ట్రెంత్‌ను శాంక్షన్ చేయాలి. ప్రతి ప్రోగ్రామ్ ఆఫీసర్‌కు అనుబంధంగా పారామెడికల్ అధికారులను నియమించాలి.ఈ రంగంలో భవిష్యత్తులో రేషనలైజేషన్ చేయాలనుకుంటే అనుభవజ్ఞులైన అధికారులు ఉగ్యోగ సంఘాలతో చర్చించిన తర్వాత సంస్కరణలు చేపట్టాలి.అప్పుడు మాత్రమే ప్రజలకు ఉపయోగపడే విధంగా వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుంది. ●



# ఎర్రకోట హామీలపై ప్రధాని నరేంద్రమోడీ సమీక్ష

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఆయా పథకాల విధివిధానాలు , అమలు గురించి ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పికె మిశ్రా, కేబినెట్ సెక్రటరీ రాజీవ్‌గౌబాతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి ప్రజంటేషన్‌కూడా ఇచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా వారికి రుణ సదుపాయం గురించి ప్రధాని మోడీ స్వాతంత్ర్య దినోత్సం రోజున ప్రకటన చేశారు. గృహాలకు సౌరవిద్యుత్ గురించి మోడీ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఆయా పథకాల అమలుపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. నగరాల్లో ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి బ్యాంకు రుణాలు, వడ్డీలో ఉపశమనం కల్పించేందుకు గృహ రుణంపై వడ్డీ రాయితీ పథకాన్ని కేంద్రం తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

# గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

## ఈ నెలలోనే షార్ నుంచి క్రూ మాడ్యూల్ ప్రయోగం

## అన్నీ అనుకూలిస్తే 2024లోనే మానవసహిత ప్రయోగం




**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 7 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3 సాధించిన విజయంతో మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. గగన్‌యాన్‌కు ముందస్తు పరీక్షలు, పరిశోధనలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కీలకమైన క్రూమాడ్యూల్ పరికరాన్ని ఈ నెలలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. చంద్రయాన్-3 సెకండ్ ఇన్నింగ్స్‌కు తెరపడటంతో ఇస్రో శాస్త్రవేత్తలు గగన్‌యాన్‌పై పూర్తి దృష్టి కేంద్రీకరించారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి క్రూమాడ్యూల్‌ను ప్రయోగించడానికి ఏర్పాట్లు చివరిదశకు చేరుకున్నాయి. ఎల్40గా పిలిచే ఒకే ఒక దశ కలిగిన ద్రవ ఇంధన రాకెట్‌ను క్రూమాడ్యూల్ ప్రయోగానికి ఉపయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రయోగాన్ని అబార్ట్ మిషన్1గా చెబుతున్నారు. భూమి నుంచి 10 కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత ఈ రాకెట్‌ను పేల్చివేస్తారు. దీనితో అందులో ప్రయోగించిన డమ్మీ పరికరం కమ్యూనికేషన్ విండ్స్ పారాచూట్ల ద్వారా సముద్రంలో పడనుంది. జిపిఎస్ సిస్టంతో ఈ పరికరం పడిన ప్రదేశాన్ని గుర్తించి క్షేమంగా భూమికి చేరవేస్తారు. ఇందుకు సంబంధించి నావిగేషన్, రాడార్ కమ్యూనికేషన్ల వంటివి ఉపయోగిస్తున్నారు. ఒక షిప్, హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచుకొని డమ్మీ పరికరాన్ని సముద్రం నుంచి వెలికి తీసుకొస్తారు. భవిష్యత్‌లో జరిగే మానవ సహిత ప్రయోగానికి ఏదైనా ఆటంకం జరిగితే వ్యోమగాములను క్షేమంగా క్రిందికి తీసుకురావడానికి ఇటువంటి ముందస్తు ప్రయోగాలను ఇస్రో చేపడుతోంది. అన్నీ అనుకూలిస్తే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 2024లోనే మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగం చేపట్టనుంది. ఇందుకు సంబంధించి ఇద్దరు లేదా ముగ్గురు వ్యోమగాములను అంతరిక్షంలోని 400 కిలోమీటర్ల దూరంలో వృత్తాకార కక్ష్యలో పరిభ్రమించేలా ఈ ప్రయోగం నిర్వహిస్తారు. దీనికి ఇప్పటికే వ్యోమగాముల శిక్షణ కొనసాగుతోంది. ఘన, ద్రవ, క్రయోజనిక్ ఇంజన్లతో నిర్మించే ఎల్‌విఎం3 రాకెట్‌ను అసలు సిసలు గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ రాకెట్‌ను హ్యూమన్‌రేటెడ్ హెచ్ ఎల్‌విఎం3గా చెబుతున్నారు. అయితే ముందస్తు ప్రయోగాలు పదేపదే జరగనున్న కారణంగా అవన్నీ విజయవంతమైతే కీలకమైన గగన్‌యాన్ ప్రయోగం తేదీ మరింత దగ్గరకు వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

## మాకెలాంటి నిధులూ రాలేదు: న్యూస్ క్లిక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా భారీ మొత్తాల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు నమోదు చేసి న ఎఫ్‌ఐఆర్‌ను న్యూస్ పోర్టల్ ఖండించింది.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
టెండరు ప్రకటన
Lr. నం. టెండర్ ప్రకటన నం. D1/01/(2వ పిలుపు)/2023-24 తేది: 06.10.2023
పనులు (1) రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, తుర్కగూడ గ్రామంలో OHSR నుండి వాటర్ సంప్‌కు త్రాగునీటి పైప్‌లైన్ వేయుట దిగువ సంతకందారులు. పని మొత్తం అంచనా ధర : రూ. 6.00 లక్షలు. బిడ్ అందుబాటు ప్రారంభ తేది : 12.10.2023. తదుపరి వివరాలు : 12.10.2023 నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in పై నుండి పొందవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు MB ఇంట్రా డివిజన్, రంగారెడ్డి జిల్లా.
DIPR.No. 2053-DP/CL/Advt/1/2023-24 తేదీ: 07.10.2023

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
O.A. No. 930 of 2022
Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Seelamanthula Umashanker ...Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Seelamanthula Umashankar, H. No. 49-226/7/9, Plot No. 36, Padma Nagar Colony, Phase-I, IDPL, Near Venkateshwara Swamy Temple, Hyderabad - 500037.
Also at: Mr. Seelamanthula Umashankar, C/o. Wells Fargo International Solutions, Survey No. 66/1, Raidurg Village, Serilingampally Mandal, Rangaredy, Hyderabad - 500037. ... Defendant/s
Please take the Summons in the above O.A. No. 930/2022 filed by the Applicant for Recovery of money of Rs. 27,83,305.49/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" daily newspaper and posted the matter to 13.11.2023.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 13.11.2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the day 5th of October, 2023.
(By order of the Court)
Signature of the Officer
Authorised to issue Summons



# అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

**కాబూల్, అక్టోబరు 7:** అఫ్ఘానిస్థాన్‌లో వరుస భూకంపాలు బెంబేలెత్తిస్తున్నాయి. 30 నిమిషాల వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. వరుస భూ ప్రకంపనలతో ప్రజలు వణికిపోయారు. అఫ్ఘానిస్థాన్‌లో శనివారం మధ్యాహ్నం భారీ భూకంపం చోటు చేసుకుంది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.2గా నమోదైంది. ఈ మేరకు అక్కడి మీడియా వర్గాలు తెలిపిన వివరాల మేరకు శనివారం మధ్యాహ్నం 12.42 గంటల సమయంలో తుర్క్‌మెనిస్థాన్‌లోని అస్గాబట్ నగరానికి సమీపంలో ఈ భూకంపం సంభవించింది. అస్గాబట్ నగరానికి ఆగ్నేయంగా 428 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 34 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ పేర్కొంది. ఒక్కసారిగా భూమి కంపించడంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏ క్షణం ఏం జరుగుతుందోనని వణికిపోయారు. భయంతో ఇంట్లోంచి బయటకు పరుగులు పెట్టారు. భూకంపం సంభవించినప్పుడు అక్కడి నివాసితులు, దుకాణదారులు భవనాల నుంచి పారిపోయారు. అయితే ప్రాణనష్టం గానీ, ఎలాంటి ఆస్తి నష్టం గానీ జరగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గత సంవత్సరం జూన్‌లో 5.9 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా వెయ్యిమందికిపైగా మరణించారు. పదివేల మంది నిరాశ్రయులయ్యారు. దాదాపు పావు శతాబ్దంలో ఆఫ్ఘనిస్థాన్‌లో అత్యంత ఘోరమైన భూకంపం విధ్వంసం సృష్టించింది. అఫ్ఘానిస్థాన్ తరచుగా భూకంపాలకు గురవుతుంది. ముఖ్యంగా హాజందు కుష్ పర్వత శ్రేణుల్లో, ఇది యురేషియన్, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉంది.

# నిప్పు రాజుకుంటే ఆపడం సులువు కాదు.. రాళ్లు, కత్తులతో దాడి సాధారణ విషయమా?

## ఉడుపి పెజావర పీఠాధిపతి విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ



**బెంగళూరు, అక్టోబరు 7:** ఒక్కసారి నిప్పు రాజుకుంటే ఆపడం అంత సులువు కాదు. ఏకంగా రాళ్లు, కత్తులతో దాడులు చేయడం సాధారణ విషయమా అంటూ ఉడుపి పెజావర పీఠాధిపతి విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధారవాడలో ఆయన మట్లాడుతూ వర్షం వస్తే ఒకచోటునే కురవదని, ఆ ప్రదేశమంతా ప్రభావం ఉంటుందన్నారు. శివమొగ్గ రాగిగుడ్డలో జరిగిన సంఘటనలు బాధాకరమని పేర్కొన్నారు. హింస విధానాలు సమాజానికి హితం కాదన్నారు. రాగిగుడ్డ సంఘటన చిన్నపాటిది కాదని తెలిపారు. కత్తులు, రాళ్లతో ఇళ్లపైకి దాడి చేస్తే అక్కడ నివసించేవారు ఎంతగా భయపడి ఉంటారో అర్థం చేసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మంత్రి రామలింగారెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా మంత్రి కూడా ఇలా మాట్లాడితే ఎలాగని విచారం వ్యక్తం చేశారు. మతం అంటే నిత్యం సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే జీవనసూత్రమని అన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాటించే నీతి నిజాయితీ, నైతిక విలువలే సనాతన ధర్మమన్నారు.

# దోమలను ఆసుపత్రికి తీసుకొచ్చిన వ్యక్తి..షాకైన వైద్యుడు

**కోల్‌కతా, అక్టోబరు 7:** పశ్చిమ బెంగాల్‌లో డెంగీ కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భయాందోళనకు గురైన ఓ వ్యక్తి, తనను కుట్టిన దోమలను సేకరించి ఆసుపత్రికి తీసుకువచ్చాడు. దీంతో డాక్టర్‌తో సహా అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయారు. ఈ ఘటన పుర్బా బర్ధామన్ జిల్లాలో చోటు చేసుకుంది. మంగళకోట్‌కు చెందిన మన్సూర్ అలీ షేక్ అనే వ్యక్తి చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే తన దుకాణం పక్కన నిల్వ ఉన్న నీటిలో దోమల బెడద పెరిగింది. దీంతో అతడు భయంతో తనను కుట్టిన దోమలను సేకరించి ఓ ప్లాస్టిక్ కవర్‌లో వేసుకుని నేరుగా స్థానిక ఆసుపత్రికి వచ్చాడు. వాటిని వైద్యుడికి చూపి, ఈ దోమలను పరీక్షించి ముందుస్తుగా తనకు సరైన వైద్యం చేయాలంటూ కోరాడు. దీంతో వైద్యుడు సమా అక్కడున్న వారంతా అవాక్కయ్యారు.

ఈ ఘటనపై స్పందించిన స్థానిక అధికారులు తక్షణమే ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తామని తెలిపారు. అంతేకాకుండా దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు.



# రూ.2000 నోట్లను ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్చుకోవచ్చు : శక్తికాంత్‌దాస్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** రూ.2000 నోట్ల మార్పిడికి సంబంధించి పొడిగించిన గడువు ముగియనున్న నేపథ్యంలో ఆర్‌బిఐ కీలక ప్రకటన చేసింది. ఈ నెల 8వ తేదీ తర్వాత కూడా నోట్లను మార్చుకోవచ్చునని స్పష్టం చేసింది. అయితే ఈ వెసులుబాటు కేవలం ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఉంటుందని తెలిపింది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడించారు. ఈ యేడాది మే 19న రూ.2 వేల నోట్ల ఉపసంహారణ ప్రక్రియను ప్రకటించే సమయానికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణిలో ఉన్నట్లు తెలిపారు. ఇందులో 87 శాతం డిపాజిట్ల రూపంలో వచ్చాయన్నారు. రూ.2 వేల నోట్ల మార్పిడి గడువును తొలుత సెప్టెంబర్ 30 వరకు ఇచ్చారు. ఆ తర్వాత అక్టోబర్ 7 వరకు పొడిగించారు. అయితే 8వ తేదీ నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో నోట్లను మార్చుకునేందుకు వెసులుబాటు కల్పించింది. దాదాపు ప్రతి రాష్ట్ర రాజధానిలోను ఆర్‌బిఐ ప్రాంతాలయ కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. తపాలా శాఖ సేవలను కూడా వినియోగించుకోవచ్చునని చెప్పారు.

# బీహార్ తరహాలో రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో కులాల సర్వే : సిఎం గెహ్లాట్



**రాయపూర్, అక్టోబర్ 7:** వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలకు కీలకంగా భావిస్తున్న అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ ఆయా రాష్ట్రాల్లో బీహార్ తరహాలో కులాలవారీ సర్వే జరిపించే అంశాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుంటోంది. ఈ మేరకు హామీలు గుప్పిస్తోంది. చత్తీస్‌గఢ్‌లో జరిగిన ర్యాలీలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ వాద్రా సైతం కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో కులగణన జరిపిస్తామని హామీ ఇచ్చారు. కులగణన వ్యవస్థను తీసుకువస్తామని రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ సదస్సులోరాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా ఇక్కడ కూడా కులగణన జరిపిస్తాం. జనాభా ఆధారంగా వ్యక్తుల పార్టిసిపేషన్ ఉండాలని మేము భావిస్తున్నాం. బీహార్ తరహాలోనే కుల ఆధారిత జనగణన నిర్వహణకు ఆదేశాలు ఇస్తాం అని గెహ్లాట్ తెలిపారు. చత్తీస్‌ఢ్‌లోని కాంకెర్‌లో గెహ్లాట్‌తో కలిసి పాల్గొన్న ర్యాలీలో ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి తిరిగి అధికారం వస్తే రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రకటించారు. కాగా, జాతీయకులగణన చేపట్టాలని రాహుల్‌గాంధీ ఇప్పటికే డిమాండ్ చేశారు. గ్రేటర్ ద పాపులేషన్, గ్రేటర్ ది రైట్స్ అంటూ రాహుల్ నినాదం ఇచ్చారు.

మరోవైపు, అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ సైతం రాష్ట్రంలోని స్వదేశీ ముస్లిసబ్ గ్రూపుల ప్రయోజనాల కోసం సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కాగా, కుల ప్రాతిపదికపై హిందువులను విభజించేందుకే విపక్ష పార్టీలు కులగణన డిమాండ్ చేస్తున్నాయంటూ బిజెపి తిప్పికొట్టింది. కులాల ఆధారంగా బిజెపి ఓటు బ్యాంకును కొల్లగొట్టే ఎత్తుగడగా బిజెపి చెబుతోంది.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O.A. No. 188 of 2023
BETWEEN
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Dacha Veer Kumar & Others ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Dacha Veer Kumar, S/o. D. Balaraj Gupta, Occ: Business, aged: 44 yrs, R/o. 11-5-201, Plot No. 14, Road No. 3, Venkateshwara Colony, Saroornagar, Rangareddy, Hyderabad, Telangana - 500035. Also at: DLF Building, 1st And 2nd Floor, Block 1, Plot No. 129, 132, Gachobowli, Hyderabad, Telangana - 500019.
2. Mr. Ramesh, R/o. H. No. 2-4/11/A, Secunderabad, Hyderabad, Telangana - 500003. 3. Mr. Suresh, R/o. Flat No. 302, IIIrd Floor, Uppal, Hyderabad, Telangana 500039.
Please take the summons in the above O.A. No. 188/2023 filed by the Applicant for Recovery of money of Rs. 30,20,548.06/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily" and posted the matter in 14-11-2023.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 14.11.2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 29th day of September, 2023.
(By order of the Tribunal)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad

# పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ

## చైర్‌పర్సన్ కాకుండా మరో 15 మంది సభ్యులు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త** తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు (నేషనల్ టర్మరిక్ బోర్డు)ను ఏర్పాటు చేస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన ఈ గెజిట్‌లో చైర్‌పర్సన్ కాకుండా మరో 15 మంది సభ్యులు బోర్డులో ఉంటారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖచే నియమించబడిన అధికారి ఈ బోర్డుకు సెక్రటరీగా వ్యవహరిస్తారు. చైర్‌పర్సన్, సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. వీరి పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. కేంద్ర వాణిజ్య, వ్యవసాయ, ఆయుష్, ఫార్మస్యూటికల్ విభాగాల నుండి ఒక్కొక్కరు సభ్యులు ఉంటారు. పసుపు ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల నుండి ఒక్కొక్కరు చొప్పున ముగ్గురిని రోటేషన్ పద్ధతిలోను, పసుపును పండిస్తున్న ముగ్గురిని, పసుపు ఎగుమతి రంగంలో ఉన్న ఇద్దరిని రొటేషన్ పద్దతిలో కేంద్రం నియమించనుంది. కాగా ఈ కమిటీలో స్పైసెస్ బోర్డు కార్యదర్శి, కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పైసెస్ రీసెర్చి డైరెక్టర్, గువాహటీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) డైరెక్టర్, నేషనల్ మెడిసినల్ ప్లాంట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి కూడా సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరికి మాత్రం నిర్దిష్టమైన పదవీ కాలం అనేది ఏమీ ఉండదు. ఈ బోర్డు ప్రతీ సంవత్సరం కనీసంగా రెండు సార్లు సమావేశం కావాల్సి ఉంటుంది. ఈ సమావేశానికి చైర్‌పర్సన్ అందుబాటులో లేకపోయినట్లయితే బోర్డులోని సీనియర్ వ్యక్తి అధ్యక్షతన నిర్వహించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో కేంద్రం స్పష్టం చేసింది.

# కెనడాలో కూలిన శిక్షణ విమానం: ముగ్గురు మృతి

**ఒట్టావా, అక్టోబరు 7:** కెనడాలోని బ్రిటిష్ కొలంబియా ప్రావిన్సులో ఓ శిక్షణ విమానం నేలకూలింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నారు. ఇక్కడి చిల్లివాక్ సిటీకి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. శిక్షణలో ఉన్న పైపర్ పిఎ-34 సెనెకా లైట్ వెయిట్ ఎయిర్‌క్రాఫ్ట్ శనివారం ఒక్కసారిగా చెట్లు, పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముంబైకి చెందిన అభయ్ గద్రూ, యశ్ విజయ్ రాముగడె మృతి చెందారని, వీరిద్దరూ ఒకే కుటుంబానికి చెందిన వారని స్థానిక మీడియా పేర్కొంది. ఈ ఘటనలో పైలట్లు మినహా ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై కెనడా ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు విచారణ జరుపుతోందిద. ప్రమాదం జరిగిన వెంటనే ఐదు అంబులెన్సులు ఘటనా స్థలికి చేరుకున్నాయి. అయితే ప్రమాదానికి గత కారణమేంటన్నది మాత్రం తెలియరాలేదు.



# భరోసా కేంద్రాలతో మహిళలకు భరోసా: డిజిపి అంజనీకుమార్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** హింసకు, అన్యాయానికి గురైన మహిళలు, బాలికలకు సమగ్ర మద్దతు, సహాయాన్ని అందించేందుకు రాష్ట్ర రాష్ట్ర పోలీసు శాఖ బరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో అరబిందో ఫార్మ ఫౌండేషన్ మద్దతుతో 7వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2.45కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బరోసా కేంద్రాన్ని అదనపు డిజిపి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీయం రమణకుమార్‌లతో కలిసి డిజిపి బరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరబిందో ఫార్మ ఫౌండేషన్ డైరెక్టర్, అరబిందో ఫార్మ లిమిటెడ్ మేనేజింగ్ డ్రైరెక్టర్, వైస్ చైర్మన్ కె నిత్యానంద్‌రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డిలో బరోసా కేంద్రం ఏర్పాటు చేయడం మహిళలకు శుభపరిణామమన్నారు. బరోసా కేంద్రం ద్వార మహిళలకు, పిల్లలకు ఆశాజ్యోతిగా ఉపయోగపడుతుందన్నారు. 2016లో స్థాపించిన భరసా కేంద్రంతో మహిళలకు, పిల్లలకు సమగ్ర మద్దతు, సహాయం అందించమే లక్ష్యంగా స్థాపించారని గుర్తు చేశారు. వైద్య, చట్టపరమైన, మానసిక, కౌన్సెలింగ్ మద్దతు లాంటి పలు కరాల అత్యవసర, సాధారణ సేవలను అందిస్తోందని పేర్కొన్నారు.

# సంక్షేమాభివృద్ధిలో ఎపి నంబర్‌వన్

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విడదల రజని



**విజయవాడ, అక్టోబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే సంక్షేమాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంముందుకు దూసుకుని పోతుందని ఏపీ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని స్పష్టం చేసారు. శక్తివంచలేకుండా పేదరికాన్ని నిర్మూలించాలి, ప్రతి కుటుంబానికి మంచి జరగాలనే తమ సీఎం జగనన్న సంకల్పబలమే రాష్ట్రానికి అండ, దండ అన్నారు. కర్ణాటకు చెందిన ఒక మీడియా గ్రూప్ బెంగులూరులో దక్షిణ్ డైలాగ్స్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ మాజీ సలహదారులు ప్రఖ్యాత పాత్రికేయుడు పరకాల ప్రభాకర్ సమన్వయంతో నిర్వహించారు. ఏపీ ఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజని, కర్నాటక మాజీ ఉపముఖ్య మంత్రి అశ్వత్ నారాయణ్, కర్నాటక రా ష్ట్ర ప్రస్తుత వైద్యఆరోగ్యాఖా మంత్ర దినేష్ గుండూరావు, తమిళనాడు ఐటీ మం త్రి పి, తియాగరాజన్ తదితరులు ఈ ప్యానెల్ డిస్కషన్‌లోఓ పాల్గొన్నారు. ఈ చర్యావేధికలో విడదల రజనీ ఉద్వేగంగా మాట్లాడుతూ విద్యా, వైద్యం, వ్యవసాయ, పారిశ్రామికరంగం. ఉపాధి, ఉదోగ్యకల్పనా వ్యవస్థలో ఏపీ బలీయమైన కార్యచరరణ అమలు చేసి లక్ష్యాలను సాధిస్తోందన్నారు. ప్రజల అవసరాలు జగనన్నకు బాగా తెలుసునన్నారు, సంక్షేమ పథకాలతో ఆర్దిక సమానత్వం సాధ్యమం అని జగనన్న నమ్మారన్నారు., పాఠశాల వ్యవస్థలో ఆధునీక విద్యావిధానం, డిజిటలైజెష్, ఆంగ్ల మాధ్యమం, కార్పోరేషన్ విద్యాలయాలకు దీటైన రీతిలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా యన్నారు. నాడు, నేడు పేరిట విద్యాలయాల నిర్మాణం, మౌలిక సదు పాయాలకు ర.1700కోట్లు వరకు వ్యయం చేసారన్నారు. ఇంటి ముంగిటకే ఫామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో తీసుకుని వెళ్ళారు ప్రభుత్వ పాలనలో అనేక సంస్కరణలు వచ్చాయి, మహిళా భ్యున్నతి, అమ్మఒడి కార్యక్రమంతో పాటు నవరత్నాలు కార్యక్రమం పేరిట అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయన్నారు. తమకు ఏ కష్టం వచ్చినా తమ ఇంటి సభ్యునిగా జగన్ నిలుస్తారననే నమ్మకం తమ రాష్ట్ర ప్రజల్లో ఉందన్నారు.

# మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం: 17 మంది మృతి



**మెక్సికో, అక్టోబర్ 7:** మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం శుక్రవారం తెల్లవారు ఝామున జరిగింది. ఈ దుర్ఘటనలో సుమారు 17 మంది ప్రాణాలు కోల్పోయారు. వలస దారులతో వెళుతున్న బస్సు ఒక్సాకా హైవేపై అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 17 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో 25 మంది గాయపడ్డారు. స్పందించిన స్థానికులు క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 55 మంది ఉన్నట్లు స్థానిక జిన్హ్వా పత్రిక వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికార యంత్రాంగం అక్కడికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టింది.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA చట్టం 2008 యొక్క విభాగం 15(3) క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నం. 10961/Plg.I(1)2023, తేది: 01.08.2023)
G.O.Ms.No.288, తేది: 03.04.2008 మరియు G.O.Ms.No.33, MA & UD తేది: 24.01.2013 ద్వారా ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం రోడ్ నెట్‌వర్క్‌కు ఈ దిగువ విధంగా ముసాయిదా మార్పు ... నం.8 చట్టం) యొక్క సెక్షన్ 15 యొక్క ఉప-విభాగం (1) ... ప్రతిపాదించడమైనది. రంగారెడ్డి జిల్లా (D) గండిపేట (M) ... నెట్ వర్క్ అభివృద్ధి నిమిత్తం, రంగారెడ్డి (D) గండిపేట (M) ... 240 ద్వారా ఒక 18 మీటర్ల (60 అడుగులు) రోడ్ (A-B ...) ప్రతిపాదించడమైనది. మరియు అదే G.O.Ms.No.33 ... ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ MDP-2031 G.O.Ms.No ... ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్-2021లోని మాస్టర్ ప్లాన్ ... ప్రతిపాదనకు సంబంధించిన వివరాలు వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in/ మరియు http://www.hmda.gov.in/ లో అందుబాటులో ఉన్నాయి. సదరు ప్రతిపాదనలకు ... పరిగణించబడతాయి. వారు వారి అభ్యంతరాలు/సూచనలను ... చీఫ్ సెక్రటరీ, MA & UD విభాగం, తెలంగాణ సెక్రటేరియట్ ... నుండి (15) రోజులలోగా దాఖలు చేయవచ్చును.
DIPR No.7945-PP/CL/Advt/1/2023-24 తేది: 07.10.2023
సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ ..., HMDA.

### పబ్ నుంచి మామూళ్ల వసూలు బాగోతం

## ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, హోంగార్డుకు ఎసిబి నోటీసులు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని స్కై లాంజ్ అనే పబ్ నుంచి మామూలు వసూలు చేసే విషయమై దాని యజమానిని బెదిరించడంతో పాటు అక్రమ కేసు నమోదు చేసి స్టేషన్‌లో నిర్బంధించిన ఘట నకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరికి ఎసిబి తాఖీదులు జారీ చేసింది. సం చలనం రేపిన ఈ ఘటన శుక్రవారం వెలుగు చూడడం తెలిసిందే. దీనిపై నిగ్గు తేల్చేందుకు ఎసిబి అధికారులు శుక్రవారం నాడు 20 గంటల పాటు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో సోదాలు నిర్వహించడం విదితమే. ఈ ఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిపై ఎసిబి అధికారులు కేసు నమో దు చేశారు. దీనిపై శనివారం నాడు ఈ ముగ్గురిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి ఆ నక నాంపల్లిలోని ఎసిబి కార్యాలయానికి తరలించారు. అక్కడ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరికి ఎసిబి అధికారులు తాఖీదులు జారీ చేసి సోమవారం నాడు వివరణ ఇవ్వాలని, విచారణకు హాజరు కావాల ని ఆదేశించారు. ఇదే సమయంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఎసిబి అధికారులు స్కై లాంజ్ నిర్వాహకు డిని పిలిపించి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ సందర్భంగా అతను పోలీసులు తనను ఎలా వేధించిందనేది చెప్పాడని సమాచారం. మరోవైపు ఈ ఘటనపై సిటీ పోలీసు విభాగం అంతర్గతంగా విచారణ చేబట్టింది.

## బిఆర్ఎస్ నేతల హెలికాప్టర్ పర్యటనలపై ఇసికి ఫిర్యాదు చేస్తా: షబ్బీర్అలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చి... ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కాంగ్రెస్ రాజకీయ భిక్ష పెట్టిందని ఆ పార్టీ నేత షబ్బీర్ అలీ అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ దౌర్జన్యం చేసి ఉంటే... తెలంగాణ ఉద్యమం జరిగేది కాన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. కెసిఆర్,హరీశ్,కవిత కోసం 4 హెలికాప్టర్లు తీసుకున్నారు. ఎవరి డబ్బులతో వాటిలో తిరుగుతున్నారో ఈసీ తేల్చాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ నేతల హెలికాప్టర్ పర్యటనలపై ఈసీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ సభలకు ప్రజలు రావడం లేదని, డబ్బులిచ్చి,బలవంతంగా సభలకు తీసుకొస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో ఎవరికీ ఇంకా టికెట్ ఖరారు కాలేదని, ఖరారు కాకుండానే ఎలా అమ్ముకుంటారని షబ్బీర్ అలీ ప్రశ్నించారు. కానీ, ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ప్రజలు ఆందోళన చేయకుండా అణచివేస్తోందని ఆరోపించారు.

## సిఎం అల్పాహార పథకం ఎన్నికల కోసమే..

### మధ్యాహ్న భోజన పథకానికి నిధులు సక్రమంగా ఇవ్వాలి: ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీఎం అల్పాహార పథకం కేవలం ఎన్నికల కొరకు మాత్రమేనని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విమర్శించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకానికి సరిగా నిధులు ఇవ్వకుడా, కార్మికుల సమస్యలు పరిష్కరించనీ ప్రభుత్వం ఉదయమే అల్పాహారాన్ని ఏ విధంగా.. ఎవరి ద్వారా అందిస్తారో చెప్పాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఒక పాఠశాలలో మాత్రమే ప్రారంభం చేసి దసరా తరువాత అన్ని పాఠశాలల్లో అమలు చేస్తామనడం సరికాదన్నారు. ఇది కేవలం ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఆడుతున్న డ్రామా అని .. రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి మధ్యాహ్న భోజనం వంట చేస్తున్నారని.. ఇంకా వారి సమస్యను పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

### 3 లక్షల కుటుంబాల ఎదురుచూపు

### మంత్రి కెటిఆర్‌కు సిపిఎస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ శనివారం విజ్ఞప్తి చేసి వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ ఉన్నారు. రాష్ట్రంలో కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు. సీపీఎస్ రద్దు.. పాత పెన్షన్ స్కీమ్ అమలుపై పూర్తి వివరాలను మంత్రికి సమర్పించినట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు అవుతున్న రాష్ట్రాల గురించి వివరాలు మంత్రి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. సీపీఎస్ రద్దు కోసం రాష్ట్రంలో సుమారు 3 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికల లోపు ఈ అంశంపై సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకునేలా చూడాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులవి ప్రతి ఏటా రూ. 2000 కోట్లు షేర్‌మార్కెట్‌లోకి వెళ్తున్నాయని.. పాత పెన్షన్ అమలు వల్ల ఇప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి నయాపైసా భారం ఉండదని మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీసు



నూతన పోలీసు స్టేషన్ భవన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ తదితరులు

### హోంమంత్రి మహమూద్ అలీ
### కడ్తాల్ ఆధునిక పోలీస్ భవనం ప్రారంభించిన మంత్రి మహమూద్అలీ, డిజిపి అంజనీకుమార్
### ఫ్రెండ్లీ పోలీసింగ్, శాంతిభద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీస్

**కడ్తాల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అత్యాధునిక పోలీస్ స్టేషన్ భవనాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, డిజిపి అంజనీకుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవింద్ర, నాగర్‌కర్నూల్ ఎంపి శ్రీరాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ రాష్ట్రలో ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణలో విధి నిర్వహణలో తెలంగాణ పోలీస్‌శాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహిమూద్ అలీ అన్నారు. ప్రజల ఆస్తులను మానాలను, ప్రానాలను కాపాడడంలో తెలంగాణ పోలీస్‌శాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటి సహకారంతో సుమారు 9 వేల స్క్వయర్ ఫీట్ స్థలంలో రూ. 2 కోట్ల వ్యయంతో కడ్తాల్‌లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పోలీస్ వ్యవస్థకు, ఇప్పుడున్న పోలీస్ వ్యవస్థకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ పోలీస్ శాఖకు భారీ బడ్జెట్‌ను కేటాయిస్తూ మౌలిక సదుపాయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పోలీసులు తీసుకుంటున్న చర్యలతో ప్రజల మనసులలో భద్రతాభావం ఏర్పడిందన్నారు. ఫ్రెండ్లీపోలీస్ వ్యవస్థ, శాంతి భద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ముందు స్థాయిలోఉందని కితాబునిచ్చారు. ఎక్కడైతే శాంతి భద్రతలు బాగుంటాయో అక్కడికే పెట్టుబడులు ఎక్కువగా వస్తాయని తద్వారా ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలో ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెరుగైన పోలీసింగ్ కోసం ప్రభుత్వం పోలీస్‌శాఖకు పోలీస్ భవనాలు, వాహనాలు, మ్యాన్ పవర్, వెల్ఫేర్ తదితర సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

రాష్ట్రంలో ఐటి, సైబర్ నేరాలను అరికడుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని భద్రత మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కొనసాగుతుందన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల శాంతిభద్రతలను కాపాడడంలో కృత నిశ్చయంతో ఉందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత కొరకు టాప్ ప్రయారిటీ ఇచ్చిందన్నారు. అధునాతన పోలీస్ భవనంలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. అనంతరం ఎంపి రాములు మాట్లాడుతూ కడ్తాల్‌లో ఆధునిక సదుపాయాలతో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడంలో రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ కృషితో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నడుం బిగించిందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని భద్రత మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కొన సాగుతుందన్నారు. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మెరుగైన పోలీసింగ్ కోసం ప్రభుత్వం పోలీస్ శాఖకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయడంలో నేరాలను నియంత్రించడంలో తెలంగాణ పోలీసులు పూర్తిగా విజయవంతమయ్యారన్నారు. అనంతరం కడ్తాల్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఛైర్మన్ బి. శేషగిరిరావుని హోంమంత్రి మహమూద్ అలీ సత్కరించారు. హోంమంత్రి మహమూద్ అలీని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎంపి రాములు, డిసిపి నారాయణరెడ్డిలు సత్కరించారు.

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, నాగర్‌కర్నూల్ ఎంపి రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్, ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఛైర్మన్ బి. శేషగిరిరావు, ఈడి రమేష్, కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథనాయక్, వైస్ ఎంపిపి ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్‌గుప్తా, కడ్తాల్ సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటేష్, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటి మండల అధ్యక్షులు జోగువీరయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు. పోలీస్‌శాఖ తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవింద్ర, ఐపిఎస్, శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, శంషాబాద్ ఏడిసిపి రామ్‌కుమార్, షాద్‌నగర్ ఎసిపి రంగస్వామి, కడ్తాల్ ఎస్‌హెచ్ఓ హరిశంకర్‌గౌడ్, కడ్తాల్ నూతన ఎస్‌హెచ్ఓ శివప్రసాద్, ఆమన్‌గల్ ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### నెహ్రూ జూలాజికల్ పార్కులో విషాదం

## ఏనుగు దాడిలో జంతు సంరక్షకుడు మృతి



ఏనుగు దాడిలో మృతి చెందిన పాతబస్తీకి చెందిన యానిమల్ కీపర్ షైబాజ్

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 7, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో శనివారం సాయంత్రం విషాదం చోటు చేసుకుంది. విధి నిర్వాహణలో ఉన్న యానిమల్ కీపర్ (జంతు సంరక్ష కుడు)పై అకసా ్మత్తుగా జూపార్కులోని ఓ విజయ్ అనే మగ ఏనుగు దాడి చేయటంతో తీవ్ర గాయాల పాలై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందాడు.ఏనుగు దాడిలో యానిమల్ కీపర్ షైబాజ్ మృతి చెందటంలో జూపార్కుకు చెందిన ఉద్యోగులు,యానిమల్ కీపర్లు విషాదంలో మునిగి పోయారు. జూపార్కుసిబ్బంది, బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం కథనం ప్రకారం..పాతబస్తీ కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇజాజ్ కుమారుడైన షైబాజ్ (25) గత రెండు సంవత్సరాలు నుంచి జూపార్కులో యానిమల్ కీపర్‌గా విధులు నిర్వహిస్తు న్నాడు.ప్రస్తుతం జూపార్కు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న యానిమల్ కీపర్ షైబాజ్ జూపార్కు లోని విజయ్ మగ ఏనుగుకు జంతు సంరక్షకుడిగా పని చేస్తున్నాడు.ప్రతీ రోజు మాదిరిగానే షైబాజ్ శనివారం జూపార్కులోని విధులకు హాజరయ్యాడు.మీరాలం చెరువు ఆనుకుని ఉన్న జూపార్కు బహిరంగ ప్రదేశంలో ఏనుగులు ఉన్నాయి.కాగా శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో యానిమల్ కీపర్ (జంతు సంరక్షకుడు) షైబాజ్ ఏనుగులు వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. అదే సమయంలో విజయ్ మగ ఏనుగు యానిమల్ కీపర్ షైబాజ్‌ను తొండంతో దాడి చేయటంతో గోడపై పడ్డాడు. షైబాజ్ కేకలు వేయటంతో సమీపంలో విధులు నిర్వ హిస్తున్న తోటి ఉద్యోగులు అక్కడకు చేరుకున్నారు.ఈ సంఘట నలో తీవ్ర గాయాల పాలైన యానిమల్ కీపర్ షైబాజ్‌ను చికిత్స నిమిత్తం కంచన్‌బాగ్‌లోని డిఆర్‌డిఎల్ అపోలో ఆసుపత్రికి తరలించారు.అపోలో ఆసుపత్రి చికిత్స పొందుతూ షైబాజ్ శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో మృతి చెందాడు.యానిమల్ కీపర్ షైబాజ్ మృతి పట్ల జూపార్కుకు చెందిన ఉద్యోగులు,సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.మృతి చెందిన షైబాజ్ మృత దేహాన్ని బహదూర్‌పుర పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

- భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యలను నివారించడానికి పెద్దఎత్తున ఉద్యమాలను చేపట్టబోతున్నట్లు భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్ ప్రకటించారు. ఇందులో భాగంగానే భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్స మజ్దూర్ మహాసంఘ్, ఆటో అండ్ టాక్సీ యూనియన్ రాష్ట్ర మహాసభలు 8న నగరంలోని మల్కాజిగిరిలోని ఆనంద్‌బాగ్ బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సంఘ్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు లిఃత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి టి.యాదయ్య, పెంటయ్యగౌడ్‌తో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. ఈ మహాసభల్లో పలు తీర్మాణాలు చేస్తామన్నారు. ప్రధానంగా ప్రైవేట్ రవాణా కార్మికులైన ఆటో, టాక్సీ, డీసీఎం, ట్రాలీ, కాబ్, జేసీబీ, లారీ, ట్రాక్టర్ వారు ఎదుర్కొంటున్న వారి సమస్యలను చర్చిస్తామన్నారు. ఆటో, గూడ్స్ వాహనాలు క్యాబ్, అంబులెన్స్ డ్రైవర్‌లు కార్పొరేట్ కంపెనీలు అయిన ఓలా, ఊబర్, రాపిడో, లింక్, పోర్టర్ లాంటి ఆన్‌లైన్ సర్వీసుతో రోడ్లపాలౌతున్నారని, రెడ్ అంబులెన్స్ కార్పొరేట్ కంపెనీ, అంబులెన్స్ డ్రైవర్లను బ్రతకనీయం లేదని అన్నారు. వెహికిల్ ఇన్స్యూరెన్స్ రేట్లు పెరిగాయని, డీసీఎం, లారీ డ్రైవర్లకు కుటుంబ పోషణ కంటే వాహనంను పోషించుకోవడం భారంగా మారిందని, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగాయని, పోలీసు, ఆర్టీఏ చలానులు కూడా పెరిగాయని అన్నారు. ‘డ్రైవర్‌బంధు’ పథకం ప్రవేశపెట్టి డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. మహాసభలో ట్రాన్స్‌పోర్టు ఫడరేషన్ జాతీయ నాయకులు రాజేంద్ర సోనీ, రవిశంకర్, గీత సోనీ, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు వర్మ, ప్రధాన కార్యదర్శి టి.రాంరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆటో డీసీఎం యూనియన్ ప్రధాన కార్యదర్శులు శంకర్, సమ్మయ్య, నగేష్, కిషన్, శ్రీనివాస్‌ముదిరాజ్, రంగారావు, శేఖర్, కృష్ణ, భాస్కర్, నరసింహా, ప్రభాకర్, సతీష్, ఆంజనేయులు, మల్లేష్, వజ్రలింగం, సాయులు, రాములు, మల్లేష్, తివారి, కుమార్, ఆర్.మహేష్, లింగమూర్తి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆల్లూరి రవిశంకర్

## రేపటి నుంచి పిఇసెట్ రెండోవిడత కౌన్సెలింగ్

### 12, 13 తేదీల్లో వెబ్ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన పీఈసెట్-2023 రెండో విడత కౌన్సెలింగ్‌ను రేపటి(సోమవారం) నుంచి ప్రారంభించనున్నారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 9, 10 తేదిల్లో కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 12న వెబ్ ఆప్షన్లకు అర్హత కలిగిన వారి జాబితాను ప్రకటిస్తారు. వారు ఈ నెల 12, 13 తేదిల్లో వెబ్ ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది. వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేయడానికి ఈ నెల 14న అవకాశం కల్పించారు. 17న రెండో విడత సీట్ల కేటాయింపును చేస్తారు. ఇక సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 18 నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1819 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 785 సీట్లు మొదటి విడతలో కేటాయించారు. ఈ నెల 30 నుంచి క్లాసులు ప్రారంభం అవుతాయని రమేష్‌బాబు తెలిపారు.

## కీసరలో రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**కీసర, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కీసర సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని అల్వాల్‌కి చెందిన మల్యాల తుషార (18) శామీర్‌పేట్‌లోని విశ్వవిశ్వాని కళాశాలలో బిబిఏ మొదటి సంవత్సరం చదువుతుంది. రోజు లాగానే కాలేజీ ముగిసిన తరువాత ఆమె క్లాస్‌మెంట్ ఇంద్రకంటి హరిప్రియ, స్నేహితులు భవేష్‌రావు, రూబెన్, ఫిలిప్ జాన్‌లతో కలిసి బొలెనో కారులో వీబీసీటీ బొల్లారం నుండి రాత్రి 11.40 గంటల సమయంలో లాంగ్ డ్రైవ్‌కి వెళ్లారు. ఫిలిప్ జాన్ కారు నడుపు తుండగా బొల్లారం నుండి శామీర్‌పేటకు ఆ తరువాత కీసరకు వచ్చారు. శనివారం ఉదయం 4.30 గంటలకు కీసరలోని లలిత కన్వేన్షన్ హాల్ సమీపంలో శామీర్‌పేటకి వెళుతుండగా ఫిలప్ జాన్ అతివేగం, అజాగ్రత్తగా నడపడం వలన కారు అదుపు తప్పి ప్రక్కనే ఉన్న చెట్లను వేగంగా ఢీ కొట్టగా వెనుక సీటులో కూర్చున్న తుషార,భవేష్ రావులకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు.మిగిలిన ముగ్గురు రూబెన్,ఫిలిప్,హరిప్రియ గాయలతో హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పూసల కులాన్ని ఎంబిసి, డిఎన్‌టిలో చేర్చాలి

- మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల
- టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పూసల కులాన్ని రాష్ట్రంలో ఎంబీసీలో, కేంద్రంలో డీఎన్‌టీలో చేర్చాలని మాజీ మంత్రి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఆధ్వర్యంలో పూసల గోస పేరుతో ధర్నా నిర్వహించిన ధర్నా కార్యక్రమంకు వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ ధర్నా నుద్దేసించి ఈటల రాజేందర్ మాట్లాడుతూ పూసల కులస్థులు అత్యంత వెనుకబడి ఉన్నారని, పది రూపాయల వడ్డీకి తెచ్చుకుని గాజులు కొనుక్కుని అమ్ముకుంటూ ఉంటే తాను మంత్రిగా ఉన్నప్పుడు ఏ గ్యారెంటీ లేకుండా 50వేల రూపాయల చెక్కులు ఇచ్చానని, కానీ తరువాత వాటిని నిలిపివేశారని ఆరోపించారు.

మొత్తం మీద 52 జాతులు సంచారజాతులు ఉంటే 14 కులాలకు మాత్రమే గుర్తింపు ఉందని, కులం పేరు చెప్పుకోవటానికి సిగ్గుపడే కులాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వంద ఎకరాల భూస్వామి బెంజి కారుల్లో వచ్చి రైతు బంధు తీసుకుపోతూ ఉంటే పూసలు అమ్ముకునేవారికి ఎంత ఇస్తున్నారని ప్రశ్నిం చారు. భీమా కింద రైతుకు, కల్లుగీత కార్మికులకు మత్స్యకారులకు, గొర్ల కాపరులకు ఐదు లక్షలు ఇస్తున్నారు కానీ రైతు కూలీలకు, మిగిలిన పేద వారికి ఈ బీమా వర్తింపచేయటం లేదని అన్నారు. మాకు అధికారం ఇస్తే 59 సంవత్సరాల లోపు ఎవరు చనిపోయినా ప్రతి ఒక్కరికీ ఐదు లక్షల రూపాయల స్కీం వర్తింపచేస్తామని హామీ ఇచ్చారు. పూసల వారి వృత్తిని డీఎన్‌టీలో చేర్చాలి అనే విషయంలో కేంద్రానికి నివేదించి, అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

కులంలో చిన్నవారైనా జ్ఞానంలో పెద్దవారని, మన బతుకులు మారాలంటే ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ అనునిత్యం ఊరు ఊరు తిరుగుతూ పూసలు అమ్ముకునే పూసల కులంపై అనేక దాడులు జరుగుతూ ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి జాతుల వారికి ఒక స్థిర నివాసం కల్పించి, భద్రత కల్పించాలని, విద్య కై ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. వీరిని ఎంబీసీలో, డీఎన్‌టీలో చేర్చే వరకు వారికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.

# నవంబరు-డిసెంబరు నుంచి 1000 కొత్త డీజిల్ బస్సులు



పురస్కారాలను ప్రదానంచేస్తున్న ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

### త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు.. దేశానికే మోడల్‌గా టిఎస్ఆర్టీసి
### కష్టకాలంలో కూడా ఉద్యోగులకు 9 డిఎలను మంజూరు చేశాం: ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 7, ప్రభాతవార్త:** ఆర్టీసిలో పెండింగ్‌లో ఉన్న 9 డిఏలను మంజూరు చేసిందని, బకాయిల విషయంలో ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ.సజ్జన్నార్ అన్నారు. ఇవ్వాల్సిన ఏరియర్స్, సీసీఎస్ నిధులు, బాండ్లకు సంబంధించి ప్రతి రూపాయికూడా చెల్లిస్తామన్నారు. బకాయిల చెల్లింపు విషయంలో ప్రణాళికను సంస్థను రూపొందించిందన్నారు. వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు మరింతగా చేరువై దేశానికే టిఎస్ఆర్టీసి మోడల్‌గా నిలిచిందని అన్నారు. నవంబరు-డిసెంబరు నుంచి 1000 కొత్త డీజిల్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. రాబోయే కాలంలో హైదరాబాద్ నగరంలో పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని ప్లాన్ చేసినట్లు వివరించారు. ప్రయాణికుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషి, అధికారుల ప్రణాళిక వల్ల సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో శ్రావణమాసం, రాఖీపౌర్ణమి ఛాలెంజ్‌లతో పాటు జోనల్ స్థాయి ఉత్తమ ఉద్యోగులు, ఎక్స్‌ట్రా మైల్ అవార్డుల ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా వీసీ.సజ్జన్నార్ హాజరై ఈ అవార్డులను అందించి గౌరవించారు. గత రెండేళ్ళలో సంస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, క్లిష్టపరిస్థిలులను అధిగమించి మంచి ఫలితాలను సాధించామని, ఈప్రస్థానంలో సిబ్బంది కృషి ఎనలేనిదని,సంస్థ విసిరిన ప్రతి ఛాలెంజ్‌ను సిబ్బంది విజయవంతం చేశారని అన్నారు. రాఖీపౌర్ణమికి రికార్డుస్థాయిలో ఒక్కరోజులో రూ.22.65కోట్ల రాబడి రావడం విశేషమని, ఉమ్మడి ఏపిలోనూ ఇంతమొత్తంలో ఆదాయం ఎన్నడూ రాలేదని అన్నారు. రాబోయే 100రోజులు సంస్థకు ఎంతో కీలకమని, దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతితో పాటు శుభముహూర్తాలు కూడా ఎక్కువగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో 100 రోజుల గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌ను నిర్వహించాలని నిర్ణయించిందని, ఈ నెల 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 22 వరకు ఈ కార్యక్రమం అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తమ్, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, సిఎంఈ రఘునాథరావు, సిఎఫ్ఎం విజయ పుష్ప, సీసీఓఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, సీటీఎం(కమర్షియల్) సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. రాఖీపౌర్ణమి ఛాలెంజ్‌లో మొదటి, రెండవ, మూడవ బహుమతులను వరంగల్(రూ.లక్ష), రీజియన్ నల్లగొండ(రూ.75వేలు), రీజియన్ కరీంనగర్(రూ.50వేలు), శ్రావణమాసం ఛాలెంజ్‌లో మొదటి, రెండవ, మూడవ బహుమతులను మొదటి, రెండవ, మూడవ బహుమతులను వరంగల్(రూ.లక్ష), రీజియన్ నల్లగొండ (రూ.75వేలు), రీజియన్ అదిలాబాద్(రూ.50వేలు) గెలుచుకున్నారు.



సిక్కింలో భారీ వరదలకు నీటమునిగిన వాహనాలు

# రూ.60 కోట్ల నిధులతో ఎరుకల సాధికారత పథకం

## తెలంగాణలో మరో కొత్త పథకం,అమలుకు కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు7:** తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలోని ఎరుకల సామాజిక వర్గం కోసం రూ.60 కోట్ల నిధులతో ఎరుకల సాధికారత పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ట్రైకార్ ద్వారా అమలు చేస్తూ... పందుల పెంపకం సొసైటీలకు ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పందుల పెంపకం, స్లాటర్ హౌస్, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు,రవాణా, పార్క్ రిటైల్ మార్కెట్ల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సాయంచేయనుంది. యూనిట్‌కు గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు 50శాతం రాయితీ అందించనుంది. అందులో 40శాతం బ్యాంకు రుణం.10శాతం లబ్దిదారుల భాగస్వామ్యం ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు మంజూరు కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పథకం అమలు కోసం ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజల సంక్షేమానికి సిఎం కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సరికొత్త పథకాలను అమలు చేస్తున్నది. ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా, కుటుంబానికి భరోసాగా ఆర్థికపరమైన పథకాలను తీసుకువస్తున్నది. రైతుల సంక్షేం కోసం రైతు బంధు,దళితుల సంక్షేమం కోసం దళితబంధు,బీసీ కులవృత్తుల కోసం బీసీ బంధును అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఎరుకల సంక్షేమం కోసం కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. పందుల పెంపకం సొసైటీలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పందుల పెంపకం, స్లాటర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలకు, రవాణా,ఫోర్క్ రైటైల్ మార్కెట్ల ఏర్పాటు కోసం ఆర్థిక సాయం చేయనున్నది. పథకం మంజూరు కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ పనిచేయనుంది.

## దసరా సెలవులు

≫ కుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శని వారం జారీచేశారు. అయితే గతంలో ప్రకటించి నట్టుగా అక్టోబర్ 24నుకూడా దసరా మరుసటి రోజునుకూడా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొంది. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టీ నంబర్ 1404ను శనివారం ప్రభుత్వం జారీ చేసింది.

## పేలుడు

≫ పేలుడు సంభవించిన సమయంలో బాణ సంచా తయారీ కేంద్రంలో 30 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతు న్నారు. ఇక,పేలుడు సమాచారం అందు కున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆపే ప్రయత్నం చేస్తున్నారు.

# కెసిఆర్ సెంచరీ

≫ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మంచిర్యాల జిల్లాను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చుకుందని అన్నారు. మంచిర్యాల జిల్లాలో 500 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని, 600 పడకల ఆసుపత్రి నిర్మిం చడం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఆడపడుచుల ఇబ్బందులను పరిష్కరిస్తూ ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని, పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పెండ్లి కానుకగా 1 లక్ష రూపాయలను అందించడంజరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల 70 మంది ఆడపడుచుల పెళ్లిళ్లకు 11 వేల కోట్ల రూపాయలు అందించడం జరిగిందని అన్నారు. మహిళా సంక్షేమం దిశగా కెసిఆర్ కిట్, అమ్మ ఒడి వాహనం, ఆరోగ్యలక్ష్మి, న్యూట్రిషన్ కిట్ కార్యక్రమాలు అమలు చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వంలో గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా ప్రసవాలు చేసి కెసిఆర్ కిట్లు అందించి అమ్మ ఒడి వాహనం ద్వారా ఇంటి వద్దకు చేర్చడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు సమయానికి 200 రూపాయలు ఉన్న పెన్షన్ 2 వేల రూపాయలకు పెంచి ఇస్తున్నామని, రైతు బంధు పథకం ద్వారా ఎకరానికి 5 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ విప్, చెన్నూరు శాసన సభ్యులు బాల్క సుమన్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ రెమా రాజేశ్వరి, డిసిపి సుధీర్ రామ్ నాథ్ కేకన్, శాసన మండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసన సభ్యులు నడిపెల్లి దయాకర్‌రావు, దుర్గం చిన్నయ్యలతో పాటు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారీ వరాలతో మేనిఫెస్టో!

≫ అన్ని రాజకీయ పార్టీల కంటే ముందుగానే 115 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ప్రచార హోరు కోసం బలమైన పొలిటికల్ మేనిఫెస్టోను కూడా కెసిఆర్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రైతులపై మరోసారి వరాల జల్లు కురిపించబోతున్నట్లుగా పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. రైతులకు నెలవారి ఫించన్లు ఇచ్చే అంశంపై 16న వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభలో కెసిఆర్ కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే ఆసరా పెంపు,నిరుద్యోగభృతిని ఎలా ఇవ్వబోతున్నామన్న అంశంపై కెసిఆర్ మరింత స్పష్టత ఇవ్వనున్నారు. ప్రస్తుత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొంత ఆలస్యమవుతున్న నేపథ్యంలో నిరుద్యోగ భృతిపై కెసిఆర్ గట్టిగా ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తోంది. అలాగే పట్టణ వాసులకు ఆస్తిపన్ను చెల్లింపుల్లో భారీ ఊరట ఇచ్చే విధంగా కెసిఆర్ నిర్ణయాలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలపై బిఆర్ఎస్ ఫుల్ ఫోకస్ సాధించింది. ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అస్వస్థత నుంచి కోలుకుంటున్న అధినేత,సిఎం కెసిఆర్ సమీక్షలకు దిగినట్లు సమాచారం. ఈ క్రమంలో ఎన్నికల కోసం ఎమ్మెల్యే అభ్యర్థుల గ్రౌండ్‌వర్క్‌పై అధినేత కెసిఆర్ ఆరా తీసి మరీ మందలించినట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యే అభ్యర్థుల్లో కొందరిపై సిఎం కెసిఆర్ గుర్రుగా ఉన్నారు. టిక్కెట్లు దక్కాక చాలా మంది హైదరాబాద్‌కు తరచూ వస్తూ పోతుండటంపై ఆయన మండిపడినట్లు తెలుస్తోంది. పనితీరు మారని అభ్యర్థులకు ఆయన వార్నింగ్ సైతం ఇచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో జిల్లా అభ్యర్థులు ఎవరూ ఉండకూడదని... ఎవరి నియోజకవర్గాలకు వాళ్లు వెళ్లి క్షేత్రస్థాయిలో తిరగాలని ఆయన గట్టిగానే చెప్పినట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఎన్నికల నేపథ్యంలో మరింత బలంగా పనిచేయాలని వాళ్లకు ఆయన సూచించినట్లు సమాచారం. మరోవైపు ఇప్పటికే అభ్యర్థుల జాబితా ప్రకటించిన మరోనాలుగు నియోజకవర్గాలకు మాత్రమే అభ్యర్థుల ఖరారు పెండింగ్‌లోఉంచింది. ఈ నేపథ్యంలో ఇవాళో.. రేపో అభ్యర్థుల ప్రకటన వెలువడుతుందని తెలుస్తోంది.జనగామ్‌కు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్‌కు సునీత లక్ష్మారెడ్డి అభ్యర్థిత్వాలు దాదాపు నిర్ణయమైనట్లేనని చెబుతున్నారు. గోషామహల్‌తో మరో నియోజకవర్గంలో అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది.



ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని పట్టణాలపై శనివారం దాడులు జరిపిన మిలిటెంట్లు

# యుద్ధ మేఘాలు

≫ చొరబాటు చేసిన ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని భద్రతా దళాలను ఆదేశించాను. అదే సమయంలో శత్రులపై కాల్పులు జరిపి వారిని తరిమి కొట్టాలని ఆదేశాలు జారీ చేశా. శత్రువులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అని దేశ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో నెతన్యాహూ హమాస్‌ను హెచ్చరించారు. ఈ యుద్ధంలో తప్పకుండా తామే గెలుస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

**బందీలుగా ఇజ్రాయెల్ సైనికులు..**

ఇదిలా ఉండగా.. హమాస్ మిలిటెంట్ల దాడుల్లో కనీసం 22 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఇజ్రాయెల్ ఎమర్జెన్సీ అధికారిక వర్గాలు వెల్లడించాయి. మరో 550 మంది వరకు గాయపడినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ వ్యాప్తంగా మొత్తం 14 ప్రాంతాల్లో ఉగ్రవాదులు చొచ్చుకువచ్చినట్లు సమాచారం. కొంతమంది సైనికులు, పౌరులను హమాస్ మిలిటెంట్లు బందీలుగా తీసుకుని వారిని గాజాకు తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. హమాస్ దాడికి ఇజ్రాయెల్ సమర్థంగా ఎదుర్కొంటోంది. గాజాలోని ఈ మిలిటెంట్ల స్థావరాలపై వైమానిక దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పై గాజా రాకెట్లతో దాడికి తెగబడడంపై ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడుల క్రమంలో ఆయన ఓ విడియోను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. తాము యుద్ధంలో ఉన్నామని, ఈ వార్‌లో తాము తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హమాస్ రాకెట్లతో దాడికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఆకస్మిక దాడి ప్రారంభించిందని అన్నారు. ఇజ్రాయెల్, గాజాల మధ్య కొన్నాళ్లుగా స్తబ్ధుగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా భగ్గుమన్నది. ఇజ్రాయెల్‌పై కేవలం 20 నిమిషాల సమయంలో శనివారం గాజా 5 వేల రాకెట్లను ప్రయోగించింది. గాజాస్ట్రిప్‌లో ఉన్న పాలస్తీనా మిలిటెంట్లు శనివారం ఉదయాన్నే ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం కురిపించారు. జెరుసలెంతోపాటు దేశంలోని పలు కీలక ప్రాంతాల్లో ప్రభుత్వం అత్యంత అప్రమత్తత ప్రకటించింది. రాకెట్ల ప్రయోగంతో చాలాచోట్ల ఆస్తి నష్టం జరిగింది. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు రావొద్దని సైన్యం హెచ్చరించింది. కొందరు చొరబాటుదారులు ప్యారచూట్ల సహాయంతో ఆ దేశంలో అక్రమంగా ప్రవేశించారు.

**సైనికచర్య మొదలు పెట్టాం..**

ఇజ్రాయెల్‌పై మిలిటరీ ఆపరేషన్ మొదలుపెట్టామని హమాస్ మిలిటరీ వింగ్ హెడ్ మహమ్మద్ డేఫ్ వెల్లడించారు. ఆపరేషన్ ఆల్ అక్సా స్ట్రామ్ మొదలయ్యిందని.. ఇప్పటివరకు ప్రత్యర్థిపై 5వేలకు పైగా రాకెట్లను ప్రయోగించినట్లు ఆయన ప్రకటించారు. అయితే ఇజ్రాయెల్ సైన్యం ప్రతిదాడులు చేస్తోంది. గాజా స్ట్రిప్‌లోని హమాస్ స్థావరాలపై ఈ దాడులు జరిపింది. ప్రత్యర్థుల రాకెట్లు కూల్చేసేందుకు యాంటీ రాకెట్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేసింది. ఇరుదేశాల మధ్య తీవ్రత ఎక్కువగా ఉండటంతతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఇరుదేశాలమధ్య యుద్ధ వాతావరణ నెలకొంది. చాలామంది పాలస్తీనియన్లు ఇప్పటికీ తూర్పు జెరూసెలం, గాజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. గాజా ప్రాంతం 'హమాస్' పాలనలో ఉంది. ఈ సంస్థ ఎన్నోసార్లు ఇజ్రాయెల్‌తో పోరాడింది. దీంతో.. హమాస్‌కు ఆయుధాలు చేరకుండా ఇజ్రాయెల్, ఈజిప్ట్ దేశాలు గాజా సరిహద్దుల్లో కాపలా కాస్తున్నాయి. అయితే.. ఇజ్రాయెల్ చేపడుతున్న చర్యలు, ఆంక్షల వల్ల తాము కష్టాలపాలవుతున్నామని గాజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాల్లో ఉన్న పాలస్తీనీయన్లు ఆరోపిస్తున్నారు. కానీ.. ఇజ్రాయెల్ ఈ ఆరోపణల్ని తోసిపుచ్చింది. పాలస్తీనియన్లు సృష్టిస్తున్న హింస నుంచి తమను తాము రక్షించుకోవడం కోసమే తాయు ప్రతిఘటిస్తున్నామని తెలిపింది.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:07/10/23

| DAY - SINGAM SERIES Dr No:207 | DAY - KUIL SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.100000/- 629407 | 1st Prize Rs.100000/- 874274 |
| 2nd Prize Rs.7000/- 50246 | 2nd Prize Rs.7000/- 36607 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09310 18182 21710 33580 33827 | 13603 17615 31960 42606 47070 |
| 45144 48809 59058 68054 68477 | 47383 52607 58710 76165 96143 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0175 1076 1966 2560 5254 5948 7061 | 0217 1194 2036 3938 6746 8446 8494 |
| 7704 8309 9328 | 8941 9024 9616 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3569 3841 4098 4298 5212 7803 7940 | 2171 2266 2748 5162 5699 5799 7846 |
| 8876 8908 9707 | 8567 8755 9723 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1136 2192 3320 6127 7337 8898 | 0148 1848 4102 5471 6413 7805 9378 |
| 0154 1216 2283 3364 6177 7377 9223 | 0245 1881 4272 5648 6462 8018 9456 |
| 0251 1488 2301 3455 6210 7439 9298 | 0318 1902 4426 5679 6529 8068 9514 |
| 0317 1521 2332 3541 6252 7445 9512 | 0366 1953 4501 5688 6532 8143 9657 |
| 0349 1574 2534 3784 6403 7709 9528 | 0386 2059 4535 5847 6545 8450 9765 |
| 0476 1627 2570 3927 6474 8192 9554 | 0493 2090 4629 5945 6802 8452 9784 |
| 0532 1687 2581 4284 6544 8207 9607 | 0523 2199 4898 5963 6918 8721 9786 |
| 0576 1737 2627 4655 6576 8231 9703 | 0672 2236 4927 6044 6928 8806 9865 |
| 0639 1739 2643 5090 6924 8311 9736 | 0891 2446 5036 6158 6999 8832 9910 |
| 0702 1815 2821 5111 6937 8416 9915 | 0922 3488 5046 6180 7089 8988 9935 |
| 0796 1841 2875 5310 6978 8490 | 1085 3748 5119 6201 7154 9059 |
| 0818 2027 2887 5347 7001 8513 | 1095 3776 5149 6237 7155 9272 |
| 0858 2135 3062 5680 7144 8671 | 1152 3911 5207 6325 7283 9326 |
| 0870 2168 3124 5877 7227 8836 | 1306 3955 5271 6328 7520 9328 |
| 1037 2187 3186 6050 7309 8841 | 1414 4096 5347 6406 7644 9374 |

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:07/10/23

| DAY - ROSA SERIES Dr No:207 | DAY - DEAR SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.100000/- 112173 | 1st Prize Rs.100000/- 247592 |
| 2nd Prize Rs.7000/- 31931 | 2nd Prize Rs.7000/- 87440 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 29640 35121 39153 43844 47207 | 03359 04115 04350 14221 22798 |
| 50053 68639 72599 85801 91456 | 26060 32987 45398 47676 51595 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0155 1444 3695 5297 5804 6069 6477 | 1356 2240 2944 4263 6517 7159 7372 |
| 7987 8056 8291 | 7953 8362 9836 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0834 1603 5751 6537 6573 7353 8183 | 0502 0613 1530 3343 4585 5057 5399 |
| 8397 9036 9316 | 6960 8166 9811 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1443 3057 5078 7084 8351 9361 | 0010 1184 2813 4436 5919 7563 9163 |
| 0205 1453 3464 5098 7130 8442 9524 | 0035 1188 2829 4584 5992 7601 9200 |
| 0480 1800 3703 5345 7204 8535 9588 | 0184 1330 2919 4617 6028 7697 9278 |
| 0535 1896 3843 5404 7389 8564 9728 | 0259 1608 2947 4636 6073 7868 9501 |
| 0536 1934 3853 5488 7519 8721 9770 | 0303 1665 2983 4800 6111 7874 9539 |
| 0616 2155 3979 5741 7556 8745 9806 | 0406 1989 3062 4869 6229 7933 9541 |
| 0637 2192 4104 5762 7658 8748 9824 | 0443 2128 3273 4870 6294 8035 9613 |
| 0675 2286 4141 6136 7722 8804 9902 | 0475 2195 3291 5056 6326 8098 9793 |
| 0814 2393 4181 6272 7792 8822 9967 | 0590 2200 3717 5157 6651 8158 9980 |
| 0862 2562 4189 6294 7826 8918 9999 | 0627 2225 3787 5268 6653 8230 9986 |
| 0957 2702 4219 6365 7847 9086 | 0791 2320 3933 5303 6751 8320 |
| 1117 2756 4331 6755 7916 9123 | 0812 2369 4036 5576 6921 8325 |
| 1121 2767 4358 6846 7932 9197 | 0841 2427 4104 5598 7032 8975 |
| 1140 2912 4615 6947 8038 9236 | 0973 2428 4376 5621 7314 9070 |
| 1439 3024 4809 7038 8096 9256 | 0985 2772 4382 5665 7450 9105 |

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:07/10/23

| DAY - THANGAM SERIES Dr No:207 | DAY - VAIRAM SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.100000/- 989219 | 1st Prize Rs.50000/- 351761 |
| 2nd Prize Rs.7000/- 03151 | 2nd Prize Rs.7000/- 44915 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18390 21609 44849 55685 75062 | 27850 28547 59434 69278 75577 |
| 77148 88329 92070 92251 99123 | 76863 78539 91833 92225 95961 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0745 0793 1480 4551 6239 6256 8070 | 1304 3937 4026 4046 5199 5932 6084 |
| 8154 9392 9519 | 7461 8126 9697 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0775 2089 3880 4542 4568 5269 7729 | 0090 1871 2726 5270 5369 6818 6886 |
| 8015 8981 9265 | 6908 7024 9383 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0135 1897 3264 4420 5969 7499 8531 | 0082 1850 3326 4712 5981 7738 8978 |
| 0141 2084 3271 4607 6206 7515 8742 | 0111 2006 3501 4807 5994 7741 9215 |
| 0226 2249 3298 4612 6248 7541 9200 | 0348 2041 3585 4890 6063 7873 9285 |
| 0394 2420 3341 4721 6338 7646 9301 | 0479 2139 3673 5100 6357 8056 9435 |
| 0522 2446 3343 4763 6408 7707 9381 | 0500 2215 3679 5122 6570 8068 9626 |
| 0683 2470 3544 5454 6568 7844 9396 | 0623 2297 3739 5193 6632 8267 9658 |
| 0879 2518 3732 5473 6863 7880 9697 | 0712 2479 3763 5297 6652 8331 9711 |
| 0914 2572 3762 5557 7011 7921 9892 | 0733 2610 4225 5307 6691 8359 9754 |
| 1311 2889 3826 5695 7066 7927 9931 | 0818 2625 4243 5311 6726 8444 9826 |
| 1340 2899 3875 5769 7092 8055 9971 | 0917 2657 4251 5424 6842 8451 9971 |
| 1404 2904 3995 5796 7144 8104 | 1177 2741 4289 5459 6882 8581 |
| 1519 3122 4013 5810 7193 8147 | 1222 2938 4388 5545 6970 8618 |
| 1534 3138 4054 5844 7274 8238 | 1242 3013 4402 5631 6978 8770 |
| 1722 3142 4219 5945 7378 8401 | 1243 3104 4484 5936 7360 8775 |
| 1832 3174 4266 5968 7489 8488 | 1361 3229 4588 5980 7383 8868 |

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:07/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:207 | DAY - MANI SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.50000/- 134802 | 1st Prize Rs.50000/- 984963 |
| 2nd Prize Rs.7000/- 35355 | 2nd Prize Rs.7000/- 50204 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01309 11309 14958 20227 20786 | 27410 38201 40524 62766 64315 |
| 22143 30945 45882 77306 90563 | 68285 70235 78447 82239 98449 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1173 2300 2973 3319 4188 4400 4420 | 0151 0383 0713 1712 4161 5357 7274 |
| 6781 8597 8612 | 7667 7995 9532 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0075 1390 2191 4404 6252 6747 7189 | 0317 0822 1153 1230 3402 3893 4409 |
| 7600 7631 9150 | 5688 6956 8181 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0172 1784 3368 4848 6718 7851 9187 | 0101 0951 2389 3677 5777 7082 8722 |
| 0191 1953 3466 5065 6879 7871 9188 | 0172 1079 2435 3882 5844 7166 8767 |
| 0241 2047 3467 5105 7032 7911 9232 | 0267 1201 2520 3916 5851 7336 8781 |
| 0393 2082 3491 5195 7069 7965 9393 | 0269 1255 2604 3938 6020 7607 8842 |
| 0457 2175 3660 5766 7092 8038 9394 | 0283 1347 2738 4070 6033 7701 8851 |
| 0839 2335 3768 5861 7169 8060 9427 | 0322 1429 2834 4108 6171 7705 9017 |
| 0876 2336 3961 5922 7173 8084 9525 | 0333 1752 2856 4115 6225 7734 9218 |
| 1216 2367 4018 5980 7314 8087 9625 | 0521 1763 2886 4516 6273 7828 9520 |
| 1218 2698 4079 6032 7325 8196 9773 | 0562 1818 2924 4554 6339 7912 9589 |
| 1452 2793 4131 6084 7387 8199 9957 | 0567 1866 3066 4562 6444 7946 9635 |
| 1474 2855 4542 6124 7440 8201 | 0584 1910 3077 4779 6482 8115 |
| 1483 2864 4548 6317 7491 8771 | 0676 1980 3081 5086 6507 8126 |
| 1530 2906 4644 6392 7611 8881 | 0704 2034 3087 5355 6708 8532 |
| 1575 3021 4772 6516 7730 8911 | 0907 2186 3138 5518 6924 8637 |
| 1684 3297 4811 6611 7765 9179 | 0947 2345 3415 5564 7003 8661 |

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:07/10/23

| DAY - KUMARAN SERIES Dr No:207 | DAY - VISHNU SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.50000/- 726100 | 1st Prize Rs.50000/- 235106 |
| 2nd Prize Rs.7000/- 47716 | 2nd Prize Rs.7000/- 65313 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02513 07474 14340 18990 25508 | 02436 03243 05823 19140 59443 |
| 41397 45161 54273 63085 81327 | 65501 65841 70236 72658 92184 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2222 2974 3966 4537 6617 6824 7878 | 1559 1632 2970 3011 4370 4963 8667 |
| 8689 8757 9643 | 8742 8985 9816 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1818 2486 5861 7727 8397 8582 8790 | 1540 2807 3400 4192 4813 6074 6973 |
| 9351 9424 9901 | 8409 9470 9471 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1404 3355 4854 6174 7882 9032 | 0069 1628 3196 4493 6019 7760 9138 |
| 0124 1520 3376 4896 6266 7927 9110 | 0079 1681 3222 4505 6171 7953 9343 |
| 0184 1743 3546 4905 6404 7972 9365 | 0113 1723 3349 4564 6218 8090 9462 |
| 0367 1779 3586 5013 6405 7996 9495 | 0178 1781 3493 4647 6404 8130 9482 |
| 0386 1893 3881 5113 6465 8033 9502 | 0211 1909 3608 4731 6533 8155 9665 |
| 0474 2007 3895 5148 6560 8154 9519 | 0220 2019 3658 4770 6562 8221 9749 |
| 0501 2204 4145 5240 6804 8253 9586 | 0390 2045 3663 4925 6655 8234 9750 |
| 0624 2482 4247 5444 6883 8324 9762 | 0450 2140 3824 5070 6734 8262 9808 |
| 0705 2495 4249 5486 7057 8337 9823 | 0466 2198 3971 5087 6808 8295 9942 |
| 0799 2728 4345 5494 7141 8498 9960 | 0523 2332 4158 5154 6921 8697 9952 |
| 0806 2817 4371 5687 7159 8563 | 0820 2455 4227 5337 7157 8867 |
| 0904 3153 4512 5705 7188 8652 | 0862 2857 4229 5365 7181 8968 |
| 0928 3161 4664 5942 7310 8665 | 0915 2887 4241 5591 7288 9003 |
| 1068 3191 4691 5981 7650 8673 | 1031 2927 4276 5850 7364 9108 |
| 1345 3214 4745 6051 7657 8795 | 1345 2958 4379 5960 7695 9113 |

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:07/10/23

| SWARNALAXMI SERIES Dr No:207 | DAY - LION SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241808 | 1st Prize Rs.50000/- 237578 |
| 2nd Prize Rs.7000/- 63237 | 2nd Prize Rs.7000/- 72106 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17340 28731 39251 41163 52524 | 26333 37317 48309 48680 59750 |
| 63923 74738 85299 96407 96625 | 61363 72758 83115 83530 94344 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1199 2375 3310 5979 6823 7200 7319 | 0790 0846 1024 3093 6127 7124 7693 |
| 8295 9095 9197 | 7813 7940 8125 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0304 0593 4093 4518 5782 6573 6726 | 0361 0745 0767 1019 1593 4040 8011 |
| 7040 7069 9946 | 8642 9169 9962 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0203 2188 3340 4444 5383 7132 8732 | 0116 1265 2524 3767 4950 6715 8952 |
| 0238 2201 3417 4472 5407 7170 8825 | 0274 1368 2610 3893 5006 7026 8957 |
| 0358 2456 3434 4549 5861 7222 8990 | 0306 1396 2612 3916 5146 7094 9007 |
| 0403 2469 3453 4567 5862 7379 8992 | 0309 1506 2768 3963 5321 7238 9112 |
| 0595 2480 3473 4766 5932 7493 9198 | 0313 1537 2899 3980 5323 7281 9301 |
| 0663 2520 3507 4782 6058 7513 9317 | 0316 1645 2990 4043 5450 7398 9458 |
| 0868 2569 3578 4806 6095 7713 9540 | 0333 1769 3073 4097 5556 7579 9626 |
| 1338 2747 3837 4920 6251 7929 9621 | 0339 1897 3098 4231 5727 7615 9682 |
| 1505 2752 3956 4989 6315 7939 9736 | 0374 1910 3238 4249 5971 7624 9683 |
| 1554 3108 3983 5088 6426 7993 9761 | 0430 2136 3355 4282 6026 7917 9847 |
| 1560 3179 4001 5107 6584 8027 | 0479 2142 3567 4291 6354 7966 |
| 1802 3238 4022 5184 6682 8137 | 0692 2181 3583 4362 6421 8067 |
| 1913 3257 4054 5280 6836 8143 | 0749 2424 3657 4456 6422 8376 |
| 1976 3320 4335 5369 6898 8199 | 1025 2433 3682 4933 6514 8617 |
| 2129 3321 4358 5376 7039 8275 | 1218 2434 3741 4934 6701 8838 |

# ఇడి నోటీసులు

≫ తరువాత నవదీప్ నార్కోటిక్ అధికారుల ఎదుట హాజరై విచారణకు సహకరించాడు. ఈ సందర్భంగా నవదీప్‌ను నార్కోటిక్ పోలీసులు ఏడు గంటల పాటు విచారించగా అనేక అంశాలు వెలుగు చూశాయి. విచారణ సందర్భంగా నవదీప్ సెల్‌ఫోన్‌ను అధికారులు జప్తు చేయగా అందులో ఎలాంటి సమాచారం లేకపోవడంతో దానిని ఫోరెన్సిక్ లాబ్‌కు పంపారు. దీని తరువాత అవసరం అయితే మరోసారి విచారణకు పిలుస్తామని నవదీప్‌కు నార్కోటిక్ విభాగం అధికారులు తెలిపారు. అయితే అనూహ్యంగా ఇడి అధికారులు రంగంలో దిగి నవదీప్‌కు తాఖీదులు ఇచ్చి ఈ నెల 10వ తేదీన విచారణకు రమ్మని ఆదేశించారు. నార్కోటిక్ విభాగం నమోదు చేసిన కేసు ఆధారంగా నవదీప్‌ను ఈడీ అధికారులు విచారణకు పిలిచారు.

# జిఎస్‌టి 5%కి తగ్గింపు

≫ తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అలాగే డిస్టిల్డ్ ఆల్కాహాల్‌ను పరోక్ష పన్నును మినహాయించారు. పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించే ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కాహాల్‌పై మాత్రం జీఎస్టీ యధావిధిగా కొనసాగుతుంది. చెరుకు రైతులకు త్వరితగతిన బకాయిలు చెల్లించడానికి వీలుగా మొలాసిస్‌పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించేసింది. భారతీయ రైల్వేస్ సరఫరా చేసే వస్తుసేవలపైనా పన్ను విధించాలని ప్రతిపాదించింది. వాటర్‌సప్లయ్, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ కన్జర్వెన్సీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ తదితర సర్వీసులపై పన్ను మినహాయించారు. జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ అధ్యక్షుడి పదవీకాలం 67 నుంచి 70 ఏళ్లకు, ట్రిబ్యునల్ సభ్యుల పదవీకాలం 65 ఏళ్ల నుంచి 67 ఏళ్లకు పెంచుతూ కౌన్సిల్ తీర్మానించింది. కంపెనీల డైరెక్టర్లు అందించే కార్పొరేట్ గ్యారంటీపైనా జీఎస్టీ మినహాయించారు.

# ముగిసిన ఎపి సిఎం జగన్ ఢిల్లీ పర్యటన

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటన ముగిసింది. శనివారం మధ్యాహ్నానికి ఆయన ఢిల్లీ నుంచి విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికిఇ చేరుకున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు. ఈ నెల 5వ తేది గురువారం ఆయన ఢిల్లీ వెళ్ళారు. తన పర్యటనలో భాగంగా ఆయన తొలిరోజున ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రావాల్సిన రావాల్సిన రీఎంబర్‌మెంట్ ఫండ్స్‌తో సహా వివిధ సంక్షేమాభివృద్ధి పథకాలకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్ ఆమెను కోరారు. కేంద్ర విద్యుత్తు శాఖా మంత్రి ఆర్కేసింగ్‌తోను ఆయన బేటీ అయ్యారు. తెలంగాణా నుంచి రావాల్సిన విద్యుత్తు బకాయిల గురించి ఆయనకు వివరించారు.

శుక్రవారం హోంశాఖ ఆధ్వర్యంలో జరిగిన వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో సీఎం జగన్ పాల్గొన్నారు. రాత్రి కేంద్ర మంత్రి అమిత్‌షాతో ఆయన బేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు,తాజా రాజకీయ పరిస్థితులు,ఇతరంశాలపై వారిద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

# ఇసుక తవ్వకాలలకు ఎపి ప్రభుత్వం టెండర్లు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై అక్రమాలు జరిగాయంటూ పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇసుక తవ్వకాలకు సంబంధించి జెపి వె ంచర్స్ సంస్థ గడువు ముగిసిన నేపథ్యంలో కొత్త ఏజెన్సి ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్‌టిసి లిమిటెడ్ టెండర్లు ఆహ్వానిస్తూ శనివారం నోటిఫిటికేషన్ వెలువడింది. రాష్ట్రాన్ని ఇసుక తవ్వకాల కోసం 3 ప్రాంతాలుగా విభజించి 3 ప్రాంతాలను టెండర్లు పిలిచింది.

# మండుటెండలు

≫ రామగుండంలో గరిష్టంగా 33.6 డిగ్రీలు కాగా కనిష్టంగా 22.8 డిగ్రీల ఉష్ణోగ్రతు రికార్డయ్యాయి.

**తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్**

తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. గత పది రోజులుగా విద్యుత్‌కు డిమాండ్ క్రమంగా పెరుగుతూ వస్తోంది. అత్యధికంగా ఈ నెల 6వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 14560 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరిగినట్లు రికార్డయింది. సెప్టెంబరు 25వ తేదీన 11753 మెగావాట్ల విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. గత నెల 26వ తేదీన 12765 మెగావాట్లు, 27న 13357 మెగావాట్లు, 28న 13753 మెగావాట్లు, 29వ తేదీన 13314 మెగావాట్లు, 30వ తేదీన 12367 మెగావాట్లు, ఈ నెల 1వ తేదీన 12540 మెగావాట్లు, 2న 11861 మెగావాట్లు, 3న 12590 మెగావాట్లు, 4వ తేదీన 13669 మెగావాట్లు, 5వ తేదీన 14351 మెగావాట్లకు విద్యుత్ వినియోగం చేరింది. ఈ విధంగా పెరుగుతూ వస్తూ ఈ నెల 6వ తేదీ నాటికి 14560 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం రికార్డయింది.

## వారం - వర్జ్యం

తేది : 8-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
నవమి ఉ.10.13, పుష్యమి రా.2.45,
వ.ఉ.8.52-10.40,
దు.సా.4.15-5.03
శుభసమయం లేదు, హస్త కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కొత్త వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. విదేశీ వస్తువులు ఆకర్షిస్తాయి.

**వృషభం:** గతంలో తీసుకున్న నిర్ణయాలు నేడు అమలు చేస్తారు. మనశ్శాంతిని కలిగి ఉంటారు.

**మిథునం:** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**కర్కాటకం:** ముఖ్యమైన వస్తువులు సరియైన సమయంలో కనబడక కలవరపడతారు.

**సింహం:** సహోదర వర్గంతో ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**కన్య:** బ్యాంక్ లోన్లు మంజూరవుతాయి. గ్రంథపఠనం పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**తుల:** మీపై వ్యతిరేక ప్రచారం చేస్తున్న వారితో ముఖాముఖి చర్చలు సాగిస్తారు.

**వృశ్చికం:** తొందరపాటు మాటలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించండి.

**ధనుస్సు:** శుభకార్యాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి.

**మకరం:** ఉన్నతాధికారుల మెప్పును పొందుతారు. బిల్స్ క్లైమ్స్ మంజూరవుతాయి.

**కుంభం:** మీకు శ్రేయస్సును చేకూర్చే ఒకానొక శుభవార్తను వింటారు.

**మీనం:** జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు. ఉద్యోగ పరంగా మీ స్థానాన్ని సుస్థిరపరచుకో గలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇక మహిళా లోకానికి మంచి రోజులు

### లండన్‌లో బ్రిడ్జ్ ఇండియా సమావేశంలో కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** భారత దేశంలో మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చిన నేపథ్యంలో భవిష్యత్తులో మహిళలకు మంచి రోజులు వస్తాయని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. చట్టసభల్లోకి మరింత మంది మహిళలు ప్రవేశించడానికి మార్గం చూపే విప్లవాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును భారత్ ఆమోదించిందని తెలిపారు. ప్రస్తుతం భారత పార్లమెంట్‌లో 78మంది మహిళా ఎంపీలుగా ఉన్నారని, మహిళా రిజర్వేషన్‌తో ఆ సంఖ్య 181కు చేరుతుందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురావడంలో 1996 దేవేగౌడ ప్రభుత్వం, 2010లో సోనియాగాంధీ, 2023లో ప్రధాని నరేంద్రమోడీ కీలకంగా వ్యవహరించారని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. లండన్‌లోని పబ్లిక్ పాలసీకి సంబంధించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బ్రిడ్జ్ ఇండియా మహిళా రిజర్వేషన్లు-ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. దేశ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను సాధించడంలో కీలక పాత్ర పోషించిన కల్వకుంట్ల కవితకు లండన్‌లో ప్రశంసలు వెల్లువెత్తాయి.

**గన్‌మేన్‌పై హోంమంత్రి చేయిచేసుకున్న ఘటన దురదృష్టకరం**

తన వ్యక్తిగత భద్రతను చూసే గన్‌మ్యాన్‌పై తెలంగాణ హోమ్ మంత్రి మహమూద్ అలీ చేయి చేసుకున్న ఘటనపై బిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. గన్‌మ్యాన్‌ను ఆయన కొట్టిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అన్ని రాజకీయ పార్టీల నుంచి హోంమంత్రి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో కవిత స్పందిస్తూ... ఈ సంఘటన దుందృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దనిఆవిస్తున్నానని పేర్కొన్నారు.

# 'దళిత బంధు' అక్రమాలపై ఆందోళనలు

### పలు జిల్లాల్లో రోడ్డెక్కిన దళితులు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** దళిత బంధు పథకం అమలులో అక్రమాలు జరిగాయంటూ తెలంగాణలోని సూర్యాపేట్, ఖమ్మం, నల్లగొండ, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో దళితులు ఆందోళనలు నిర్వహించారు. అక్రమ లబ్ధిదారులకు మంజూరు చేసిన నిధులను రద్దు చేసి, అర్హులైన నిరుపేదలకు దళిత బంధు నిధులు ఇవ్వాలని శనివారం రోడ్డెక్కి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చిన్న నాగారంలో దళితులు ఆందోళన చేశారు. దళిత బంధు పథకాన్ని అధికార పార్టీకి చెందిన వారికే మంజూరు చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్హులైన దళితులకు ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ భార్య చిన్న నాగారంలో పర్యటిస్తుండటంతో అక్కడ దళితులు ఆందోళన చేశారు.

గ్రామంలో ముళ్ల కంచె వేసి నిరసన తెలిపారు. వీటిని పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అదేవిధంగా సూర్యాపేట్ జిల్లా కలెక్టరేట్ ముందు హుజూర్నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, పొనుగోడు గ్రామస్తులు దళిత బంధు అక్రమాలపై ఆందోళనలు నిర్వహించారు. అర్హులైన నిరుపేదలకు దళిత బంధు డిమాండ్ చేశారు. అనర్హులకు ఇచ్చిన దళిత బంధును రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఖమ్మం జిల్లా వైరా శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం ముందు దళితులు ఆందోళనకు దిగారు. వైరా మున్సిపాలిటీలోని 1వ, 2వ, 20వ వార్డులకు చెందిన దళితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దళిత బంధు పథకం అమలుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక అంతా సక్రమంగా జరగ లేదని, అర్హులైన పేద దళితులకు అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ రంగానికి రూ.2.7 లక్షల కోట్ల ఎస్‌బిఐ రుణాలు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రైతాంగానికి వ్యవసాయ రుణాల నిమిత్తం ఎస్‌బిఐ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఇందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. ఈ మేరకు వీటికి సంబంధించి ఎస్‌బిఐ ఒక ప్రకటనలో వ్యవసాయ రంగంలో 2.7 లక్షల కోట్ల రూపాయల మేర రుణాల మంజూరుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. ఇందులో ఈ ఏడాది 3 లక్షల కోట్ల రూపాయల చొప్పున పంట రుణాలను రైతాంగానికి ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేయనుంది. మొత్తంగా వ్యవసాయ రుణాల వసూలు శాతం కొంత మేర తగ్గిందని, అయినా రైతులకు ఇబ్బంది కలుగకుండా వ్యవసాయ రుణాలను పెద్ద ఎత్తున మంజూరు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

# త్వరలో 7.15 లక్షల మందికి రుణ మాఫీ

### వెల్లడించిన వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీ విషయమై తెలంగాణ సర్కార్ ఒక స్పష్టత నిచ్చింది. రాష్ట్రంలో ఇంకా 7.15 లక్షల మంది రైతులకు సంబంధించి పంట రుణాలను మాఫీ చేయాల్సి ఉందని, త్వరలో వీటిని పూర్తి చేస్తామని ఈ మేరకు వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందుకు గాను 6,400 కోట్ల రూపాయలు జమ చేయాల్సి ఉంటుందని చెప్పింది. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రుణ మాఫీ సొమ్ము అందుతాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని పేర్కొంది. సాంకేతిక కారణాల వల్ల కొంద మంది రైతులకు అందాల్సిన సొమ్ములు బ్యాంకుల నుండి వెనక్కి వచ్చాయని వివరించింది. రుణ మాఫీ సమస్యలు ఉన్న వారు టోల్‌ఫ్రీ నెంబరు 040 23243667కు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని తెలియచేసింది. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 12,617 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొంది. రుణ మాఫీ కింద ఇంత వరకూ 22.46 లక్షల మంది రైతుల లబ్ధి పొందారని తెలిపింది.

# మిల్లుల్లో పేరుకుపోయిన ధాన్యం నిల్వలు

### వానకాలం దిగుబడిపై బెంబేలెత్తుతున్న మిల్లర్లు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధాన్యం నిల్వలు పేరుకుపోవడంతో మిల్లర్లలో ఆందోళన వ్యక్తమవుతోంది. తెలంగాణ వ్యాప్తంగా గత యాసంగి, వానాకాలం సీజన్లకు సంబంధించి ధాన్యం నిల్వలు పెద్ద సమస్యగా తయారైంది. రైతుల నుండి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యాన్ని మిల్లర్లకు ప్రభుత్వం కేటాయించింది. 66.85 లక్షల టన్నుల్లో అత్యధికంగా నల్లగొండ జిల్లా మిల్లర్ల దగ్గర 6.91 లక్షల టన్నులు ఉన్నాయి. అలాగే నిజామాబాద్ జిల్లా మిల్లుల్లో 6.35 లక్షల టన్నులు, జగిత్యాల జిల్లాలోని మిల్లుల్లో 4.21 లక్షల టన్నులు, భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ల వద్ద 4.12 లక్షల టన్నుల గత యాసంగి ధాన్యం ఉంది. సీఎంఆర్ కింద సేకరించిన ధాన్యాన్ని మరాడించిన తదుపరి వాటిని భారత ఆహార సంస్థ, పౌరసరఫరాలకు అప్పగించాల్సి ఉండగా, అవన్నీ మిల్లుల్లోనే గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి. నిల్వ చేసేందుకు గోదాములు లేక చాలా వరకూ ధాన్యం ఆరుబయట టార్పాలిన్లు కప్పిపెట్టారు. ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో పసుపు రంగులోకి మారిన బియ్యాన్ని భారత ఆహార సంస్థ తీసుకోవడం లేదని చెబుతున్నారు. దీనికి తగినట్లుగా తడిసిన పంట ఓ వైపు మొలకెత్తుతున్న తరుణంలో మళ్లీ వాకానాలం ధాన్యం రానున్న తరుణంలో మిల్లర్లు అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కాగా ఈ నిల్వల నుండి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల టన్నుల ధాన్యాన్ని గ్లోబల్ టెండర్ల ద్వారా అమ్మకానికి పెట్టింది.

# నాడు వదులుకున్నాం.. నేడు కెసిఆర్ పోటీ

### కామారెడ్డి స్థానంపై మంత్రి కెటిఆర్ స్పష్టీకరణ

**కామారెడ్డి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న విషయంపై మంత్రి కేటీఆర్ వివరణ ఇచ్చారు. 2004లో పొత్తులలో భాగంగా కామారెడ్డి స్థానాన్ని షబ్బీర్ అలీకి ఇవ్వడం కోసం తమ పార్టీ ఈ స్థానాన్ని వదులుకోవల్సి వచ్చిందని వివరించారు. ఆ తరువాత గంప గోవర్ధన్ రావడంతో ఈ స్థానంలో పోటీకి దింపడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం స్వయంగా గోవర్ధన్ తన సిట్టింగ్ స్థానాన్ని వదులుకుని కేసీఆర్ పోటీ చేయాలని ఆవ్వానించడంతో కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీకి సిద్ధపడ్డారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పోటీ వెనుక ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలనే గొప్ప ఆశయం ఉందని వివరించారు. కామారెడ్డిలో పర్యటన సందర్భంగా మంత్రి కేటీఆర్ డిగ్రీ కళాశాలలో స్టేడియం నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికి నిర్ణయించడంతో దేశం మొత్తం కామారెడ్డి వైపు చూస్తోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో దక్షిణ భారతదేశంలో ఓ రికార్డును సృష్టించబోతున్నట్లు ఆయన చెప్పారు మూడు సార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నికై హ్యాట్రిక్‌ను సాధించనున్నట్లు చెప్పారు. కేసీఆర్ అభ్యర్థిగా నిర్ణయించిన సమయంలోనే గెలుపు ఖరారైందని ఆయన అన్నారు. దేశంలోనే అత్యధికంగా మెజారిటీ ఇవ్వాలని ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్క ఓటు వేస్తే ముగ్గురు పనిచేస్తారని, ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. మహారాష్ట్ర రాజకీయ వ్యవస్థ తెలంగాణ వైపు చూస్తోందని, వచ్చే ఎన్నికల్లో చరిత్ర తిరిగరాసే విధంగా కేసీఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా దాని వెనుక ఒక బలమైన కారణం ఉంటుందని ఆయన చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గంతో కేసీఆర్‌కు ఎనలేని అనుబంధం ఉందని అన్నారు. కేసీఆర్ కామారెడ్డికి రావడంతో ప్రతిపక్షాల గుండెలు అదురుతున్నాయని చెప్పారు. కేసీఆర్‌ను కామారెడ్డి ప్రజలు అఖండ మెజార్టితో గెలిపించి హ్యాట్రిక్ సిఎంగా కేసీఆర్‌ను నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ విజయం ఎప్పుడో ఖరారైందని, ప్రస్తుతం ఆయన ఎంత భారీ మెజారిటీ వస్తుందన్న దానిపై చర్చ జరుగుతోందని వివరించారు.



**ఫ్లెక్సీలపై ఆగ్రహం**

కామారెడ్డిలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల్లో ప్రొటోకాల్‌ను పాటించకపోవడంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. కేటీఆర్‌కు ఆహ్వానం పలుకుతూ మున్సిపల్ చైర్‌పర్సన్, జిల్లా పార్టీ అధ్యక్షులు ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఈ ఫ్లెక్సీలలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌తో ఫోటోలు పెట్టలేదు. దీనితో గంప గోవర్ధన్ వర్గీయులు ఆందోళనకు దిగారు. దీనితో కొంతసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు పాత నేరగాళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో రెండుచోట్ల స్నాచింగ్‌లకు పాల్పడిన ఇద్దరు పాత నేరగాళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశా రు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 29.7 గ్రాములచేసే రెండు బంగారు గొలుసులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి నరసింహా రావు శనివారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని కాటేదాన్‌కు చెందిన కురకల రోహిత్ (21) (ఇతని స్వస్థలం సిద్ధిపేట్) స్థానికంగా ఆటో డ్రైవర్. ఇతని స్నేహితుడు సిద్ధిపేట్‌కు చెందిన గొలుసుల అలికేష్ (23)లు (ఇతను కాబ్ డ్రైవర్) పాత నేరగాళ్లు. వీరిద్దరిపై సిద్ధిపేట్‌లో మాదకద్రవ్యాలకు సంబంధించి మూడు కేసులున్నాయి. ఇందులో రోహిత్‌పై రెండు, అలికేష్‌పై ఒక కేసు వుంది. రోహిత్ కొంత కాలంగా భార్యతో కలిసి కాటేదాన్‌లో వుంటున్నాడు. అయితే అతని సంపాదన అంతంత మాత్రంగా నే వుండడంతో దారి తప్పి నేరగాడిగా మారాడు. మొదట్లో టిక్‌టాక్ యాప్ ద్వారా కొన్ని ఘటనలను అందులో వుంచడం వల్ల కొందరితో సాన్నిహిత్యం ఏర్పడింది. ఈ క్రమంలోనే వైజాగ్‌కు చెందిన యువతిని ప్రేమిం చిన ఇతను ఆ తరువాత వివాహం చేసుకున్నాడు. తన జల్సా జీవితం కోసం మొదట్లో గంజాయి అమ్మిన ఇతను ఇ ందులో అలికేష్‌ను కూడా భాగస్వామిగా చేర్చుకున్నాడు. ఇద్దరు కలిసి గంజాయిని అమ్మసాగారు. ఇక రోహిత్ కొంతకాలంగా కాటేదాన్‌లో వుంటూ నేరాలు చేయడానికి పథకాలు వేయసాగాడు. ఈ క్రమంలో అలికేష్‌ను కూడా పిలిపించుకున్నాడు. ఇద్దరు కలిసి అంబర్‌పేట్, రాజేంద్రనగర్‌ల పరిధుల్లో రెండు చోట్ల స్నాచింగ్‌లకు పాల్పడి 29.7 గ్రాముల విలువగల రెండు బంగారు గొలుసులను కొట్టేశారు. కాగా ఈ రెండు ఘటనలపై విచారించేందుకు రం గంలో దిగిన తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్ స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం కొన్ని ఆధారా లు సేకరించి, ఈ నేరాలకు పాల్పడింది రోహిత్, అలికేష్‌గా నిర్ధారించారు. వీరిని శుక్రవారం రాత్రి మైలార్‌దేవుపల్లిలో అరెస్టు చేసి 29.7 గ్రాముల బంగారు గొలుసులను జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన స్నాచర్లు





# దీనిలో మాయిశ్చరైజింగ్ గుణాలు

ఈ కాలంలో పొడారే చర్మానికి మాయిశ్చరైజింగ్ గుణాలుండే యాపిల్ మంచి ఔషధంలా పని చేస్తుంది. దీంతో వేసే లేపనాలు ముఖానికి మృదుత్వాన్ని, తేమను అందించడంతోపాటు వృద్ధాప్య ఛాయల నుంచే కాపాడతాయి. సి విటమిన్ పుష్కలంగా ఉండే యాపిల్ యాంటీ ఆక్సిడెంట్‌గా ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. చర్మ కణాలను పరిరక్షిస్తుంది. మొటిమల మచ్చలు, చర్మం పొడారడం, త్వరిత వృద్ధాప్య ఛాయలు, ముడతలు, గీతలు వంటి సమస్యలను నియంత్రిస్తుంది. చర్మానికి అత్యంత ముఖ్యమైన కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందులోని కాపర్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. చర్మరంధ్రాలను శుభ్రపరిచి, బిగుతుగా చేసి రక్తప్రసరణను మెరుగు పరుస్తుంది. దీంతో ముఖం మెరుపులీనుతుంది.

**పెరుగుతో..** చెంచా యాపిల్ గుజ్జుకు చెంచాన్నర పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసి, వృత్తాకారంలో మృదువుగా మర్దన చేయాలి. పావుగంట ఆగి కడిగితే చాలు. ఇందులోని లాక్టిక్ యాసిడ్ మృతకణాలను పోగొట్టి, చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. యాంటీ యాక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ బి 2 చర్మకణాలను ఒత్తిడికి దూరంగా ఉంచుతుంది. పొడిబారకుండా తేమగా మారుస్తుంది. పెరుగులోని జింక్ ఎండకి చర్మం ప్రభావితం కాకుండా రక్షిస్తుంది. డి విటమిన్ లోపాన్ని తగ్గిస్తుంది.

**తేనె కలిపితే..** చెంచా చొప్పున తేనె, యాపిల్ గుజ్జు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడగాలి. వారానికి రెండు లేదా మూడుసార్లు వేసే ఈ లేపనంతో చర్మం కాంతులీనుతుంది. బి1, బి2 బి3, బి5 విటమిన్లు, కాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, పాస్ఫరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి ఖనిజలవణాలు, అమినోయాసిడ్స్ వంటివన్నీ చర్మాన్నీ ఆరోగ్యంగా ఉంచుతాయి. వాతావరణ ప్రభావాల నుంచి కాపాడతాయి. అరటిపండును కలిపి..

సగం అరటిపండును గుజ్జుగా చేయాలి. దీనికి చెంచా యాపిల్ గుజ్జును కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి, చల్లని నీటితో కడిగేయాలి. వారంలో రెండు సార్లు ఈ లేపనం వేస్తే యాంటీ ఏజింగ్ మాస్క్‌లా ఉపయోగపడుతుంది. అరటిలోని పొటాషియం చర్మానికి మాయిశ్చరైజర్‌గా మారి మృదుత్వాన్ని, తేమను అందిస్తుంది. ఎ,సి,ఇ విటమిన్లు చర్మానికి పోషకాలనిస్తాయి. ముడతలు, గీతలను దూరం చేసి వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు. ❑

# ఆమె పోరాటానికి నోబెల్ శాంతి బహుమతి..

మహిళలకు అత్యంత సురక్షిత దేశాల్లో ఇరాన్ ముందు వరుసలో ఉంటుంది. స్త్రీలపై వివిధ రకాల ఆంక్షలు, కట్టుబాట్లతో నిండి ఉన్న ఈ పితృస్వామ్య వ్యవస్థలో మహిళల జీవితం దినదినగండంగా మారుతోంది. ఇలాంటి అసమానతల్ని తొలగించి అక్కడి మహిళలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాల్ని ప్రసాదించ డానికి దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు కుర్దిష్ మహిళా హక్కుల కార్యకర్త నర్గెస్ మొహమ్మది. మహిళా హక్కుల కోసం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతోన్న ఆమె.. ఈ క్రమంలోనే 13 సార్లు జైలుకు కూడా వెళ్లారు. పలుమార్లు శిక్షను కూడా అనుభవించిన నర్గెస్.. ఎన్నో కొరడా దెబ్బల్ని కూడా ఓర్చుకున్నారు. మూడు దశాబ్దాలకుపైగా ఆమె చేస్తోన్న ఈ పోరాటానికి గుర్తింపుగానే తాజాగా ప్రతిష్ఠాత్మక 'నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయ్యారామె. ఈ నేపథ్యంలో ఈ ఉద్యమకారిణి జీవితంలోని ఎత్తుపల్లాల గురించి తెలుసుకుందాం..

**కాలేజీ రోజుల్లోనే !**

ఇరాన్‌లోని జంజన్‌లో పుట్టి పెరిగారు నర్గెస్. చిన్నప్పట్నుంచి ఆమెకు ఉద్యమ భావజాలం ఎక్కువ మహిళా సమస్యలు, సమాజంలో వారు ఎదురుకుంటున్న సవాళ్లు, స్త్రీల అభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టేవారామె. ఇమామ్ ఖొమైనీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ'లో ఫిజిక్స్‌లో డిగ్రీ పట్టా అందుకున్న ఆమె. కెరీర్‌లో తొలినాళ్లలో ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. కాలేజీలో చదువుకునే రోజుల్లోనే మహిళా హక్కులపై విద్యార్థి వార్తా పత్రికలకు ఆర్టికల్స్ రాసేవారు నర్గెస్. విద్యార్థి సంఘాలు నిర్వహించే సమావేశాల్లో పాల్గొని.. అక్కడా మహిళా హక్కుల పైనే ప్రసంగించేవారామె. పర్వతారోహణపై మక్కువతో.. ఓ పర్వతారోహణ బృందంలోనూ చేరారు. నర్గెస్. అయితే ప్రభుత్వా నికి వ్యతిరేకంగా ఆమె పోరాటం చేస్తోందన్న ఉద్దేశంతో ఆ బృందం నుంచి ఆమెను తొలగించారు.

**మంచి కోరడమే ముప్పైంది. ....** విద్యార్థిగా ఉన్నప్పుడే కాదు.. ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరాకా తన ఉద్యమాన్ని కొనసాగించారు నర్గెస్. ఆపై మరికొన్నాళ్ల పాటు జర్నలిస్ట్‌గానూ పనిచేశారు. 2003లో నోబెల్ బహుమతి గ్రహీత షిరిన్ ఇబాదీ ప్రారంభించిన డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సెంటర్ అనే స్వచ్ఛంద సంస్థలో చేరిన ఈ మహిళా కార్యకర్త.. ఆపై ఈ సంస్థకు ఉపాధ్యక్షు రాలిగా మారారు. అయితే ముందు నుంచీ మహిళా హక్కుల కోసం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తోన్న నర్గెస్.. 1998లో తొలిసారి అరెస్టయ్యారు. ఏడాదిపాటు జైల్లో గడిపిన ఆమె.. జైలు నుంచి విడుదలైనా తన పోరాటన్ని ఆపలేదు. ఇక షరిన్ ఇబాదీ సంస్థలో చేరినందుకు ఆమెను మరోసారి అరెస్ట్‌చేశారు అయితే మూర్ఛ తరహా సమస్యతో ఈసారి ఆమె ఆరోగ్యం క్షీణించడంతో జైలు నుంచి విడుదల చేసి ఆస్పత్రిలో చికిత్స తీసుకునే వెసులుబాటు కల్పించింది ఇరాన్ ప్రభుత్వం.



**ఉద్యమం తీవ్ర రూపం.....** కొన్నాళ్ల తర్వాత తిరిగి కోలుకున్న నర్గెస్.. ఆపైనా తన ఉద్యమాన్ని ఆపలేదు. ఈసారి మహిళా హక్కులకు తోడు.. ఇరాన్ ప్రభుత్వం విచ్చలవిడిగా అమలు చేస్తోన్న మరణ శిక్షలకు వ్యతిరేకంగా గళమెత్తారామె. ఈ క్రమంలోనే 2015లో మరోసారి అరెస్టయ్యారు. జైల్లో మహిళా ఖైదీలు ఎదుర్కొంటోన్న లైంగిక హింస. ఇతర సమస్యల్ని దగ్గర్నుంచి గమనించిన నర్గెస్.. జైలు నుంచి బయటికొచ్చాక వీటిపై పోరాటం మొదలు పెట్టారు. ఇక గతేడాది సెప్టెంబర్‌లో హిజాబ్ ధరించనందుకు మసాజినా అమిని అనే యువతిని ఇరాన్ పోలీసులు అరెస్ట్ చేయాగా కస్టడీలోనే ఆమె తీవ్రంగా గాయపడి మరణించింది. దీంతో అక్కడ పెద్ద ఎత్తున ఆందోళనలు చోటుచేసుకోగా.. ఈ ఉద్యమానికీ నాయకత్వం వహించి.. తన గళాన్ని మరోసారి వినిపించారీ మహిళా కార్యకర్త. ఆ సమయంలో జైల్లోనే ఉన్న నర్గెస్‌ను ఎవరూ కలవకుండా, ఆమె ఎవరితోనూ ఫోన్లు మాట్లాడకుండా నిషేధం విధించారు. జైలు అధికారులు అయినా ఆమె వెరవలేదు. జైల్లో ఎన్ని ఆంక్షలున్నా అక్కడి నుంచే సంచలన కథనాలు రాసి పలు అంతర్జాతీయ పత్రికలకు పంపించారు. అలా ఆమె రాసిన ఆర్టికల్స్ ఇరాన్‌లో మగ్గుతున్న మహిళల పరిస్థితుల్ని ప్రపంచ దేశాల ప్రజల కళ్లకు కట్టాయి.

**.నోబెల్ మెచ్చింది....** జైల్లో మమ్మల్ని ఎంతగా హింసిస్తే.. అంతకు రెట్టింపు శక్తితో ఉద్యమిస్తామంటూ అక్కడి ప్రభుత్వానికి సవాలు విసిరిన నర్గెస్.. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా మహిళా హక్కులపై నిర్విరామంగా పోరాటం చేస్తున్నారు. ఇందులో భాగంగానే 13 సార్లు జైలు కెళ్లిన ఆమె.. 5 సార్లు కఠిన శిక్షల్ని కూడా అనుభవించారు. ఇలా 31 ఏళ్ల పాటు జైలు జీవితం అనుభవించిన ఈ సోషల్ యాక్టివిస్ట్.. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ప్రస్తుతం జైల్లోనే ఉన్న నర్గెస్.. తన సుదీర్ఘ పోరాటినికి గుర్తింపుగా తాజాగా ప్రతిష్ఠాత్మక 'నోబెల్ శాంతి' బహుమతికి ఎంపికయ్యారు.

**వీగిపోయిన వివాహ బంధం !** 1999 జర్నలిస్ట్‌గా పనిచేస్తోన్న సమయంలోనే సహోద్యోగి తాఘి రహమనీని వివాహం చేసుకున్నారు నర్గెస్. వీరికి కవల పిల్లలు జన్మించారు. అయితే ఉద్యమంలో భాగంగా ఆమె తొలిసారి అరెస్ట్ అయినప్పుడే వీరి వివాహ బంధం వీగిపోయింది. అయినా తన వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి ఉద్యమం వైపే మొగ్గు చూపారు నర్గెస్. తన దశాబ్దాల ఉద్యమానికి గుర్తింపుగా అలెగ్జాండర్ లాంగర్ అవార్డు, యునెస్కో వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ప్రైజ్ వంటి పురస్కారాలు అందుకున్న ఆమె. గతేడాది బిబిసి విడుదల చేసిన వంద మంచి స్ఫూర్తిదాయక, ప్రభావశీల మహిళల జాబితాల్లోనూ చోటు దక్కించుకున్నారు.

ఎక్కడున్నా మన శక్తే మన ఆయుధం ! ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు.. అంటూ మహిళల్లో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నూరిపోస్తోన్న .. ధైర్యశాలి.. మహిళల కోసం తను నాకంటే ఎక్కువ పోరాటాలు చేసింది. నోబెల్ అవార్డుకు ఆమె అర్హురాలు.. అంటూ ఆకాశానికెత్తేశారు ఆమె రోల్ మోడల్, మరో నోబెల్ బహుమతి గ్రహీత అయిన షిరిన్ ఇబాదీ. ❑



# కొన్ని అలవాట్లు కొంపముంచేస్తాయ్ !

కెరియర్‌లో ఉన్నతస్థాయికి వెళ్లాలని ఎవరికుండదు? దానికోసం కష్టపడుతుం టాంకూడా. అయితే ఈ ప్రక్రియలో ప్రవర్తనదే ప్రధాన పాత్రే ! దాన్నీ గమనించుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే ప్రమాదమంటున్నారు.

◆ ఏమరుపాటో, తొందరపాటులో చూసుకోకపోవడమో.. కారణమైదైతేనేం తప్పులు సాధారణమే. కావాలని ఎవరూ చేయరు నిజమే. అయినా బాధ్యత తీసుకోక తప్పదు. పని చేస్తేనే పొరపాట్లు వస్తాయి. వాటిని అంగీకరించినప్పుడే పాఠాన్నీ నేర్చుకోగలుగుతారు. కాబట్టి, దాన్నో అవమానంగా తీసుకొని ఇతరులపై నెట్టే ప్రయత్నం చేయకండి.

◆ పని చేసేచోట నిరూపించుకోవాలి. అనుకోవడం మంచిదే.ఇంట్లో చేస్తున్నాంగా. ఆఫీసూ అలాగే అనుకొని అన్నీ సొంతంగా చేసేయాలన్న తాపత్రయమొద్దు. పనిభారం పంచుకుంటే ఎంత సులువవుతుందో.. ఒక్కరే మీద వేసుకుంటే అంత ఒత్తిడికి కారణమవుతుంది. దాని ఫలితమే పనిలో తప్పిదాలు, నాణ్యతా లోపాలు, నమ్మకస్తులను చుట్టూ ఉండేలా చూసుకోండి. వాళ్లతో పంచుకోండి. పనీ సులువవుతుంది. విజయాలూ త్వరగా దక్కు తాయి. ◆ రోజూ సమయం కంటే ముందొచ్చి కూర్చోమని ఎవరూ అడగరు. కానీ తరచూ ఆలస్యాన్ని మాత్రం ఎవరూ సహించలేరు. ఇల్లు, పిల్లల బాధ్యతలు ముగించుకొని రావడానికి సమయం పడుతుంది. నిజమే.. ఎప్పుడైనా అంటే సరే ! కానీ తరచూ జరుగుతోంటే ఇతరులకీ ఇబ్బంది సమయపాలనని నియమంగా పెట్టుకోవాలి.

◆. ఆరోగ్యం బాలేదనో, ప్రతిదీ పద్ధతిగా జరగట్లేదనో తరచూ చెబుతోంటే ఎలా అనిపిస్తుంది. విసుగొస్తుంది కదా! మీరూఅలా చేయకండి. తరచూ ప్రతికూలంగా, ఫిర్యాదు చేస్తూ మాట్లాడేవాళ్లని ఎవరూ భరించలేరు. దీంతో దూరం పెడుతుంటారు. ఇక ఎదిగేదెలా?

◆ నలుగురూ పనిచేసే చోట అభిప్రాయ భేదాలు రాకుండా ఉంటాయా? అలాగని మీకు వ్యతిరేకంగా ఆట్లాడిన వాళ్లందరూ శత్రువులనుకోవద్దు. ఆ కోపాన్ని మనసులో ఉంచుకొని వాళ్లేం చెప్పినా. వ్యతిరేకించడం, ప్రతి విషయానికి ఫిర్యాదు చేయడం లాంటివీ చేయొద్దు. బాస్‌సహా ప్రతి ఒక్కరితోనూ సత్సంబంధాలు నెరపండి. ఏ విషయంలో నైనా వాదించుకున్నా తిరిగి మాట్లాడే ప్రయత్నం చేయాలి. అప్పుడే ముందుకు సాగగలరు. ❑

# భిన్న రుచుల కచోరీ

## పప్పు కచోరి



**కావాల్సినవి :** మైదా–రెండు కప్పులు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు. నూనె-పెద్ద చెంచా, ఉప్పు- తగినంత, నీళ్లు- సరిపడా ఫిల్లింగ్ కోసం : పెసరపప్పు- అరకప్పు, కారం -రెండు చెంచాలు, ఆమ్‌చూర్ పొడి, చాట్ మసాలా, ధనియాల పొడి-చెంచా చొప్పున, నల్లుప్పు- కొద్దిగా, నీళ్లు- తగినన్ని.

**తయారీ :** వెడల్పాటి గిన్నెలో మైదా, ఉప్పు, నెయ్యి, నూనె వేసి కలపాలి. కొన్ని కొన్ని నీళ్లు పోస్తూ చపాతీ పిండిలా కలపాలి. ఈ ముద్దను అరగంట పక్కన పెట్టాలి. గిన్నెలో పెసరపప్పు వేసి నీళ్లు పోసి రెండు గంటలు నానబెట్టాలి. ఆ తర్వాత నీళ్లు వంపేసి పప్పును బరకగా మిక్సీ పట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నెయ్యి వేయాలి. అది వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని వేసి వేయించాలి. ఇందులో ఉప్పు, కారం, ధనియాల పొడి, నల్లుప్పు, చాట్ మసాలా, ఆమ్ చూర్ పొడి వేసి చిన్నమంటపై మరికాసేపు తడి అంతా ఇగిరి పోయే వరకు వేయిస్తూనే ఉండాలి. కాస్తంత నూనె చేరిస్తే అడుగు అంటదు. ఇలా తయారుచేసిన మిశ్రమాన్ని పక్కన పెట్టి చల్లార్చాలి. చిన్న చపాతీలా చేసి వాటి మధ్యలో పెసరపప్పు మిశ్రమాన్ని వేసి అన్ని వైపులా మూసేసి వడి తపి ్ర అదనపు పిండిని తీసేయాలి. ఇప్పుడు ఈ ముద్దను కాస్తంత వెడల్పుగా కచోరీలా చేసి కాగే నూనెలో వేసి చిన్నమంటపై రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు డీప్ ఫ్రై చేసుకోవాలి.

## అరటికాయ కచోరీ



**కావాల్సినవి :** అరటికాయలు- నాలుగు, మైదా- కప్పు, వాము-అరచెంచా, పచ్చిమిర్చి తురుము, జీలకర్ర ఆమ్‌చూర్ పొడి అర చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, కారం, ధనియాల పొడి-చెంచా చొప్పున, నెయ్యి - రెండు చెంచాలు, కొత్తిమీర తురుము- కొద్దిగా, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా.

**తయారీ :** పొయ్యి వెలిగించి కుక్కర్ పెట్టి అందులో అరటి కాయలు వేసి, నీళ్లు పోసి మెత్తగా అలయ్యే వరకు ఉడికిం చాలి. వీటిని చల్లార్చి పొట్టు తీసి మెత్తగా మెద పాలి. దీంట్లో మైదా, వాము, పసుపు, కారం, దనియాల పొడి, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి, నెయ్యి, పచ్చిమిర్చి కొత్తిమీర తురుము వేసి బాగా కలపాలి. ఇందులో కాసిన్ని నీళ్లు పోసూట్ట చపాతీ పిండిలా కలిపి పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. ఈ ముద్దను చిన్న పూరీల్లా కాస్త మందంగా చేసుకోవాలి. వీటిని కాగే నూనెలో వేసి రెండు వైపులా బాగా వేయించాలి.

## బ్రెడ్ కచోరీ



**కావాల్సినవి :** బ్రెడ్ స్లైస్‌లు–నాలుగు, ఉడికించిన బఠాణాలు-అరకప్పు, కారం -అర చెంచా, ధనియాలపొడి, చాట్ మసాలా, ఆమ్‌చూర్ పొడి, జీలకర్ర పొడి-పావు చెంచా చొప్పున, ఉప్పు తగినంత, నూనె-సరిపడా.

**తయారీ :** బ్రెడ్ స్లైస్‌లను గుండ్రంగా కోసి పెట్టుకోవాలి. గిన్నెలో బఠాణీలు, కారం, ఆమ్‌చూర్ పొడి, చాట్ మసాలా, దనియాల పొడి, జీలకర్ర, కాస్తంత ఉప్పువేసి కలపాలి. స్లైస్‌ను నీటిలో ముంచి నీళ్లు పూర్తిగా బయటకు వచ్చేలా ఒత్తేయాలి. ఆ తర్వాత దీంట్లో బఠాణీల మిశ్రమం వేసి దానిపై మరో తడి బ్రెడ్‌ముక్క పెట్టి అంచులనూ మూసేయాలి. వీటిని కాగుతున్న నూనెలో వేసి రెండువైపులా ముదురు గోధుమ రంగు వచ్చేవరకు వేయించు కోవాలి.

## కీమా కచోరీ



**కావాల్సినవి :** మైదా-కప్పు, కీమా–200 గ్రా. జీలకర్ర, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, పసుపు-చిటికెడు, కొత్తిమీర-కొద్దిగా, నూనె- వేయించడానికి సరిపడా.

**తయారీ :** మైదాలో ఉప్పు, నూనె, నీళ్లు పోసి చపాతీ పిండిలా కలిపి అరగంట పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి నూనె పోసి వేడయ్యాక జీలకర్ర అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. దీంట్లో కీమా, ఉప్పు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొత్తిమీర తరుగు వేసి వేగనివ్వాలి. పిండి ఉండలను తీసుకుని కాస్త మందంగా పూరీల్లా వేసుకుని మధ్యలో కీమా మిశ్రమాన్ని పెట్టి లంచులు మూసేసి కచోరీల్లా చేసుకోవాలి. ఆపై వేడి నూనెలో వేసి బాగా వేయించాలి. వీటిని గ్రీన్ చట్నీతో తింటే చాలా బాగుంటాయి. ❑

# పగతో దేవుడిని సేవించలేం

'నన్నుబట్టి మనుష్యులు నీకు భయపడునట్లు చేసెదను. నీవు పోవు సర్వదేశములవారిని ఓడగొట్టి నీ సమస్త శత్రువులు నీ యెదుటనుండి పారిపోవునట్లు చేసెదను' (నిర్గమ 23:27). మనుష్యులు మనకు భయపడేలా చేస్తానని, మన శత్రువులను మనకు దూరంగా ఉంచుతానని దేవుడు వాగ్దానం చేశాడు. మరెందుకు మనకు ఎక్కడ చూసినా శత్రువులే ఏర్పడుతుంటారు? ఇందులో రెండు భాగాల శత్రువులు మనకు ఏర్పడవచ్చు. ఒకటి మన క్రియలు దేవుడి ఎదుట సరిగ్గా లేనప్పుడు శత్రువులు ఏర్పడవచ్చు. 'ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహా వానికి మిత్రులుగా చేయును' (సామె 16:7). నిజంగా మన ప్రవర్తన సరిగ్గా ఉంటే అందరూ మనకు స్నేహితులే. ఇక రెండవది మనం దేవుడిపై మరింతగా ఆధారపడి జీవించాలని, మన విశ్వాసాన్ని పెంచి, ఆధ్యాత్మికంగా బలంగా జీవించాలనే ఉద్దేశంతో దేవుడే కొందరిని మనకు శత్రువులుగా మారేలా చేస్తాడు. కాబట్టి ఎలాంటి శత్రువులైనా సరే మనం అన్ని పరిస్థితుల్లో, అన్నివేళల్లో నమ్మకంగా దేవుడిని సేవించడం ముఖ్యం. ఇలా దేవుడిపై ఆధారపడినప్పుడే ఆయన మన శత్రువులతో మనపక్షాన పోరాడి, మనకు విజయాన్ని ఇస్తాడు. మనం మాత్రం ఏరకమైన శత్రువులపై పగతీర్చుకునే ప్రయత్నం చేయకూడదు.



ఎందుకంటే 'ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది' (రోమా 12:19). ఈ మంచి వాగ్దానం దేవుడు మనకు ఇచ్చాడు కాబట్టి మనం కూడా అందరిపట్ల ప్రేమ, అభిమానం, ఆప్యాయతలతో సాగిపోదాం. ఇదే దేవుడి ఆజ్ఞ కూడా. నేను మిమ్మును ప్రేమించినట్లే మీరును ఒకరినొకరు ప్రేమించుకోవాలని దేవుడి మనకు సెలవిస్తున్నాడు. కాబట్టి అన్నివిషయాల్లో దేవుడికి లోబడి జీవిద్దాం.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప



# పిల్లలతో కబుర్లు చెబుతున్నారా ?

**ఒకప్పుడు పిల్లలకి తినిపించాలన్నా, నిద్ర పుచ్చాలన్నా, అలక తీర్చాలన్నా అమ్మలు బయటకు తీసే అస్త్రమిదే. ఇంకా.. అమ్మమ్మ, తాతయ్యలుంటే వాళ్లతో బోలెడు కబుర్లు చెప్పేస్తుంటారు. ఇవన్నీ ఒకప్పటివని తీసి పారేయకండి. వాళ్ల మానసిక పరిణతిపై ప్రభావం చూపే గొప్ప మార్గాలంటున్నారు నిపుణులు.**

చిన్నారుల్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే వాళ్లకి ఊహ తెలిసిన ప్పటి నుంచి చక్కటి నీతి కథలు చెబుతుండాలి. అవి ఆలోచింప జేయడంతోపాటు ఆచరించాలన్న ప్రేరణనూ కలిగిస్తాయి. ▸ స్కూల్లో ఎవరు నీ స్నేహితులు? ఏ టీచర్ అంటే ఇష్టం? ఎందుకిష్టం? ఫలానా కథ/సినిమా ఎందుకు నచ్చింది - ఇలా సిసింద్రీల ఆసక్తుఉ, అభిరుచులు గురిం చిన ప్రశ్నలు అడగాలి. ఇది వాళ్లలో ఉత్సాహాన్ని నింపడంతోపాటు లోతుగా ఆలోచించే తీరును అలవాటు చేస్తుంది.

▸ కొత్త విషయాలను విన్నప్పుడు చిన్ని బుర్రల్లో సందేహాలు సహజమే! అలాంటప్పుడు విసుక్కోకుండా జవాబులు చెప్పండి. అప్పుడే వాళ్ల ఊహాశక్తి విస్తృతమవుతుంది. ప్రశ్నించే తీరూ అలవాటవుతుంది.పిల్లలకు ఊహాశక్తి ఎక్కువ. వాళ్ల చంద్రమండలంలో స్కిప్పింగ్ ఆడగలరు. పాతాళంలో హెలికాప్టర్ నడపగలరు. మీతో పంచుకుంటుంటే వినండి. చిన్నచూపు చూడకండి. దేన్నైనా పంచుకునే మనస్తత్వం అలవాటయ్యేది ఇక్కడే. ▸పిల్లల ముందు బంధుమిత్రులను విమర్శించడం, చులకన చేయడం వద్దు. వాళ్లూ అదే తీరు అలవాటు చేసుకుంటారు. చిన్న చిన్న సమస్యలు చెప్పి.. అయితే ఏం చేస్తావనిఅడగండి.వాళ్ల మేధస్సు, ఆలోచనా పరిధి పెరుగుతాయి. ❑

## ఆసియా గేమ్స్‌లో ముగిసిన

# భారత్ జైత్ర యాత్ర




**28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్య పతకాలు సొంతం**

**చివరిరోజు 6స్వర్ణాలు సహా 12పతకాలు గెలిచిన ఇండియా**

**చైనాలో నేటితో ముగియనున్న ఆసియాగేమ్స్ 2023 పోటీలు**

**హాంగ్జౌ :** చైనా వేదికగా జరిగిన ఆసియా గేమ్స్‌ను భారత్ ఘనంగా ముగించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. మొత్తం 107 పతకాలతో భారత్ పతకాల పట్టికలో నాల్గొనస్థానంలో నిలిచింది. 28 స్వర్ణాలు, 38రజతాలు, 41 కాంస్యలతో కొత్త చరిత్ర సృష్టించింది. ఆసియాగేమ్స్ ఆదివారంతో ముగియనుండగా భారత్ పోటీ పడే విభాగాలన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. చైనా 198స్వర్ణాలు, 108 రజతాలు, 71 కాంస్య పతకాలతో తొలిస్థానంలో నిలవగా..జపాన్ రెండోస్థానంలో ,కొరియా మూడోస్థానంలో నిలిచాయి. శనివారం ఒక్కరోజే భారత్ ఆరు స్వర్ణపతకాలు సహా మొత్తం 12 పతకాలను కైవసం చేసుకుంది. జ్యోతి సురేఖ ముచ్చటగా మూడోసారి పసిడి సాదించింది. అర్చరీ మహి ళల వ్యక్తిగత విభాగంలో దక్షిణకొరియాకు చెందిన సోచెవాన్‌పై జ్యోతిసురేఖ విజయం సాధించి స్వర్ణం గెలుచుకుంది. ఇదే విభా గంలో అదితి గోపిచంద్ కాంస్య సాధించింది. అర్చరీ పురుషుల విభాగంలో ఓజాస్ డియోటెల్ స్వర్ణం గెలుచుకోగా ..అభిషేక్ రజతం సాధించాడు. చివరి నిమిషంలో అత్యంత నాటకీయ పరిణామాల మధ్య జరి గిన కబడ్డీ ఫైనల్‌లో భారత్ 33-29 తేడాతో ఇరాన్‌పై గెలిచి ..స్వర్ణాన్ని ఒడిసిపట్టింది. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్ -చిరాగ్ శెట్టి ..దక్షిణ కొరియా జంట చోయ్ సోల్ జుయు -కిమ్ వన్ హోల్‌పై 21-18, 21-16 తేడాతో గెలిచి బంగారు పతకం గెలుచుకున్నారు. ఈపతకంతో ఆసియా క్రీడల బాడ్మింటన్‌లో స్వర్ణాన్ని నెగ్గిన తొలి భారత్ డబుల్స్ జోడీగా రికార్డు సాధించారు.

**క్రికెట్‌లో టీంఇండియాకు స్వర్ణం ..**

అలాగే క్రికెట్‌లో టీంఇండియా పురుషుల జట్టు స్వర్ణ పథకాన్ని కైవసం చేసుకుంది. ఆఫ్ఘానిస్థాన్‌తో జరగాల్సి న ఫైనల్ వర్షం వల్ల రద్దవ్వడంతో టీంఇండియా పసిడి దక్కించుకుంది. ఆఫ్ఘాన్ కంటే ర్యాంకింగ్‌లో భారత్ ముందుండటంతో స్వర్ణం దక్కింది. మహిళల హాకీలో కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో భారత్ ..2-1గోల్స్ తేడాతో గెలిచింది. పురుషుల రెజ్లింగ్ 86కిలోల విభాగంలో దీపక్ పూనియా ..తుది పోరులో ఓడి రజతంతో సరిపెట్టుకున్నాడు. చెస్‌లో కోనేరు హంపి, ద్రోణవల్లి హారికలతో కూడిన మహిళల జట్టు రజతపతకం సాధించగా .ప్రజ్ఞానంద, అర్జున్‌లతో కూడిన పురుషుల జట్టు కూడా రజతపతకం కైవసం చేసుకుంది. చెస్‌లో రెండు రజత పతకాలతో భారత్ ఆసియా గేమ్స్ 2023కు ఘనంగా వీడ్కోలు పలికింది.

**ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఇలా ..**

1951లో జరిగిన తొలి ఆసియా క్రీడల్లో భారత్ 15స్వర్ణాలు, 16రజతాలు, 20 కాంస్యలు మొత్తం 51 పతకాలతో రెండోస్థానంలో నిలిచి సత్తాచాటింది. ఆతర్వాత క్రమంగా భారత్ పరిస్థితి దారుణంగా తయారైంది. రెండో ఆసియా క్రీడల్లో కేవలం 5స్వర్ణాలలతో సహా మొత్తం 167పతకాలతో 5వస్థానంకు పరిమితమైంది. ఆతర్వాత 1962లో 4వ ఆసియాక్రీడల్లో అత్యుత్తమంగా 10స్వర్ణాలు ,13రజతాలు, 10కాంస్యలతో మొత్తం 33 పథకాలతో మూడో స్థానంలో నిలిచింది. 1990లో జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ కేవలం ఒక్కస్వర్ణం సాధించి ఓవ రాల్‌గా 23పతకాలతో 11వ స్థానంతో సరిపెట్టు కుంది. 2006, 2010, 2014, 2018, 2013 ఆసియా క్రీడల్లో యాభైకిపైగా పతకాలు భారత ఆట గాళ్లు గెలిచారు. గత ఆసియా క్రీడల్లో 16 స్వర్ణాలు, 23రజతాలు, 31 కాంస్యలతో మొత్తం 70 పతకాల మార్క్‌తొలిసారిగా చేరుకున్న భారత్ ..ఈఎడిషనల్ మరింతగా దూసుకెళ్ళి సెంచరీ చేసింది. తాజాగా చైనాలో జరిగినక్రీడల్లో 28 స్వర్ణాలు, 38, రజ తాలు, 41కాంస్య పథకాలు సహా మొత్తం 107 పథకాలను సాధించింది.

**ఇప్పటివరకు 753 పతకాలు ..**

ఆసియాక్రీడల్లో మొదటి ఎడిషన్ నుంచి ఇప్పటి వరకు భారత్ మొత్తంగా 753 పతకాలను సాధిం చింది. ఇందులో 173 స్వర్ణాలు, 238 రజతాలు, 348 కాంస్యలు ఉన్నాయి. అథ్లెటిక్స్ విభాగంలో అత్యధికంగా 254 పతకాలు రాగా , అందులో 79 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి. రెజ్లింగ్ ,షూటింగ్‌లలో వరుసగా 59,58 పథకాలు భారత్ ఖాతాలోకి చేరాయి.


కబడ్డీలో స్వర్ణం సాధించిన మహిళల జట్టు ఆనందోత్సాహం



# వరల్డ్ రికార్డ్ బ్రేక్..

**వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా అత్యధిక స్కోర్**

**ఒకే మ్యాచ్‌లో మూడు సెంచరీలు చేసిన ఆటగాళ్లు**

**శ్రీలంకపై 102 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం**

**ఢిల్లీ:** ప్రపంచకప్‌లో భాగంగా ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన సౌతాఫ్రికా -శ్రీలంక మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు ఘన విజయం సాధించింది. 429 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంక గట్టిగానే పోరాడినా లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. 44.5 ఓవర్లలో 326 పరుగులు చేసి ఆలౌటైంది. ఫలితంగా దక్షిణాఫ్రికా 102 పరుగులు తేడాతో విజయం సాధించింది. లంక ఆటగాళ్లు చరిత్ అషలంక (79), కుశాల్ మెండిస్ (76), దసన్ షనక (68) రాణించారు.

టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా..ఏకంగా ముగ్గురు ఆటగాళ్లు విరుచుకుపవడటంతో ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక స్కోర్ సాధించింది. నిర్ణీత 50 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 428 పరుగులు చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ (100: 84బంతులోన్ల 12ఫోర్లు, 3సిక్సర్లు) వాన్‌డెర్ డస్సెన్ (108: 110 బంతుల్లో 13ఫోర్లు ,2సిక్స్‌లు )శతకాలతో కదం తొక్కారు. అనంతరం ఐడెన్ మార్‌క్రమ్ (106: 54బందుత్లో 14ఫోర్లు 3సిక్స్‌లు )మెరుపు సెంచరీతో విరుచుకుపడ్డాడు. క్లాసెస్ (32: 20బంతులోన్ల 1ఫోర్, 3సిక్స్‌లు), డేవిడ్ మిల్లర్ (39: 21బంతుల్లో 3ఫోర్లు ,2సిక్స్‌లు )కూడా మెరుపులు మెరిపించారు. శ్రీలంక బౌలర్లలో మధుశంక 2,. కాసున్ రజిత, పతిరన, వెల్లలాగే ఒక్కో వికెట్ పడగొట్టారు. లంకబౌలరున్ల పతిరన 95, రజిత 90, వెల్లలాగే 81 పరుగులు సమర్పించుకున్నారు. కాగా సౌతాఫ్రికా స్కోర్ 10 పరుగులు ఉండగా బావుమా (8)..మధుశంక బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోవడంతో శ్రీలంక ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం ఎంతో సమయం నిలవలేదు. డికాక్, డస్సెన్ నిలకడగా ఆడి స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించారు. వీరిద్దరూ రెండో వికెట్ నష్టానికి 204 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారీ స్కోరును చేయడానికి గట్టి పునాది వేశారు.

**ఫాస్టెస్ట్ సెంచరీ ..**

డికాక్ సెంచరీ బాది ఔటౌన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన మార్‌క్రమ్ ఆరంభం దశలో నెమ్మదిగా ఆడినా క్రమంగా లంకబౌలర్లపై విరుచుకుపడ్డాడు. మధుశంక బౌలింగ్‌లో హాట్రిక్ ఫోర్లు బాది తన లక్ష్యాన్ని చాటాడు. 34బంతుల్లో ఆఫ్ సెంచరీ అందుకున్న అతడు ..మరో 15బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడంటే అతడి విధ్వంసం ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. పతిరన వేసిన 43ఓవర్‌లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ రాబట్టిన మార్‌క్రమ్ ..మధుశంక వేసిన 46 ఓవర్‌లో వరుసగా ఫోర్, సిక్స్ బాది సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈమ్యాచ్‌లో మార్‌క్రమ్ 49బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకుని రికార్డు సృష్టించాడు. వన్డే ప్రపంచ కప్ చరిత్రలో అతితక్కువ బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఈమ్యాచ్‌లో మూర్‌క్రమ్ 49 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుని వన్డే ప్రంచకప్ చరిత్రలో అతితక్కువ బంతుల్లో సెంచరీ చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. అంతకుముందు ఈరికార్డు ఐర్లాండ్ ఆటగాడు కెవిన్ ఓబ్రియన్ (50) బంతులు )పేరిట ఉండేది.


# నయా లుక్‌తో ఎయిరిండియా

**ముంబై, అక్టోబరు 7:** ఎయిరిండియా శనివారం మార్పు చేసిన తన విమానం ఫస్ట్ లుక్‌ను ఎక్స్‌లో షేర్ చేసింది. రీబ్రాండ్ చేసి, టాటా గ్రూప్ కొనుగోలు చేసిన తర్వాత కొత్త లోగో, లివరీని పరిచయం చేసింది. ఎయిరిండియా తన ఎ350 విమానం ఫ్రాన్స్‌లోని టౌలౌస్‌లోని పెయింట్ షాప్‌లో పార్క్ చేసిన చిత్రాలను పోస్ట్ చేసింది. ఈ శీతా కాలంలో విమానం భారత్‌కు చేరుకోనుంది. 'టౌలౌస్‌లోని పెయింట్ షాప్‌లో మా కొత్త లివరీలో గంభీరమైన ఎ350 ఫస్ట్ లుక్ ఇదిగో ఉంది. మా ఎ350లు ఈ శీతాకాలంలో ఇంటికి రావడం ప్రారంభిస్తాయి. ుఎయిర్‌బస్' అని ఎయి రిండియా ఒక ఎక్స్‌లో పేర్కొంది. ఆగస్టులో ఎయిరిండియా తన రీబ్రాండింగ్ వ్యాయా మంలో భాగంగా తన కొత్త లోగోర, కలర్ స్కీమ్ ను ఆవిష్కరించింది. కొత్త లోగో, శైలీకృత డిజైన్, ఎరుపు, తెలుపు, ఊదా రంగంలతో కూడిన కొత్త రంగు స్కీమ్‌తో ఎయిర్‌లైన్ ఐకానిక్ మహారాజా మస్కట్‌ను ఆధునికంగా తీసుకుంది. కొత్త కలర స్కీమ్ ఎయిరిండియా బోల్డ్ ఎరుపు అక్షరాలను కలిగి ఉంది. ఫాంట్‌లో మార్పు కనిపిం చింది. ఎయిరిండియా తెలుపు రంగులో రాసి ఉన్న విమా నాల అండర్‌బెల్లీపై ఎరుపు రంగు పాచ్‌ను కూడా కలర్ స్కీమ్ కలిగి ఉంటుంది. కొత్త ఎయిర్‌క్రాఫ్ట్ లైవరీ, డిజైన్‌లో ముదురు ఎరుపు, వంకాయ, బంగారు రంగుల హైలైట్‌లతో పాటు చక్ర-ప్రేరేపిత నమూనాను కలిగి ఉన్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. విలక్షణమైన నారింజ రంగు కోణార్క్ చక్రంతో అలంకరించబడిన ఎరుపు హంస ను కలిగి ఉన్న పాతదానిని ఎయిర్‌లైన్ కొత్త లోగో భర్తీ చేసింది. కొత్త లోగోను ఆవిష్కరించిన టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కొత్త లోగో 'అపరిమిత అవకాశాలను సూచిస్తుంది' అని అన్నారు. టాటాసన్స్ ఎయిరిండియాను జనవరి 2022లో కొనుగోలు చేసింది. తదనంతరం ఎయిరిండియా, టాటాసన్స్ మరొక అనుబంధ సంస్థ విస్తారాలను విలీనం చేసిన మరింత ఏకీకృత సంస్థలను రూపొందించ నున్నట్లు ప్రకటించారు. ఈ విలీనం మార్చి 2024 నాటికి పూర్తవుతుందని అంచనా వేశారు. 2025 నాటి కి ఎయిరిండియాలోని అన్ని విమానాలను కొత్త లోగోలోకి మార్చనున్నట్లు కంపెనీ పేర్కొంది.



# త్వరలో టిసిఎస్ షేర్ల బైబ్యాక్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** టాటా కన్స ల్టెన్సీ సర్వీసెస్ ఈక్విటీ షేర్ల బైబ్యాక్‌ను పరిశీలిస్తు న్నట్లు తెలుస్తోంది. టిసిఎస్ బోర్డు 2023 అక్టోబరు 11న సమావేశమై నిర్ణ యాన్ని పరిగణనలోకి తీసు కుంటుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. బైబ్యాక్ ప్రకటనకు ముందు ఎన్ఎస్ఇలో టిసిఎస్ షేర్లు దాదాపు ఒకశాతం లాభంతో రూ.3,62.25 వద్ద నిలిచింది. జూన్ 2023 నాటికి టిసిఎస్ వద్ద రూ.15,622 కోట్ల నగదు నిల్వఉంది. ఈ ఐటి మేజర్ కంపెనీ రుణరహిత కంపెనీగా ఉంది. టిసిఎస్ తన చివరి షేర్ బైబ్యాక్‌ను 2022 సంవత్సరంలో చేసింది. ఐటి మేజర్ రూ.18వేల కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేసింది. ఇష్యూ పరిమాణం రూ.ఒక ముఖ విలువతో ఒక్కో షేరుకు రూ.4500 చొప్పున 4 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఈ యేడాది ప్రారంభంలో మరో రెండు ప్రధాన ఐటి కంపెనీలు షేర్ల బైబ్యాక్‌లను పూర్తి చేశాయి. ఫిబ్రవరి 2023లో ఇన్ఫోసిస్ తన 6.04 కోట్ల షేర్లను రూ.9,300 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత బైబ్యాక్‌ను ముగించింది. జైన్‌లో విప్రో రూ.12వేల కోట్ల షేర్ బైబ్యాక్‌ను ప్రకటించింది. ఐటి మేజర్ తన 2024 ఆర్థిక ఫలితాలను ప్రకటించబోతున్న అదే రోజున టిసిఎస్ బోర్డు షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనపై చర్చించడానికి సిద్ధంగా పేర్కొంది. పన్ను తర్వాత లాభం, రాబడిలో టిసిఎస్ వరుస వృద్ధిని అందచేస్తుందని విశ్లేషకులు భవిస్తున్నారు. మార్జిన్ పనితీరుపరంగా, ఇది ఇతర టైర్-1 పీర్‌లను అధిగమిస్తుందని భావిస్తున్నారు. కంపెనీ బహుళ భారీ కాస్ట్ టేక్ అవుట్ డీల్‌లను ప్రకటించినందున ఇది టిసిఎస్ కోసం బలమైన మొత్తం కాంట్రాక్ట్ విలువ బుకింగ్‌లకు దారితీసే అవకాశం ఉంది. గత త్రైమాసికంలో, టిసిఎస్ సంవత్సరానికి దాదపు 17శాతం ఏకీకృత నికర లాభం రూ.11,074 కోట్లకు పెరిగింది. దీని ఏకీకృత ఆదాయం దాదాపు 13శాతం పెరిగి రూ.59,381 కోట్లకు చేరుకుంది.




# ప్లాజా వైర్స్ ఐపిఓ సబ్‌స్క్రైబ్ 374.81 రెట్లు

**ముంబై, అక్టోబరు 7:** ప్లాజా వైర్స్ ఐపిఒ 160.97 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇష్యూకి 374.81 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, అధికనికర విలువ కలిగిన వ్యక్తులు (హెచ్ఎన్ఐలు) కేటాయించిన కోటాను 388.09 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. సంస్థాగత కొనుగోలుదారుల కోసం కేటాయించిన భాగంగా 42.84 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ప్లాజా వైర్స్ షేర్ల కేటాయింపు అక్టోబరు 9 సోమవారం జరగనుంది. ఇష్యూ కోసం దరఖాస్తు చేసుకున్న పెట్టుబడిదారులు ఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ అయిన రిజిస్ట్రార్ పోర్టల్‌లో ప్లాజా ఐపిఒ కేటాయింపు స్థితిని తనిఖీ చేయవచ్చు. అలాట్‌మెంట్ ఆధారంగా ఇన్వెస్టర్లు తమకు ఎన్ని షేర్లు ఇచ్చారో, ఎన్ని షేర్లు ఇచ్చారో తెలుసుకోవచ్చు. ఐపిఒ కేటాయింపు స్థితిలో కూడా కేటాయించబడిని షేర్ల సంఖ్యను చూడవచ్చు. షేర్లు ఇవ్వని దరఖాస్తుదారుల కోసం కంపెనీ వాపసు ప్రక్రియను ప్రారంభిస్తుంది. కేటాయించిన వారికి వారి డీమ్యాట్ ఖాతాల్లో షేర్లు జమ అవుతాయి. అక్టోబరు 11 బుధవారం నుంచి రిఫండ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. కేటాయించిన వారు అక్టోబరు 12, గురువారం నాటు తమ డీమ్యాట్ ఖాతాల్లో తమ షేర్లను స్వీకరిస్తారు. ప్లాజా ఐపిఒ లిస్టింగ్ తేదీ శుక్రవారం అక్టోబరు 13న ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో లిస్ట్ కానున్నాయి.

ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఎగువ ముగింపు గ్రే మార్కెట్‌లో ప్రస్తుత ప్రీమియంను పరిగణనలోకి తీసుకుంటే ప్లాజా వైర్స్ షేరు ధర రూ.77 చొప్పున అంచనా వేశారు. ఇది ఐపిఒ ధర రూ.54 కంటే 41.59శాతం ఎక్కువ. 23 ప్రీమియంలో ట్రేడవుతోంది. 'గ్రే మార్కెట్ ప్రీమియం' అనేది ఇష్యూ ధర కంటే ఎక్కువ చెల్లించడానికి పెట్టుబడిదారుల సంసిద్ధతను సూచిస్తుంది.




# రూపే ఎటిఎం కార్డుతో లాభాలెన్నో!

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం నిరు పేదలకు బాగా ఉపయోగపడింది. దేశం లో ఒక రకంగా ఆర్థిక విప్లవాన్ని సృష్టించిందని చెప్పొచ్చు. బ్యాంకు ఖాతాలేని ప్రతి ఒక్కరి చేత జీరో బ్యాలెన్స్ ఖాతాలు ప్రారంభించేందుకు ఇది దోహదపడింది. అనంతకాలంలో ఈ ఖాతాలు డిజిటల్ పేమెంట్లకు బాగా ఉపకరించాయి. వెరసి కిందస్థాయి లో పనిచేసే వ్యక్తులు డిజిటల్ పేమెంట్లు చేసే అవకాశం ఏర్పడింది. ఈ ఖాతాల వారికి తొలిసారిగా రూపే డెబిట్ కార్డులు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత కాలంలో మిగిలిన ఖాతాదారులకు వీటిని వర్తింపచేశారు. ఈ రూపే డెబిట్ కార్డుపై ఉచితంగా రూ.10 లక్షల బీమా సదుపాయం ఉంది. మన దేశంలో తొమ్మిదేళ్ల క్రితం రూపే డెబిట్ కార్డుల జారీ ప్రారంభమైంది. ఇది గ్లోబల్ కార్డ్ నెట్‌వర్క్స్ వీసా, మాస్టర్ కార్డు లకు దీటుగా ఎదిగింది. ఇటీవలే రూపే క్రెడిట్ కార్డులు, వాటిపై యుపిఐ సదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. మనదేశంతో పాటు భూటాన్, సింగపూర్, యుఎఇ, నేపాల్ దేశాలకు కూడా రూపే కార్డ్ విస్తరించింది. ప్రస్తుతం 1100 పైగా ప్రభుత్వ, ప్రైవేట్, రీజనల్ రూరల్, కో-ఆపరే టివ్ బ్యాంకులు రూపే కార్డులను జారీచేస్తున్నాయి. మన దేశంలో ఇప్పటి వరకూ 67 కోట్లకుపైగా రూపే డెబిట్‌కార్డులు ఉన్నాయి. వీటిలో 33 కోట్లకు పైగా కార్డులు కేవలం జన్ ధన్ ఖాతాలకు సంబం ధించినవే కావడం విశేషం. రూపేలో క్లాసిక్, ప్లాటినం, సెలెక్ట్ పేరుతో కార్డులు అందుబాటులో ఉన్నాయి. రూపే డెబిట్ కార్డు ఉన్న జన్‌ధన్ ఖాతాదారులకు పలు ప్రయోజ నాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. అందు లో ప్రధానమైనది రూ.2 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమాతో పాటు డిసెబిలిటీ కవరేజీ ఉంటుంది. రూపే ప్లాటినం డెబిట్ కార్డుపై అమెరికా పే, స్విగ్గీ లాంటి ప్లాట్‌ఫామ్స్‌లో పలు ఆఫర్లు ఉంటాయి. రూపే క్లాసిన్ కార్డుపై దేశీయ రైల్వే స్టేషన్‌లు, దేశీ య, అంతర్జాతీయ ఎయిర్ పోర్టుల్లో లాంజ్‌యాక్సెస్ చేయొచ్చు. రూ.2 లక్షల వరకు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూ రెన్స్, పర్మనెంట్ డిసెబి లిటీ కవరేజీ ఉంటుంది. ఆ తర్వా త రకం కార్డు రూపే సెలెక్ట్‌పై అధిక ప్రయోజనాలు లభి స్తాయి. దేశీయ రైల్వే స్టేషన్లు, దేశీయ, అంత ర్జాతీయ ఎయిర్‌పోర్టుల్లో లాంజ్ యాక్సెస్ లభిస్తుం ది. అలాగే 20కిపైగా ప్రీమి యం గోల్ఫ్ కోర్స్, కాంప్లిమెం టరీ గోల్ఫ్‌గేమ్ యాక్సిస్ పొందొ చ్చు. అలాగే ప్రివెంటివ్ హెల్త్ చెకప్స్ కూడా పొందొచ్చు.

జిమ్ మెంబర్‌షిప్ కూడా ఉంటుంది. ఒటిటి యాక్స్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవచ్చు. రూ.10 లక్షల వరకూ వ్యక్తిగత ప్రమాద బీమా, పర్మినెంట్ డిసెబిలిటీ కవరేజీ లభిస్తుంది.




# వాణిజ్యం

## ఆన్‌లైన్ గేమింగ్‌లకు టాక్స్ నోటీసులు వాపసు తీసుకోవాలి

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్‌లపై కేంద్రం 28శాతం పన్ను విధించిన విషయం విదితమే. అయితే ఈ నిర్ణయం కారణంగా మొత్తం దేశీయ గేమింగ్ రంగాన్ని, స్టార్టప్ రంగాన్ని ప్రమాదంలో పడేసినట్టేనని, చాలామంది తమ ఉద్యోగాలను కోల్పోతారని ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి పేర్కొన్నారు. అలాగే ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు రూ.1.5లక్షల కోట్ల పన్ను ఎగవేత నోటీసులు అందాయని, వాటిని ఉపసంహరించుకోవాలని జిఎస్‌టి కౌన్సిల్‌కు సూచించనున్నట్లు ఒక ప్రకటనలో అన్నారు. గేమింగ్‌రంగం దాదాపు 50వేల మందికి ఉపాధి అందిస్తుంది. రూ.17వేల కోట్ల విదేశీ నిధులను ఆకర్షించింది. కాబట్టి పరిశ్రమను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఆన్‌లైన్‌గేమింగ్ పరిశ్రమపై 28శాతం జిఎస్‌టి అనేది ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. పన్ను నోటీసుల కారణంగా పరిశ్రమలను మూసివేసే అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే ఈ నోటీసులను వాపసు తీసుకోవాలని కౌన్సిల్‌కు సూచించారు.



# క్షీణిస్తున్న విదేశీ మారక నిల్వలు..

**న్యూఢిల్లీ అక్టోబరు 7:** భారత్‌లో విదేశీ మారక నిల్వలలో క్షీణత ధోరని కొనసాగుతోంది. సెప్టెంబరు 29తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు 3.794 బిలియన్ డాలర్లు తగ్గి 586.908 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. మునుపటి వారంలో దేశం మొత్తం కరెన్సీ నిల్వలు 2.335 బిలియన్ డాలర్ల క్షీణతతో 590.702 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి., దేశంలోని బంగారం నిల్వ విలువ 576 మిలియన్ డాలర్లు తగ్గి 43.731 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అక్టోబరు 2021లో దేశం విదేశీ మారక నిల్వలు అత్యధిక స్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే గత సంవత్సరం ప్రపంచ పరిణామాల నుంచి ఉత్పన్నమయ్యే ఒత్తిళ్ల మధ్య, రూపాయి మారకం రేటు పతనాన్ని ఆపడానికి ఆర్‌బిఐ ఈ మూలధన నిల్వను ఉపయోగించింది. దీని కారణంగా విదేశీ మారక నిల్వలు క్షీణించాయి. రిజర్వ్ బ్యాంకు వారపు డేటా ప్రకారం, సెప్టెంబరు 29తో ముగిసిన వారంలో, విదేశీ మారక నిల్వలలో ముఖ్యమైన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 3.127 బిలియన్ డాలర్లు తగ్గి 520.236 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 74 మిలియన్ డాలర్లు తగ్గి 17.939 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సెప్టెంబరు 29తో ముగిసిన వారంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి వద్ద ఉంచబడిన దేశ కరెన్సీ నిల్వలు 18 మిలియన్ డాలర్లు తగ్గి 5.002 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.